


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ https://www.suryaepaper.com

సంపుటి 19 | సంచిక 119

మంగళవారం | 17 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ పక్షం, అమావాస్య సా.5.41, ధనిష్ఠ రా.9.44, వర్జ్యం తె.5.01 నుంచి 6.38 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.47 నుంచి 9.33 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.48 వరకు

## గందరగోళాల మధ్య

# మేయర్ల ఎన్నిక

## అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ హవా




2 లో

● హంగ్ వచ్చిన చోట స్వతంత్రుల మద్దతు ● కొన్నిచోట్ల బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపు ● బీజేపీ మద్దతుతో బీఆర్ఎస్ చైర్మన్ పదవి కైవసం ● మున్సిపాలిటీల కొత్త చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మెంబర్ల ప్రమాణ స్వీకారోత్సవాలు ● కొన్నిచోట్ల పెండింగ్‌లో ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక

తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు, కౌంటింగ్ పర్వం, విజేతల వెల్లడి క్రతువు ముగిసిన ఇవాళ చివరి అంకానికి చేరింది. ఆయా మున్సిపల్ వార్డులకు చెందిన వివిధ పార్టీలకు చెందిన విజేతలు ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో ప్రమాణస్వీకారాలు చేశారు. అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ చైర్మన్‌గా తిరుమల వసంత(కాంగ్రెస్) ఎన్నిక అయ్యారు. సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అంజమ్మ గెలుపొందారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ చైర్మన్‌గా.. 13వ వార్డు నుండి గెలిచిన సీఎం సురేష్ (బిఆర్ఎస్ పార్టీ) ఎన్నిక. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా.. 8వ వార్డు నుండి గెలుపొందిన మాల నరసింహులు ఎన్నిక(బిఆర్ఎస్) ఎన్నిక అయ్యారు. అలంపూర్ మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా ఆరవ వార్డు కౌన్సిలర్ పిండి జయరాములు (బిఆర్ఎస్ పార్టీ ఆలంపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా పదవ వార్డుకు ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థి ఎరుకలి విక్రమ్ ఎన్నికయ్యారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● 650 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్, 211 పాయింట్లు ఎగిసిన నిఫ్టీ ● బ్యాంకింగ్ షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్లతో మార్కెట్లకు మద్దతు ● ఆర్బీఐ నిబంధనల మార్పుతో కొన్ని క్యాపిటల్ మార్కెట్ షేర్లు డీలా

## నా సోదరుడిని కలిసేందుకు అనుమతించట్లేదు



6 లో

● హెహబాజ్ షరీఫ్ ప్రభుత్వంపై ఇమ్రాన్ ఖాన్ సోదరి ఆగ్రహం ● ఫ్యామిలీ డాక్టర్‌ను అనుమతించక పోవటంపై ఆందోళన ● ఇమ్రాన్‌కు అందుతున్న వైద్యంపై ఆందోళన

## పార్టీ ప్రయోజనాలే ప్రాధాన్యం

● వెన్నుపోటు రాజకీయాలు సహించం ● చింత నిప్పుల చంద్రకళ బిక్షపతిని వరించిన పీఠం ● నల్లెల కుమార్‌కు ఎంతో భవిష్యత్తు ఉంది.. ఎన్నో మంచి అవకాశాలు వస్తాయి ● ములుగు మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ల సన్మాన సభలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ముమ్మాటికీ ఎన్నికల ఫలితాలు

# రెఫరెండమే

● కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలిచ్చిన స్పష్టమైన తీర్పు ● బీజేపీ మత రాజకీయాలకు ప్రజలు చెక్ పెట్టారు ● ఇక్కడి ప్రజలు లౌకికవాదం కోరుకున్నారు ● జరుగుతున్న అభివృద్ధికి అమలౌతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు పట్టం కట్టారు ● బీఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్లక్ష్యానికి గురి అయ్యాయి ● బీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ పతాకమే ● నిజామాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



3 లో

తాజాగా జరిగిన పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలు ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు రెఫరెండమే నని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు.

## భారత్ వికసిస్తున్న ఆర్థిక వ్యవస్థ



● ఏఐ సదస్సుకు అదే సరైన చోటు ● ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ ● బహుళ ధ్రువ ప్రపంచం సాకారంలో భారత్‌దే కీలక పాత్ర ● ఢిల్లీలో కెగెతెర్ర సదస్సుకు హాజరవుతానని వెల్లడి

వివరాలు-6లో

## ప్రపంచం భారత్‌కు

# వస్తోంది



6 లో

దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు.

● 'ఏఐపై చర్చకు ప్రపంచాన్ని ఒకే వేదికపై తీసుకువస్తున్నాం ● ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ప్రపంచ దేశాలకు ఆహ్వానం ● ఏఐ సమ్మిట్.. భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం ● ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్పోను ప్రారంభించిన ప్రధాని ● కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతకు సూచిక ● ఇండియా ఏఐ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

## అంతా ఇంతే!




కౌన్సిలర్ అని తెలియకుండానట !

## ఎన్నికల ముందే రాజకీయాలు



3 లో

● ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం ● అభివృద్ధికి అన్ని పార్టీలు సహకరించాలి ● హుస్నాబాద్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 4జిల్లా కేంద్రాల మాదిరి మరింత అభివృద్ధి చేస్తాం ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

## దేశవ్యాప్తంగా

# సీసీటీవీలు ఏర్పాటు

● మాదక ద్రవ్యాల రవాణాకు చెక్ ● రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్ ● ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు ● సరిహద్దుల్లో అధునాతన టెక్నాలజీ ● ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన 'సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్'ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

వివరాలు-6లో



## నూతన ఆవిష్కరణలతో సనోఫి

# విస్తరణ ప్రారంభం

● క్యాంపస్‌ను ప్రారంభించిన పరిశ్రమలు, ఐటీ, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ● ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఆవిష్కరణ, డేటా విశ్లేషణ, వైద్య వ్యవహారాలు, వాణిజ్య కార్యకలాపాల నిపుణులకు అవకాశం

సనోఫి హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని తన గ్లోబల్ సామర్థ్య కేంద్రం విస్తరణను ప్రకటించింది. హైటెక్ సిటీ లోని ప్రస్తుత క్యాంపస్‌లో సుమారు 2.7 లక్షల చదరపు అడుగులు పైగా ఆధునిక కార్యాలయ స్థలాన్ని జోడించారు.




3 లో




# గందరగోళాల మధ్య మేయర్‌ల ఎన్నిక




## అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ హవా

● హంగ్ వచ్చిన చోట స్వతంత్రుల మద్దతు ● కొన్నిచోట్ల బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపు ● బీజేపీ మద్దతుతో బీఆర్ఎస్ చైర్మన్ పదవి కైవసం ● మున్సిపాలిటీల కొత్త చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మెంబర్ల ప్రమాణ స్వీకారోత్సవాలు ● కొన్నిచోట్ల పెండింగ్‌లో ఉన్న చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎంపిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు, కౌంటింగ్ పర్వం, విజేతల వెల్లడి క్రతువు ముగిసిన ఇవాళ చివరి అంకానికి చేరింది. ఆయా మున్సిపల్ వార్డులకు చెందిన వివిధ పార్టీలకు చెందిన విజేతలు ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో ప్రమాణస్వీకారాలు చేశారు. అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ చైర్మన్‌గా తిరుమల వసంత(కాంగ్రెస్) ఎన్నిక అయ్యారు. సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అంజమ్మ గెలుపొందారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ చైర్మన్‌గా.. 13వ వార్డు నుండి గెలిచిన సీఎం సురేష్ (బిఆర్ఎస్ పార్టీ) ఎన్నిక. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా.. 8వ వార్డు నుండి గెలుపొందిన మాల నరసింహులు ఎన్నిక(బిఆర్ఎస్) ఎన్నిక అయ్యారు. అలంపూర్ మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా ఆరవ వార్డు కౌన్సిలర్ పిండి జయరాములు (బిఆర్ఎస్ పార్టీ
ఆలంపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా పదవ వార్డుకు ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థి ఎరుకలి విక్రమ్ ఎన్నికయ్యారు. షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా అగ్గనూర్ బసవేశ్వరు (కాంగ్రెస్ పార్టీ ) ఎన్నికవ్వగా నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ చైర్మన్‌గా నాగులపల్లి నరేందర్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా అందే మోహన్ (కాంగ్రెస్ పార్టీ) గెలుపొందగా మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు బీఆర్ఎస్ కైవసం.. చైర్‌పర్సన్‌గా బొంది రజిని రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్‌గా సమతా రెడ్డి ఎన్నిక అయ్యారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి నాయకి మంజుల ధర్మ, వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్‌గా 9వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి అక్కి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక అయ్యారు. మెదక్ జిల్లా మెదక్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కైవసం చేసుకున్న కాంగ్రెస్... చైర్ పర్సన్ గా కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్‌గా దొంతి నరేష్ ఎన్నిక అయ్యారు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ కైవసం.. చైర్మన్‌గా ఎం అశోక్, వైస్ చైర్మన్‌గా మొహమ్మద్ అబ్దుల్ జావీద్ ఎన్నిక. ఎం ఐ ఎం, ఇండిపెండెంట్‌లు మద్దతు పలకడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా ఎన్నికయ్యేందుకు మార్గం సుగమం అయింది. మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా 8వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మూడవత్ బాలకోటి ఎన్నికయ్యారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా ఎం. సురేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్‌గా బానోత్ సునీత గెలుపొందగా, మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ ఇలాఖలో ఆందోల్ – జోగిపేట మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. చైర్మన్‌గా కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్‌గా ఆకుల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాల్టీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. చైర్మన్‌గా ఢిల్లీకర్ సరస్వతి ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి పత్యా నాయక్ ఎన్నికయ్యారు.
రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బీజేపీ అభ్యర్థి గీతా ఆచారి ఎన్నికయ్యారు. సంగారెడ్డి జిల్లాలోని ఇస్నాపూర్ మునిసిపల్ చైర్మన్ పదవిని బీఆర్ఎస్, వైస్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్ ఎన్నికయ్యారు. మునిసిపల్ చైర్ పర్సన్‌గా సుమలత ( బీఆర్ఎస్) , వైస్ చైర్ పర్సన్‌గా మాధవి రెడ్డి ఎన్నికయ్యారు. ఎంపీ రఘునందన్ రావు, పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎక్స్ అఫిషియో ఓట్లతో బీఆర్ఎస్ దక్కించుకుంది. సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. చైర్ పర్సన్‌గా కూన వనిత, వైస్ చైర్మన్‌గా షఫీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మెదక్ జిల్లా రామాయంపేట చైర్ పర్సన్‌గా లావణ్య ఎన్నికయ్యారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ చైర్మన్‌గా నందరం ప్రశాంత్ 4వ వార్డు నుంచి ఎన్నికయ్యారు. షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా అగ్గనూర్ బస్వాం ఎన్నికయ్యారు. షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా అందెమోహన్ ఎన్నికయ్యారు. మక్తల్ మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి మానస14 వ వార్డు నుంచి ఎన్నికయ్యారు. మక్తల్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి శైవీరెడ్డి 9వ వార్డు నుంచి ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లాలోని కొత్తకోట మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి అరుణ శ్రీనివాస్ 9వ వార్డు నుంచి ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లాలోని కొత్తకోట మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి పల్లవి కృష్ణారెడ్డి 13వ వార్డు నుంచి ఎన్నికయ్యారు. వనపర్తి మున్సిపల్ చైర్మన్‌గా మీడిదొడ్డి మాధవి ఎన్నికయ్యారు. ఈ రోజు ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా గుర్రకొండ మధుసూదన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈరోజు ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి జనార్దన్ ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాల్ చైర్మన్‌గా రవి ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్‌గా గోపాల నాగమణి ఎన్నికయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్‌గా దమయంతి ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఎన్నికయ్యారు.
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. చైర్మన్‌గా నగేశ్ షెట్కార్, వైస్ చైర్మన్‌గా దారం శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్ సోదరుడే నగేశ్ షెట్కార్ కావడం గమనార్హం.

## కొలువుతీరిన కొత్తగూడెం కార్పొరేషన్

● మేయర్‌గా మూడ్ గణేష్ ● డిప్యూటీ మేయర్‌గా లలిత కుమారి ● చెరో రెండున్నరేళ్ల పాలన ● బీఆర్ఎస్ కార్పొరేటర్లు గైర్హాజర్





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పొరేషన్ తొలి పాలకవర్గ కొలువుతీరింది. మేయర్ మూడ్ గణేష్ (20వ డివిజన్) డిప్యూటీ మేయర్ గా సిరిపురపు లలితకుమారి (8వ డివిజన్)లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. తొలూత ఆయా డివిజన్ల నుండి గెలుపొందిన వారితో కార్పోరేటర్లుగా జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎంపిక జరిగింది. సిపిఐ కార్పోరేటర్ అడుసుమిల్లి సాయిబాబా మేయర్ గా మూడ్ గణేష్ను ప్రతిపాదించగా స్వతంత్ర కార్పోరేటర్ కంభంపాటి దుర్గాప్రసాద్ బలపరిచారు. డిప్యూటీ మేటర్ గా సిరిపుర వులలిత కుమారిని కనుకుంట్ల శ్రీనివాస్ ప్రతిపాదించగా బోయిన విజయ్ కుమార్ బలపరిచారు. దీంతో మూడు రోజుల ఉత్కంఠతకు తో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

**చెరో రెండున్నరేళ్ల పాటు ...**

అభ్యర్థుల నామినేషన్ల నాటి నుండి ఎన్నికల ఫలితాలు వెలువడి, పదవులు చేపట్టేంత వరకు తీవ్ర ఉత్కంఠ వాతావరణం కార్పోరేషన్ వ్యాప్తంగా నెలకొంది. ప్రధానంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలకు సీట్లు సమానంగా రాగా మేయర్ పీఠం ఎవరిని వరిస్తుందో అనే టెన్షన్ నెలకొంది.

కాగా సిపిఐ, కాంగ్రెస్ల అగ్రనాయకత్వం చర్చోపచర్చల అనంతరం ఐదేళ్ల పాలనను చెరో రెండున్నరేళ్ల పాటు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఒప్పందంలో భాగంగా తొలి రెండున్నరేళ్లు సిపిఐ కు చెందిన మూడ్ గణేష్ మేయర్, కాంగ్రెస్కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యూటీ మేయర్ గా పదవులు చేపట్టారు. మరో రెండున్నరేళ్లు మేయర్ గా కాంగ్రెస్, డిప్యూటీ మేయర్ పదవిని సిపిఐ చేపట్టనుంది. ఇందిలా ఉండగా బిఆర్ఎస్ నుండి గెలిచిన ఎనిమిది మంది కార్పోరేటర్లు గైర్హాజరయ్యారు. కాగా వీరు మరోరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## డోర్నకల్ మున్సిపాలిటీలో ట్విస్ట్

**చివరి నిమిషంలో ఎన్నిక వాయిదా**




తెలంగాణ బ్యూరోప్రతినిధి: డోర్నకల్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో చివరి నిమిషంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో ఎన్నిక ప్రక్రియ నిలిచి పోయింది. నిర్దేశించిన సమయానికి అవసరమైన కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడా నికి అవసరమైన సంఖ్యలో కౌన్సిలర్లు లేకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎన్నికలకు దూరంగా ఉండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీలో ఏకాభిప్రాయం కుదరకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామంతో డోర్నకల్ మున్సిపాలిటీలో ఉత్కం ఠ నెలకొంది. ఎన్నికను ఎప్పుడు నిర్వహిస్తారన్న విషయంపై అధికారులు త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే.. సంగారెడ్డిలోని ఇంద్రేశం, జహీరాబాద్ మున్సిపాలిటీల్లో కూడా చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక వాయిదా పడింది. కోరం లేక రేపటికి వాయిదా వేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు.

## ఏడు కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్లు వీరే..

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరుగగా, ఫిబ్రవరి 13న ఫలితాలు వెల్లడయ్యాయి. సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. కరీంనగర్, నిజామాబాద్, రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

**కరీంనగర్ కార్పొరేషన్ఆ**
కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది
మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ)
డిప్యూటీ మేయర్: వై.సునీల్ రావు (బీజేపీ)

**నిజామాబాద్ఆకార్పొరేషన్ఆ**
మేయర్: ఉమారాణి (కాంగ్రెస్)
డిప్యూటీ మేయర్: సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం)

**రాఆుగుండం కార్పొరేషన్ఆ**
మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్)
డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)

**నల్గొండ కార్పొరేషన్ఆ**
మేయర్: ముర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్)
డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ (ఏఐఎంఐఎం)

**మంచిర్యాల కార్పొరేషన్ఆ**
మేయర్: ధరణి మధుకర్ (కాంగ్రెస్)
డిప్యూటీ మేయర్: సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్)

**కొత్తగూడెం కార్పొరేషన్ఆ**
మేయర్: మూడ్ గణేశ్ (సీపీఐ)



డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారీ (కాంగ్రెస్)
(మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు ఒప్పందం చేసుకున్న సీపీఐ, కాంగ్రెస్)

**మహబూబ్‌నగర్ కార్పొరేషన్ఆ**
మేయర్: గుమల్ మమత (కాంగ్రెస్)
డిప్యూటీ మేయర్: ఎం సురేందర్ రెడ్డి (కాంగ్రెస్)

**11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ల ఎన్నిక వాఆుదా**
వివిధ కారణాల వల్ల 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నిక వాయిదా పడింది.
ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలో ఎన్నిక వాయిదా పడినట్లు అధికారులు వెల్లడించారు. తిరిగి ఎప్పుడు ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తారన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# సీఎం మొదలుపెట్టిన ఆటను నేను ముగింపునిస్తా

● బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి సీఎం, మంత్రులు చేసిన కుట్రలన్నీ తెలుసు ● కంటికి కన్పించిన కుట్రలెన్నో చేశారు ● బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల ఎదుట వాళ్ల కుట్రలు పటా పంచలైనయ్ ● కొంతమంది చిటెకెలు వేసి ఇది రాజకీయం అని హేళన చేశారు...చివరకు ఏమైంది? ● కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా మంత్రులు, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసి మీరు చేయని కుట్రలు లేవు. అయినా బండి సంజయ్ రాజకీయం ముందు, బీజేపీ సైనికుల పోరాట పటిమ ముందు మీ కుట్రలన్నీ పటాపంచులైనయ్. క్రికెట్ లో ఇండియాపై పాకిస్తాన్ ఘన విజయం సాధించినట్లుగానే, కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల కబడ్డీ ఆటలో... మీ అందరినీ ఓడించి బీజేపీ కప్ గెలుకుంది. ఈ వేదికగా ఇప్పుడు చెబుతున్నా... మీరు అనవసరంగా, అప్రజాస్వామికంగా నన్ను కెలికి ఆట మొదలుపెట్టారు. ఇక మీ ఆటకు నేను ముగింపు ఇస్తా"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు కరీంనగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం... నూతనంగా ఎన్నికైన మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటి కావడానికి కారణమేంటి? ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఫాంహౌజ్ వేదికగా కుట్రలు ఎందుకు చేశారు? ఎవరిపై మీ కోపం? కాంగ్రెస్ గెలిచింది 14 సీట్లు, ఎంఐఎం గెలిచింది 3 సీట్లు, బీఆర్ఎస్ గెలిచింది 9 సీట్లు... అన్నీ కలుపుకున్నా 26 సీట్లు మాత్రమే. మ్యాజిక్ ఫిగర్ దాటనే లేదు. ఇవన్నీ తెలిసి ఎందుకు బీజేపీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మీ చీకటి ఒప్పందాలేమిటి? మేయర్, డిప్యూటీ మేయర్ లకు అభినందనలు తెలియజేస్తున్న. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయాలని ఎన్నో ఏళ్లుగా కల కన్నం. ప్రజలంతా ఎదురు చూశారు. ఆ కల సాకారమైన ఈరోజు చాలా సంతోషంగా ఉందన్నారు. నిన్న క్రికెట్ లో పాకిస్తాన్ పై భారత్ ఘన విజయం సాధించింది. కరీంనగర్ గడ్డపై జరిగిన ఈ మున్సిపల్ కబడ్డీ ఆటలో ఇతర పార్టీలన్న కుట్రలు చేసినా బీజేపీ మేయర్ కప్ గెలుచుకుంది. బీజేపీని ఓడించేందుకు చెప్పలేని, కంటికి కన్పించని కుట్రలెన్నో జరిగాయి. అధికారం చేతిలో ఉంది కదా అని బీజేపీ 30 సీట్లు సాధించినా, ఇండిపెండెంట్లు మావైపు ఉన్నా... మమ్ముల్ని ఓడించేందుకు కుట్రలు జరిగాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ కలిసి రెండ్రోజులుగా జరుగుతున్న కుట్రలను చూసి ప్రజలే విస్తుపోయారు. ఇన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనుకుంటున్నారా? అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరిగింది. 2005లో ఇదే రోజున తాను కార్పొరేటర్ గా తొలిసారి ఎన్నికైనప్పుడు ఎంతో సంతోషపడ్డా. మళ్లీ ఈరోజు ఇదే కార్పొరేషన్ పై మేయర్ పీఠాన్ని బీజేపీని దక్కించుకున్నందుకు అంతకంటే ఎక్కువ సంతోషంగా ఉంది. మేయర్ గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది. మా మేయర్, డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు గుణవంతులు అని అన్నారు, నీతిమంతులు అవినీతికి ఆస్కారం లేకుండా పనిచేస్తారు. కార్పొరేషన్ లో అవినీతికి తావు లేకుండా ప్రజలకు అండగా ఉంటూ కరీంనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశామన్నారు.

కరీంనగర్ అభివృద్ధి విషయంలో ప్రజలు లేటైనా లేటెస్టుగా తీర్పునిచ్చారు. అధిక మెజారిటీని ఇచ్చి ఆశీర్వదించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, అమిత్ షాను కలిసి కరీంనగర్ కు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా అని అన్నారు. బాధాకరమైన విషయం ఏంటంటే బీజేపీకి మేయర్ పదవి రాకుండా ఉండేందుకు జరిగిన కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా భాగస్వాములు కావడం ఆశ్చర్యం కలిగించింది.

గత రెండ్రోజులుగా అనేక కుట్రలు చేశారు. ఇబ్బంది పెట్టారు. నేను నమ్ముకున్న అమ్మవారి ఆశీస్సులు, ఎములాడ రాజన్న, కొండగట్టు అంజన్న, పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవార్ల దీవెనలతో వాటిని అధిగమించినం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు వాళ్లు(కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం) ఆట స్టార్ట్ చేశారు. బీజేపీ ఆ ఆటకు ముగింపు ఇవ్వబోతున్నా. ముఖ్యంగా కాంగ్రెస్ కు ఛాలెంజ్ విసురుతున్నా... ఎక్కడికక్కడ 6 గ్యారంటీలను అమలు చేసేదాకా మీ మెడలు వంచుతాం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతనానికి ముగింపు పలుకుతాం. అందుకు కరీంనగరే వేదిక కాబోతోందన్నారు. కరీంనగర్ మేయర్ ఎన్నిక విషయోం పూర్తిగా సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విషయంలో ఆయన చేయని సాయం లేదు.

హ్యాట్సాఫ్... జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఫోన్ చేసి ఎప్పటికప్పుడు సహకరించారు. వారికి ధన్యవాదాలు. కరీంనగర్ గెలుపుకు ప్రధాన కారణం నరేంద్రమోదీ ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధే కారణం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహకారం మరువలేనిది. వీరితోపాటు కిషన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణసహా బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతో సహకారం అందించారు. ముఖ్యంగా ఇతర జిల్లాల నుండి బీజేపీ కార్యకర్తలు వచ్చి కరీంనగర్ లో బీజేపీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన తీరు అభినందనీయం అని అన్నారు.

## మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం

**బైంసా చైర్‌పర్సన్‌గా స్వతంత్ర అభ్యర్థి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్‌ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తొలి మేయర్‌గా ధర్ని మధు, డిప్యూటీ మేయర్‌గా రమ్య ఎన్నికయ్యారు. మరోవైపు ఆదిలాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, స్వతంత్రుల మద్దతుతో ఛైర్‌పర్సన్‌గా బండారి అనూష, వైస్ ఛైర్‌పర్సన్‌గా మహ్మద్ రోహిత్ ఎన్నికయ్యారు.

**ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్** : ఆసిఫాబాద్ మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా మెంగ్రే ఆకాశ్, వైస్ ఛైర్‌పర్సన్‌గా అహ్మద్ ఎన్నికయ్యారు. బైంసా మున్సిపాలిటీలో.. బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్, స్వతంత్రుల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థి తూమెల్ల దత్తాత్రి ఛైర్మన్‌గా, ఖతుజా సిద్ధికి ఇద్రిస్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. నిర్మల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. భార్యాభర్తలు అప్పాల కావ్య, అప్పాల గణేశ్ చక్రవర్తి ఛైర్‌పర్సన్, ఉప ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. లక్సెట్టిపేట మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా దొంత అంజలీ దేవి, వైస్ ఛైర్‌పర్సన్‌గా మోత్కూరి రాజేశ్వరి ఎన్నికయ్యారు.

**చెన్నూర్‌లో కాంగ్రెస్** : చెన్నూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వశమైంది. ఛైర్‌పర్సన్‌గా పెద్దింటి పద్మ, వైస్ ఛైర్‌పర్సన్‌గా నాయకపు వినయ్ ఎన్నికయ్యారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. ఛైర్మన్‌గా దావ స్వాతి, వైస్ ఛైర్మన్‌గా రాగంశెట్టి సత్యనారాయణ ఎన్నికయ్యారు. కాగా, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఖానాపూర్, కాగజ్‌నగర్, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం ఒక కార్పొరేషన్, 10 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి.

## బీజేపీ గెలవకూడదని కాంగ్రెస్ ఎంఐఎంతో జత కట్టింది

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కరీంనగర్ కార్పొరేషన్, నారాయణపేట, భైంసా మున్సిపాలిటీల్లో బీజేపీ చైర్ పర్సన్ పీఠం దక్కించుకున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయశీలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడారు. భైంసాలో గత కాంగ్రెస్ హయాం నుంచే.. బీజేపీ కార్యకర్తలు, హిందూ ధార్మిక సంస్థల సభ్యులపై ఎన్నో కేసులు పెట్టారు. అడ్వకేట్ గా నేను ఎంతో మంది బెయిల్ ఇప్పించడం జరిగిందన్నారు. ఇంతకాలం బీజేపీ మజ్లిస్, కాంగ్రెస్ మజ్లిస్ కలిసి భైంసాలో బీజేపీని రానివ్వలేదు. భైంసాలో ఎంఐఎం పార్టీ ఎన్నో ఆగడాలకు పాల్పడింది, మాకు మున్సిపాలిటీలు తక్కువగా వచ్చినప్పటికీ ఓట్ల శాతం పెరిగిందన్నారు. చాలా మున్సిపాలిటీల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఆధిక్యం చూపింది. ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నికల్లో బీజేపీ కీలక పాత్ర పోషించిందన్నారు. గతానికి భిన్నంగా బీజేపీకి ఓట్లు, సీట్లు పెరిగాయని, -- 15 ం మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ అవతరించిందన్నారు. ఖమ్మం, వరంగల్, కొత్తగూడం, పరకాల లాంటి చోట్ల బీజేపీ సత్తా చాటిందన్నారు. చాలా చోట్ల మా ఓటు బేస్ పెరిగింది. బీఆర్ఎస్ పార్టీకి గతం కంటే 14 శాతం ఓట్లు తగ్గాయన్నారు. బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం 13 మున్సిపాలిటీలకు పరిమితమైందన్నారు. అధికారంలో ఉన్న అధికార పార్టీకి కూడా మెజార్టీ సీట్లు రాలేదు. చరిత్రలో మొట్టమొదటిసారిగా కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందన్నారు. నిజామాబాద్ లో 28 చోట్ల బీజేపీ గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ అవతరించిందని, మజ్లిస్ పార్టీ ఓటు పర్సంటేజీ.. తగ్గినా.. వారి ప్రభావం రాష్ట్రంలో పెరుగుతున్నదన్నారు.

నిర్మల్ లో ఒక వార్డులో ఎప్పుడూ లేనంతగా మైనార్టీ ఓట్లు పెరిగాయి. దీని మీద మాకు అనుమానం ఉన్నది. దీనిపై ఫిర్యాదు చేశాం అని అన్నారు. 20 శాతం నుంచి 57 శాతానికి మైనార్టీ ఓట్లు ఎలా పెరిగాయి? బీజేపీని అడ్డుకునేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులు కలిసి.. బీజేపీకి మేయర్, చైర్ పర్సన్ పదవులు రానివ్వకుండా కుట్ర చేశారు. ఈ మూడు పార్టీల మధ్య ఉన్న సంబంధం ఏంటో చెప్పాలని, ఎర్రజెండా ఎక్కడా లేకున్నా.. తెలంగాణలో కాంగ్రెస్ ఎర్రజెండాకు అధికారం వచ్చేలా చేస్తున్నదన్నారు. బీజేపీ ఎప్పుడూ అభివృద్ధి కోసమే పనిచేస్తుంది. ఇప్పుడు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆ అభివృద్ధి కనిపిస్తున్నది. ఏప్రిల్ లో ఎస్ఐఆర్ రాబోతున్నది. హైదరాబాద్ లో దొంగ ఓట్లు, బయటి ఓట్లు తీసేయబోతున్నం. బీఎల్ వోలు, ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి.

## జనగామలో చైర్మన్ ఎన్నిక వాయిదా

● హంగ్ మున్సిపాలిటీగా మారిన పరిస్థితి ● కిడ్నాప్ ఆరోపణలతో ఉద్రిక్తత ● ప్రభుత్వ ఒత్తిడిపై బీఆర్ఎస్ విమర్శలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మున్సిపల్ పీఠాలను దక్కించుకునే క్రమంలో రాజకీయంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా జనగామ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది. మున్సిపల్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఆందోళనలు, కౌన్సిల్ హాల్‌లో సభ్యుల మధ్య నెలకొన్న గందరగోళం వల్ల సభ నియంత్రణలో లేదని, అందుకే ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఆర్డీఓ ప్రకటించారు. జనగామ మున్సిపాలిటీలోని 30 వార్డులకు గానూ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో 'హంగ్' ఏర్పడింది. బీఆర్ఎస్ అత్యధిక సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, అధికారం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ లేదు. కాంగ్రెస్ పార్టీ కూడా పీఠం దక్కించుకోవడానికి ప్రయత్నిస్తుండటంతో, స్వతంత్ర అభ్యర్థులు ఇప్పుడు కింగ్ మేకర్లుగా మారారు. ఈ నేపథ్యంలోనే కౌన్సిలర్ల మద్దతు కూడగట్టే క్రమంలో తీవ్రస్థాయిలో రాజకీయ ఎత్తుగడలు మొదలయ్యాయి. ఎన్నికకు ముందు జనగామలో కిడ్నాప్ కథనాలు కలకలం రేపాయి. తమ కౌన్సిలర్లను ప్రత్యర్థి పార్టీలు కిడ్నాప్ చేశాయని ఒక వర్గం ఆరోపించగా, పోలీసుల ఒత్తిడితో అక్రమంగా కేసులు పెడుతున్నారని మరో వర్గం నిరసన వ్యక్తం చేసింది. మున్సిపల్ కార్యాలయం వెలుపల వివిధ పార్టీల కార్యకర్తలు భారీగా గుమిగూడి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ఆ ప్రాంతమంతా రణరంగాన్ని తలపించింది. ఎన్నిక వాయిదా పడటంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. తాము విజయం సాధిస్తామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎన్నికను పోస్ట్‌పోన్ చేయించిందని మండిపడ్డారు. అధికారుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధమని, కలెక్టర్ , పోలీస్ విభాగం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయని వారు ఆరో పించారు. ఎప్పుడు ఎన్నిక నిర్వహించినా గెలిచేది తామేనని ధీమా వ్యక్తం చేశారు.




# కేంద్ర నిధులపై చర్యలు తీసుకోండి

● రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధులు మార్చి నెలాఖరులోగా సమీకరించుకుందాం ● సమీక్షా సమావేశంలో అధికారులకు సీఎస్ ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో వివిధ విభాగాల కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధులు మార్చి నెలాఖరులోగా సమీకరించుకునేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఎస్ఎన్ఏ నిధులు, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్స్, ఇతర పథకాల క్రింద రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి సారించి, దీనిపై ఢిల్లీలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకొని సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, విద్య, వైద్యారోగ్య,గిరిజన సంక్షేమ శాఖల వారీగా కేంద్రం నుంచి సుమారు 15 వేల కోట్ల రూపాయిలు రావాల్సి ఉందని, వీటిని సమీకరించుకొని రాష్ట్రంలోని పెండింగ్ పనులకు ఖర్చు చేయాలని సూచించారు.

**100 వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక :** గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2, 3 తేదీల నుండి జూన్2వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై వివిధ డిపార్టుమెంట్ల వారీగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్ విభాగాలలో ఈ ప్రణాకను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో ఇటీవల గ్రామపంచాయతీ, మున్సిపల్ లోకల్ బాడీస్ ఎన్నికలు ముగిసినందున ఎన్నికైన వార్డుమెంబర్లు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సలర్స్, కార్పొరేటర్స్ తదితర ప్రజాప్రతినిధులకు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు బాధ్యతతో కూడిన విధులు నిర్వర్తించేందుకు ఈ వందరోజుల కార్యాచరణ ప్రణాళిక(100 డేస్ యాక్షన్ ప్లాన్) ఉపకరిస్తుందని సిఎస్ తెలిపారు. గ్రామాల్లో,పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, రోడ్ల మరమ్మతులు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండాకు తగు చర్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఈ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. రానున్న కేబినెట్ సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను రేపటిలోగా సమర్పించాలని సిఎస్ సూచించారు.

# ముమ్మాటికీ ఎన్నికల ఫలితాలు రెఫరెండమే

● కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలిచ్చిన స్పష్టమైన తీర్పు ● బీజేపీ మత రాజకీయాలకు ప్రజలు చెక్ పెట్టారు ● ఇక్కడి ప్రజలు లౌకికవాదం కోరుకున్నారు ● జరుగుతున్న అభివృద్ధికి అమలౌతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు పట్టం కట్టారు ● బీఆర్.ఎస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్లక్ష్యానికి గురి అయ్యాయి ● జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ పతాకమే ● నిజామాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తాజాగా జరిగిన పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలు ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు రెఫరెండమే నని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 పురపాలక సంఘాల పరిధిలోనీ వార్డులతో పాటు కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లు మొత్తం 2,996 ఉండగా 1,537 వార్డులు,డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మ్రోగించడమే ఇందుకు అద్దం పడుతుందని ఆయన చెప్పారు. నిజామాబాద్ కార్పొరేషన్లో 2 నుండి 17 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ పెరగడం అంటేనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందనడానికి సంకేతం మన్నారు. మతతత్వ రాజకీయాలతో ప్రజలను విభజన చేసేందుకు బి.జె.పి చేస్తున్న రాజకీయాలకు చెక్ పెట్టేందుకే కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగ యం.ఐ.యం తో కలిసి నిజామాబాద్ కార్పొరేషన్ ను కాంగ్రెస్ పార్టీ చే జిక్కించుకుందన్నారు. బిజెపి నెరుపుతున్న మతతత్వ రాజకీయాలపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతకు ప్రస్తుతం జరిగిన పురపాలక సంఘాల ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా మారాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎద్దేవాచేశారు. అయితే నిజామాబాద్,కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మరిన్ని స్థానాలు గెలవాల్సిన ఆవశ్యకతను ఆయాన వివరించారు. కాంగ్రెస్ పార్టీ లీడర్, క్యాడర్ సమన్వయంతోటే రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం మాత్రమే కాకుండా పట్టణ ప్రాంతాలలోను అజేయమైన శక్తిగా ఆవిర్భావించిందని ఆయన ప్రశంసించారు. అద్భుతమైన ఫలితాలు రావడానికి శ్రమించిన పార్టీ శ్రేణులకు,ఆదరించి అక్కున చేర్చుకున్న ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకున్న మీదట నిజామాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పి.సి.సి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ నూతన మేయర్ ఉమారాణి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు లౌకికవాదం వైపు మొగ్గు చూపుతున్నారు అనడానికి ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయాన్నారు. జరుగుతున్న అభివృద్ధి అమలౌతున్న సంక్షేమ పథకాలకు ప్రజామోదం లభించిందని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. పురపాలక సంఘాల ఎన్నికల్లో సన్నబియ్యం పంపిణీ గేమ్ చెంజర్ గా నిలిస్తే ఉచిత బస్ ప్రయాణం,200 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా సరఫరా చేయడం వంటి పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ను ఆమోదించి ప్రజలు తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో పురపాలక సంఘాలు నిర్లక్ష్యానికి గురి అయ్యాయని,పదేళ్లలో అనుకున్న మేర పురోగతి కనిపించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. తాను ఇంచార్జ్ గా వ్యహరించిన నిజామాబాద్ లోకసభ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు రాబట్టుకుందని ఆయన తెలిపారు. నిజామాబాద్ కార్పొరేషన్ తో పాటు ఆర్మూర్,భోదన్, కోరుట్ల, మెట్ పల్లి జగిత్యాల, రాయకల్ పురపాలక సంఘాల పరిధిలో సి.సి.రోడ్లు, డ్రైనేజ్, పారిశుధ్యం,విద్య,ఆరోగ్యం, విద్యుత్ రంగాలలో అభివృద్ధి సాధించి జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలపాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న జిహెచ్ఎంసి ఎన్నికలలోను కాంగ్రెస్ పార్టీదే ఘనవిజయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లిహిల్స్ ఎన్నికల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయ్యిందన్నారు.

# నూతన ఆవిష్కరణలతో సనోఫి విస్తరణ ప్రారంభం

● క్యాంపస్‌ను ప్రారంభించిన పరిశ్రమలు, ఐటీ, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
● ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఆవిష్కరణ, డేటా విశ్లేషణ, వైద్య వ్యవహారాలు, వాణిజ్య కార్యకలాపాల నిపుణులకు అవకాశం




హైదరాబాద్ : సనోఫి హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని తన గ్లోబల్ సామర్థ్య కేంద్రం విస్తరణను ప్రకటించింది. హైటెక్ సిటీ లోని ప్రస్తుత క్యాంపస్‌లో సుమారు 2.7 లక్షల చదరపు అడుగులు పైగా ఆధునిక కార్యాలయ స్థలాన్ని జోడించారు. ఈ కార్యక్రమానికి డి. దుద్దిల్ల శ్రీధర్ బాబు పరిశ్రమలు, ఐటీ, పరిశ్రమలు ఒ వాణిజ్య శాఖ మంత్రి గారు మరియు సనోఫి సంస్థకు చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు.

2024లో ప్రారంభమైన సనోఫి హైదరాబాద్ గ్లోబల్ సామర్థ్య కేంద్రం, తన విస్తృత స్థాయి, విభిన్న నైపుణ్యాలు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్యకలాపాలను ప్రారంభం నుండి ముగింపు వరకు మద్దతు ఇవ్వగల సామర్థ్యంతో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ ఆరోగ్యం మరియు స్మార్ట్ ఆటోమేషన్ వంటి రంగాల్లో సేవలు అందిస్తున్నారు. ఈ విస్తరణతో ఉద్యోగులను సుమారు 2,600 మంది నుండి దాదాపు 4,500 మంది వరకు పెంచుకునే సామర్థ్యం ఏర్పడుతుంది. దీంతో ఇది ప్రపంచవ్యాప్తంగా సనోఫి సంస్థకు చెందిన అతిపెద్ద ప్రతిభా కేంద్రాల్లో ఒకటిగా మారుతుంది. అలాగే, ఇది భారతదేశంలోని అగ్ర మూడు ఫార్మా గ్లోబల్ సామర్థ్య కేంద్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.

హైదరాబాద్‌లోని ఈ గ్లోబల్ సామర్థ్య కేంద్రం 2019లో ప్రారంభమైంది. మొదట ఇది ప్రధానంగా వైద్య సేవలపై దృష్టి పెట్టింది. కాలక్రమేణా ఇది వేగంగా అభివృద్ధి చెంది, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సనోఫి విభాగాలు మరియు అనుబంధ సంస్థలకు ఉత్తమ స్థాయి సేవలను అందిస్తోంది. హైదరాబాద్‌లోని ఈ ఆధునిక ప్రతిభా కేంద్రం పర్యావరణానికి అనుకూలంగా రూపకల్పన చేయబడింది మరియు వైవిధ్యం, సమాన అవకాశాలను ప్రోత్సహిస్తుంది. సనోఫి ఈ కార్యాలయాన్ని ఇంటి వాతావరణాన్ని గుర్తు చేసేలా సౌకర్యవంతంగా రూపొందించింది. ఇది జట్టు సహకారాన్ని పెంపొందిస్తుంది, ఉద్యోగుల ఆరోగ్యం మరియు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే పరిశోధన, కొత్త ఆవిష్కరణలు, తయారీ మరియు సరఫరా వంటి కార్యకలాపాల్లో ప్రక్రియలను మెరుగుపరచడం, పొరపాట్లు తగ్గించడం మరియు పనితీరును పెంచడం లక్ష్యంగా పనిచేస్తుంది.

సనోఫి సంస్థలో బిజినెస్ ఆపరేషన్స్ విభాగాధిపతి మరియు ఈవీపీ మేడలిన్ రోచ్ మాట్లాడుతూ "మేము పరిశోధన ఆధారిత మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పనిచేసే బయోఫార్మా సంస్థగా ఉన్నప్పటికీ, మా అసలు లక్ష్యం ప్రజల జీవితాలను మెరుగుపరచడమే అనే విషయాన్ని ఎప్పటికీ మర్చిపోము. హైదరాబాద్‌లోని మా గ్లోబల్ సామర్థ్య కేంద్రం ద్వారా ఔషధాల పరిశోధన, అభివృద్ధి, తయారీ మరియు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం వంటి ముఖ్యమైన దశలకు మద్దతు ఇస్తున్నాము. డిజిటల్ ఆవిష్కరణ, కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ రంగాల్లో భారతదేశంలోని ప్రతిభ మా మార్పు ప్రయాణాన్ని వేగవంతం చేయడంలో మరియు మా లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోంది. జీవశాస్త్ర రంగంలో ఆవిష్కరణలు మరియు ప్రపంచ స్థాయి పోటీతత్వంలో కొత్త ప్రమాణాలు సృష్టిస్తున్న తెలంగాణతో కలిసి ముందుకు సాగుతూ, మా సామర్థ్యాలను మరియు ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు మేము ఎదురుచూస్తున్నాము." అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సనోఫీకి అభినందనలు తెలియజేస్తూ , "హైదరాబాద్‌లో సనోఫి గ్లోబల్ సామర్థ్య కేంద్రం విస్తరణ, ఆవిష్కరణలకు ఆధారమైన జీవశాస్త్ర రంగంలో తెలంగాణ అంతర్జాతీయ స్థాయిలో ఎదుగుతున్న కేంద్రంగా నిలుస్తోందని చూపిస్తోంది. పరిశోధన ఆధారిత మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ూ×) తో పనిచేసే ప్రముఖ బయోఫార్మా సంస్థలు హైదరాబాద్‌ను తమ ముఖ్య గ్లోబల్ కార్యకలాపాల కేంద్రంగా ఎంచుకోవడం మాకు గర్వకారణం. ఈ అభివృద్ధి అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలను సృష్టించాలనే మా దృష్టిని మరింత బలపరుస్తోంది. అలాగే డిజిటల్ మరియు శాస్త్రీయ ఆవిష్కరణలను వేగవంతం చేస్తూ, తెలంగాణను ప్రపంచంలోని అగ్రగామి జీవశాస్త్ర వ్యవస్థల్లో ఒకటిగా నిలపడానికి సహాయపడుతోంది" అన్నారు.

# పార్టీ ప్రయోజనాలే ప్రాధాన్యం

● వెన్నుపోటు రాజకీయాలు సహించం ● చింత నిప్పుల చంద్రకళ బిక్షపతిని వరించిన పీఠం
● నల్లెల కుమార్‌కు ఎంతో భవిష్యత్తు ఉంది.. ఎన్నో మంచి అవకాశాలు వస్తాయి
● ములుగు మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ల సన్మాన సభలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ములుగు మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి సన్మాన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. కాంగ్రెస్ తరపున గెలిచిన కౌన్సిలర్లందరినీ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి సీతక్క ప్రసంగించారు. ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చింతనిప్పుల చంద్రకళ బిక్షపతిని ఎన్నుకున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరికీ చైర్‌పర్సన్ కావాలనే ఆశ ఉంటుంది కానీ అవకాశం ఒక్కరికి మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. సీనియర్ అనుభవం కలిగిన నాయకుడిగా, ములుగు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలందిస్తున్న చింతనిప్పుల బిక్షపతికి ఈ అవకాశం కల్పించామని తెలిపారు. గతంలో ఎన్నో ఒత్తిడులు వచ్చినప్పటికీ పార్టీ మారకుండా నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. ఆయనలో చిత్తశుద్ధి, కమిట్‌మెంట్ ఉన్నాయని, పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ములుగు మున్సిపాలిటీ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు బిక్షపతి అని అన్నారు. అవకాశం రానివారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో మంచి అవకాశాలు అందరికీ వస్తాయని భరోసా ఇచ్చారు. తనకు ఎవరూ ఎక్కువ కాదు, తక్కువ కాదు---అందరూ సమానమని మంత్రి స్పష్టం చేశారు. ములుగు మున్సిపాలిటీలో నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోవడానికి వెన్నుపోటు రాజకీయాలే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీలో ఉండి మోసం చేయడం క్షమించరాని నేరమని, అలాంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. ఎవరు వెన్నుపోటు రాజకీయాలు చేశారో తమకు తెలుసని, పద్ధతి మార్చుకోవాలని ఇది చివరి హెచ్చరిక అని అన్నారు. ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు నల్లెల కుమార్‌ను అన్నలాంటివారని పేర్కొంటూ, ఆయన కుమారుడు నల్లెల భరత్‌కు ఇంకా వయసు ఉందని, భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. తమను ఓడించేందుకు రియల్ ఎస్టేట్ మాఫియా కోట్లు కుమ్మరించినప్పటికీ ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అన్ని అంశాలను ఆలోచించి, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా బిక్షపతికి అవకాశం ఇచ్చామని తెలిపారు. అన్ని ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే విజయం ఖాయం అని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు

# మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

● చైర్మన్ ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం ● రాష్ట్రంలో 105 మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తి ● మరో 11 మున్సిపాలిటీల్లో చైర్మన్ల ఎన్నిక వాయిదా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పురపీఠాలపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. 116 మున్సిపాలిటీల్లో 11చోట్ల చైర్మన్, డిప్యూటీ చైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా 84 చోట్ల పీఠాల్ని కైవసం చేసుకుంది. పూర్తి ఆధిక్యం ఉన్న పట్టణాల్లో ఏకపక్షంగా పురపాలికల్ని చేజిక్కించుకోగా బలం లేనిచోట ఎంఐఎం, ఇండిపెండెంట్లు, ఎక్స్అఫిషియో అస్త్రంతో మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకుంది. బీఆర్ఎస్ 17 పురపాలికల్ని దక్కించుకోగా బీజేపీ నారాయణపేట మున్సిపాలిటీతో సరిపెట్టుకుంది. బీజేపీ మినహా ప్రధాన పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పీఠాల్ని ఇండిపెండెంట్లు కైవసం చేసుకున్నారు. పార్టీల ఎత్తుకు పైఎత్తులతో అనేక మున్సిపాలిటీల్లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా : పురపాలక ఎన్నికల ఫలితాల్లో మెజార్టీ వార్డుల్ని కైవసం చేసుకుని సత్తా చాటిన కాంగ్రెస్ చైర్‌పర్సన్, డిప్యూటీ చైర్‌పర్సన్ ఎన్నికలోనూ హవా కొనసాగించింది. 116 మున్సిపాలిటీలకు గానూ 11 పురపాలికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా మిగిలిన వాటిలో 84 పీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంఐఎం, ఎక్స్అఫీషియో ఓటు సహ స్వతంత్రుల బలంతో పట్టణాలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి మినహా అన్ని పురపీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 పురపాలికల్ని హస్తగతం చేసుకుంది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 10 మున్సిపాలిటీల్ని దక్కించుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5 మున్సిపాలిటీల్ని చేజిక్కుంది. 2చోట్ల కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడింటికి ఏడు మున్సిపాలిటీల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 9 పురపాలికల్ని దక్కించుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 మున్సిపాలిటీలు దక్కించుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 10 పురపీఠాల్ని చేజిక్కుంచుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏడింటికి ఏడు పురపాలికల్ని కైవసం చేసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరింటిలో పాగా వేసింది.

**17 మున్సిపాలను దక్కించుకున్న బీఆర్ఎస్ :** బీఆర్ఎస్ 17 పుర పీఠాల్ని దక్కించుకుంది. గద్దపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, జిన్నారం, ఆలంపూర్, అయిజ, మూడు చింతలపల్లి, ఎల్లంపేట, దుబ్బాక, రాయికల్, ఆసిఫాబాద్, తిరుమలగిరి, గజ్వేల్, చేర్యాల, జమ్మికుంట, సిరిసిల్ల, తూప్రాన్ పురపాలికల్లో గులాబీ జెండా ఎగురవేసింది. బీజేపీ నారాయణపేట మున్సిపాలిటీని దక్కించుకోగా ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని చేజిక్కుంచుకుంది. పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పురపాలికను స్వతంత్రులు కైవసం చేసుకున్నారు. అంతకుముందు పాలకవర్గాలు కొలువుదీరడంతో కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. నాటకీయ పరిణామాల మధ్య ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, కేతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు పురపాలికల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. తొర్రూరు మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల తోపులాట జరిగింది. దీంతో పోలీసులు ఇరువర్గాల నేతలను అడ్డుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి పీఏపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ వద్ద పోటాపోటీగా నినాదాలు చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రసాభాస నెలకొంది. సిరిసిల్ల వైస్‌ఛైర్మన్‌గా బుర్రా నారాయణ పేరును మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. సీల్డ్ కవర్‌లో బుర్రా నారాయణ పేరు లేకపోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహానికి గురయ్యారు. సీల్డ్‌వర్లో ఛైర్మన్‌గా కళాచక్రపాణి, వైస్‌ఛైర్మన్‌గా సందీప్ పేర్లు ఉన్నట్లు సమాచారం అందడంతో శ్రేణులు ఆందోళనకు దిగాయి.

# ఎన్నికల ముందే రాజకీయాలు

● ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం ● అభివృద్ధికి అన్ని పార్టీలు సహకరించాలి
● హుస్నాబాద్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 4జిల్లా కేంద్రాల మాదిరి మరింత అభివృద్ధి చేస్తాం
● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ఎన్నికల ముందే రాజకీయాలని, ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం హుస్నాబాద్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ లను కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. హుస్నాబాద్ ప్రజలు అభివృద్ధి కాంక్షించి నాపై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను మున్సిపల్ పాలక వర్గంగా గెలిపించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు అభినందనలు. హుస్నాబాద్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హుస్నాబాద్ చుట్టు ఉన్న నాలుగు జిల్లా కేంద్రాల మాదిరి మరింత అభివృద్ధి చేస్తాం. పాలకవర్గం మొత్తం కలుపుకుంటూ అభివృద్ధి చేస్తాం. రాజకీయం చేయాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ చరిత్ర గల పార్టీ ..రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు. అందరం కలిసి హుస్నాబాద్ లో మౌలిక సదుపాయాలు,వారి జీవన స్థితి గతులు మెరుగుపరిచి ఊరు పెరిగితే ఉపాధి పెరుగుతుంది..విద్య , వైద్యం ,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి, శానిటేషన్ , డ్రింకింగ్ వాటర్ , స్ట్రీట్ లైట్స్ మున్సిపల్ యొక్క బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తాం. కొత్త పాలకవర్గం చైర్ పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారీ పద్మ లు ఎన్నికయ్యారు..వారికి శుభాకాంక్షలు. ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించిన మాదిరి అందరినీ కలుపుకొని హుస్నాబాద్ అభివృద్ధి చేస్తాం. హుస్నాబాద్ అభివృద్ధి లో ఒక మోడల్ రూపొందిస్తాం.. శాసన సభ్యుడిగా పాలక వర్గానికి అండగా ఉంటా. మౌలిక సదుపాయాల కల్పన లో ముందుంటాం..అన్నిటికన్నా ముందు ప్రతి అంశంలో మా కొత్త టీం ముందుంటుందని మంత్రి పొన్నం పేర్కొన్నారు.చైర్ పర్సన్ దండి లక్ష్మీ మాట్లాడుతూ హుస్నాబాద్ లో ఉన్న 20 వార్డుల్లో అభివృద్ధి చేస్తాం.. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం. ప్రజా సమస్యలు మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తాం.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా. అందరితో కలిసి పట్టణ అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. వైస్ చైర్మన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యత నిజాయితీగా నెరవేరుస్తా. అందరితో కలిసి పని చేస్తా.. నాకు బాధ్యత అప్పగించిన మంత్రి కి కృతజ్ఞతలు. హుస్నాబాద్ తలెత్తుకునే విధంగా మంత్రి అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లారు.. దానికి సహకారంగా మేము ముందుకు పోతామని తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్ కర్నూల్ జిల్లా

సంఖ్య.G2/846/2025 తేది.23-06-2025
Gazette No.174/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. VI
ప్రాథమిక ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా **బిజినపల్లి** మండలములోని **పోలేపల్లి** గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 **మార్కండేయ లిఫ్ట్ యొక్క పోలెపల్లి కెనాల్** సబ్ మైన్ 1 ఆర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.2.15** గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **మార్కండేయ లిఫ్ట్ యొక్క పోలెపల్లి కెనాల్** సబ్ మైన్ 1 ఆర్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 2.15 గుం॥ భూమి **మార్కండేయ లిఫ్ట్ యొక్క పోలెపల్లి కెనాల్** సబ్ మైన్ 1 ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరంచుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: **పోలేపల్లి** మండలం: **బిజినపల్లి** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్ర.సంఖ్య | సర్వే నెం/ ఎస్.డి నెం | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 222 | పట్టా | మెట్ట | 0.02 | యాదమ్మ భర్త (0.02)<br>బొట్క శివమ్మ భర్త వెంకటయ్య<br>జి. ఊషమ్మ భర్త రాములు<br>జి. చంద్రయ్య తండ్రి సర్సయ్య<br>జి. కుర్మయ్య తండ్రి నర్సయ్య<br>జి. ఉద్దాలు తండ్రి నర్సయ్య<br>జి. యాదమ్మ భర్త వెంకటయ్య | 223 | 188 | 187 | 221 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 221 | పట్టా | మెట్ట | 0.22 | ఊషమ్మ భర్త (0.05)<br>ఇతరులు (0.05)<br>యం. మహిందర్ తండ్రి చిన్న రాములు<br>యం. బాల్ చంద్రయ్య తండ్రి రాములు<br>యం. కృష్ణమూర్తి తండ్రి రాములు<br>జి. అంజమ్మ భర్త లింగయ్య<br>వి. నాగమ్మ భర్త సత్యనారాయణ<br>పి. బుచ్చయ్య తండ్రి బాలయ్య<br>పి. లక్ష్మయ్య తండ్రి బాలయ్య<br>పి. నర్సింహ్మ తండ్రి మశయ్య<br>పి. వెంకటమ్మ భర్త గిరయ్య<br>పి. శివకుమార్ తండ్రి బుచ్చయ్య<br>జి. యల్లయ్య తండ్రి కుర్మయ్య<br>జి. ఊషమ్మ భర్త రాములు<br>జి. చంద్రయ్య తండ్రి నర్సయ్య<br>జి. కుర్మయ్య తండ్రి నర్సయ్య<br>జి. ఉద్దాలు తండ్రి నర్సయ్య<br>పి. చింతలయ్య తండ్రి లక్ష్మయ్య | 223 | 220 | 222 | 227 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 247 | పట్టా | మెట్ట | 0.03 | గూళ్ళ స్వామి తండ్రి సత్యనారాయణ<br>నీల సాయమ్మ భర్త అంజనేయులు<br>గూళ్ళ సత్యనారాయణ తండ్రి పెద్దిసాయిలు<br>గూళ్ళ గోపాల్ తండ్రి సత్యనారాయణ<br>గూళ్ళ మన్నెం తండ్రి సత్యనారాయణ<br>గూళ్ళ లక్ష్మమ్మ నారాయణ<br>గూళ్ళ శివమ్మ భర్త నారాయణ | 259 | 245 | 230 | 248 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 228 | పట్టా | మెట్ట | 0.18 | సవారి కాశన్న తండ్రి రామయ్య<br>డేగ అంజనేయులు తండ్రి కృష్ణయ్య<br>చెన్నమ్మ భర్త లక్ష్మయ్య<br>వి. సత్యనారాయణ తండ్రి రాములు<br>ఎస్. సుజాత భర్త చంద్రశేఖర్<br>ఎస్. రాములు తండ్రి లచ్చన్న<br>ఎస్. కాశన్న తండ్రి రామయ్య<br>ఎస్. చంద్రశేఖర్ తండ్రి అచ్చన్న<br>ఎస్. లక్ష్మయ్య తండ్రి అచ్చన్న<br>కె. నారమ్మ భర్త కృష్ణయ్య<br>కె. నీలమ్మ భర్త రాంచందర్<br>బి. మల్లేష్ తండ్రి రాజారాం<br>ఎస్. కృష్ణ తండ్రి చెన్నయ్య | 227 | 231 | 220 | రోడ్డు | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 229 | పట్టా | మెట్ట | 0.15 | తిరుపతయ్య తండ్రి (0.05)<br>సత్యం తండ్రి (0.03)<br>మల్లేష్ తండ్రి (0.07<br>కృష్ణయ్య తండ్రి(0.08)<br>హద్దు రస్తా (0.01)<br>ఎస్. కృష్ణ తండ్రి చెన్నయ్య<br>యం. రవిందర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి<br>ఎస్. లక్ష్మయ్య తండ్రి అచ్చన్న<br>ఎస్. సుజాత భర్త చంద్రశేఖర్<br>చెన్నమ్మ భర్త లక్ష్మయ్య<br>ఎస్. చంద్రశేఖర్ తండ్రి అచ్చన్న<br>యం. స్వామి భర్త తిరుపతిరెడ్డి<br>జి. శ్రీదేవి భర్త గోపాల్<br>టి. నరెందర్ రెడ్డి తండ్రి వీరారెడ్డి<br>పి. గంగస్వామి తండ్రి చిన్న సాయిలు<br>డి. తిరుపతయ్య తండ్రి నారాయణ<br>డి. భరత్ కుమార్ తండ్రి తిరుపతయ్య<br>డి. నీలమ్మ భర్త తిరుపతయ్య | 228 | 230 | 231 | రోడ్డు | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 259 | పట్టా | మెట్ట | 0.13 | పెట్టస్వామి తండ్రి (0.04)<br>తిరుపతయ్య తండ్రి (0.03)<br>బిజినేపల్లి వారు (0.05)<br>ఎ. బాలస్వామి తండ్రి సాయిలు<br>ఎ. జయ భర్త బాలస్వామి<br>ఎన్. మశన్న తండ్రి మాసయ్య<br>ఎస్. మశన్న తండ్రి మాసయ్య<br>సి. జంగీరు తండ్రి బాబు<br>పి. అంజనేయులు తండ్రి బాబు<br>పి. గాలీం తండ్రి బాబు<br>ఎన్. కృష్ణ తండ్రి అంజనేయులు<br>ఎన్. నర్సింహ్మ తండ్రి అంజనేయులు<br>ఎన్. శ్రీదేవి భర్త అశన్న<br>ఎన్. చెన్నమ్మ భర్త హుసేన్<br>ఎన్. పెంటస్వామి తండ్రి లక్ష్మయ్య<br>ఎన్. నాగయ్య తండ్రి స్వామి<br>ఎన్. లలిత భర్త శాంతయ్య<br>బి. రామేశ్వరమ్మ భర్త రాంరెడ్డి<br>ఎన్. శాంతయ్య తండ్రి స్వామి<br>ఎన్. అశన్న తండ్రి పెంటస్వామి<br>ఎన్. ఉసేన్ తండ్రి నారాయణ<br>ఎన్. రమేష్ తండ్రి నారాయణ<br>ఎన్. గోవిందమ్మ భర్త అంజనేయులు<br>ఎన్. అనిత భర్త రమేష్<br>ఎన్. శాంతమ్మ భర్త లక్ష్మయ్య<br>ఎ. శ్రీనివాసులు తండ్రి బాలయ్య<br>కె. కవిత భర్త భాస్కర్ గౌడు<br>ఎన్. శాంతయ్య తండ్రి లక్ష్మయ్య<br>ఎన్. చెన్నమ్మ భర్త హుసేన్<br>ఎన్. శ్రీదేవి భర్త కాశనన<br>ఎన్. చిట్టెమ్మ భర్త రాములు<br>ఎన్. శ్రీరాములు తండ్రి నారాయణ<br>ఎ. తిరుపతయ్య తండ్రి బాలయ్య<br>పి. కృష్ణాజి తండ్రి బాబు<br>ఎన్. నారమ్మ భర్త రాములు | 261 | 248 | రోడ్డు | 257 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 248 | పట్టా | మెట్ట | 0.22 | రాములమ్మ భర్త (0.02)<br>కర్రెన్న తండ్రి (0.05)<br>పెంటయ్య తండ్రి (0.04)<br>కానాపూర్ వాసులు (0.04)<br>పద్మ భర్త (0.04)<br>శ్రీ రాహు (0.04<br>యం. రాములమ్మ భర్త కర్రెన్నయం.<br>పెంటయ్య తండ్రి ఎల్లయ్య<br>యం. కుర్మయ్య తండ్రి పెంటయ్య<br>టి. సింధు రాణి భర్త నవీన్ కుమార్ రెడ్డి<br>యం. మల్లేష్ తండ్రి కర్రెన్న<br>జి. గోపాల్ తండ్రి సత్యనారాయణ<br>యం. జాల్ చెన్నయ్య తండ్రి చెన్నయ్య<br>టి. అంజమ్మ భర్త బి. మల్లయ్య<br>యం. నాగమణి భర్త వెంకటయ్య<br>టి. మల్లయ్య తండ్రి రాంచంద్రయ్య<br>వి. లలిత భర్త శివవి.<br>శివ తండ్రి చిన్న బూశన్న<br>యం. నాగమ్మ భర్త తిరుపతయ్య<br>కె. వెంకటయ్య తండ్రి పెద్ద బూషయ్య<br>కె. యాదయ్య తండ్రి అంజనేయులు<br>కె. సుజాత భర్త నాగరాజు<br>జి. శ్రీనివాసులు తండ్రి రాములు<br>యం. కృష్ణమ్మ భర్త తిరుపతయ్య<br>ఉ. పద్మమ్మ భర్త వెంకటస్వామి<br>కె. యాదయ్య తండ్రి అంజనేయులు | 259 | 249 | 247 | 257 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 2.15 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములోగా **ప్రత్యేక ఉప కలెక్టరు యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ నష్టపరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహర భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/ **ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే) (FAC)**
**యం.జి.ఎల్.ఐ.యస్.పి.,**
నాగర్‌కర్నూలు

సం/ **అదనపు కలెక్టర్**
నాగర్‌కర్నూలు

సం/ **జిల్లా కలెక్టర్**
నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.1164/LA-PP/ADVT/PUB/2025-26




suryaeditpage@gmail.com

## తమిళనాడు ముందుందా?

ప్రపంచ తయారీ రంగ చిత్రపటంలో దక్షిణ భారత రాష్ట్రమైన తమిళనాడు నేడు ఒక తిరుగులేని శక్తిగా అవతరిస్తోంది. దేశంలోని ఉత్తర రాష్ట్రాలు రాజకీయ ప్రాబల్యానికి, అధిక జనాభా కారణంగా కేవలం వినియోగదారుల విపణిగా మాత్రమే గుర్తింపు పొందుతుండగా, తమిళనాడు తన పారిశ్రామిక నైపుణ్యంతో ఉత్పత్తి కేంద్రంగా మారి ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోంది. ఉత్తర భారతదేశం ప్రధానంగా రాజకీయ అధికారం, ఓటు బ్యాంకు రాజకీయాల చుట్టూ తిరుగుతూ కేవలం వినియోగంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థగా మిగిలిపోతుంటే, తమిళనాడు మాత్రం తయారీ రంగంలో నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టిస్తోంది. ఇక్కడ కేవలం వస్తువులను కొనడం మాత్రమే కాదు, ప్రపంచానికి కావాల్సిన ఉత్పత్తులను తయారు చేయడంపై దృష్టి కేంద్రీకరించడం వల్ల ఈ రాష్ట్రం ఆర్థికంగా ఎంతో బలోపేతమవుతోంది. ముఖ్యంగా వాహన తయారీ, ఎలక్ట్రానిక్స్, వస్త్ర పరిశ్రమ వంటి రంగాల్లో తమిళనాడు సాధిస్తున్న ప్రగతి ఉత్తర భారత రాష్ట్రాలకు ఒక సవాలుగా మారుతోంది.

తమిళనాడు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నది అక్కడి సుశిక్షితులైన మానవ వనరులు, అద్భుతమైన మౌలిక సదుపాయాలు. ఉత్తర భారతదేశంలో నిరక్షరాస్యత, మతపరమైన రాజకీయాలు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతుంటే, దక్షిణాన ముఖ్యంగా తమిళనాడులో విద్య, వైద్యం, పారిశ్రామికీకరణ అనేవి ప్రధాన అజెండాగా సాగుతున్నాయి. చెన్నై నగరాన్ని నేడు ఆసియాలోనే అతిపెద్ద వాహన తయారీ కేంద్రంగా అంటే డెట్రాయిట్ ఆఫ్ ఏషియాగా పిలుచుకుంటున్నారంటే అది ఆ రాష్ట్రం సాధించిన ఉత్పత్తి సామర్థ్యానికి నిదర్శనం. ఉత్తర భారతదేశంలో వినియోగదారుల ఖర్చు పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థ నడుస్తున్నట్లు అనిపించినా, అది కేవలం పైపైన కనిపించే మెరుగు మాత్రమే. కానీ తమిళనాడులో జరుగుతున్నది వాస్తవమైన సంపద సృష్టి. ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతూ దేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతున్నాయి.

రాజకీయ శక్తి కంటే ఆర్థిక శక్తే దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని తమిళనాడు నిరూపిస్తోంది. ఉత్తర భారత నాయకత్వం ఢిల్లీ పీఠంపై పట్టు కోసం పరితపిస్తుంటే, తమిళనాడు మాత్రం పారిశ్రామికవేత్తలకు, అంతర్జాతీయ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తూ తన జిడిపిని పరుగులు తీయిస్తోంది. ఆపిల్, ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ సంస్థలు తమ తయారీ కేంద్రాలను ఉత్తరాదిని వదిలి తమిళనాడును ఎంచుకోవడమే దీనికి ప్రధాన ఉదాహరణ. ఉత్తరాది రాష్ట్రాలు కేవలం జనాభా ప్రాతిపదికన కేంద్రం నుండి వచ్చే నిధులపై ఆధారపడుతుంటే, తమిళనాడు తన స్వయంకృషితో పన్నుల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు భారీగా తోడ్పడుతోంది. ఉత్పత్తి రంగంలో దక్షిణ భారతదేశం చూపుతున్న ఈ వేగం, వినియోగంపైనే ఆధారపడే ఉత్తరాది వైఖరి మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపిస్తోంది. భవిష్యత్తులో రాజకీయ బలం కంటే ఆర్థిక బలమే గొప్పదని, ఉత్పత్తి చేసే వాడే ప్రపంచాన్ని శాసిస్తాడని తమిళనాడు ప్రస్థానం ప్రతి ఒక్కరికీ చాటి చెబుతోంది.

తమిళనాడు సాధిస్తున్న ఈ అసాధారణ వృద్ధిలో ఆ రాష్ట్ర తీరప్రాంతం, ఓడరేవుల పాత్ర ఎంతో కీలకమైనది. ఉత్తర భారతదేశంలోని భూపరివేష్టిత రాష్ట్రాలకు సముద్ర మార్గం లేకపోవడం ఒక బలహీనత అయితే, తమిళనాడుకు ఉన్న మూడు ప్రధాన ఓడరేవులు ప్రపంచ వాణిజ్యానికి ద్వారాల్లా పనిచేస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ జనాభా ఉండటం వల్ల అక్కడ వస్తువులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది, దీనిని కేవలం ఒక వినియోగదారుల సంతగా మాత్రమే అంతర్జాతీయ సంస్థలు చూస్తున్నాయి. కానీ తమిళనాడు విషయానికి వస్తే, ఇక్కడ వస్తువులను తయారు చేసి నేరుగా విదేశాలకు పంపే వీలుండటంతో అంతర్జాతీయ సరఫరా గొలుసులో ఈ రాష్ట్రం విడదీయలేని భాగమైంది. ఉత్తరాది రాజకీయాలు తరచుగా భావోద్వేగాల చుట్టూ తిరుగుతూ ఉపాధి కల్పనను విస్మరిస్తుంటే, తమిళనాడు మాత్రం నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ యువతను ప్రపంచ స్థాయి కార్మికులుగా తీర్చిదిద్దుతోంది.

రాష్ట్రంలోని పారిశ్రామిక వైవిధ్యం కూడా దక్షిణ భారత ఆర్థిక శక్తిని మరింత పెంచుతోంది. కేవలం కార్ల తయారీకే పరిమితం కాకుండా, ఎలక్ట్రిక్ వాహనాల విప్లవంలో కూడా తమిళనాడు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తోంది. దేశంలో తయారయ్యే మొత్తం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల్లో మెజారిటీ వాటా ఒక్క తమిళనాడు నుండే వస్తుండటం గమనార్హం. ఉత్తర భారత రాష్ట్రాలు ఇంకా వ్యవసాయ ఆధారిత ఆదాయం లేదా ప్రభుత్వ రాయితీలపై ఆధారపడుతుంటే, తమిళనాడు పారిశ్రామిక క్లస్టర్ల ద్వారా సుస్థిరమైన ఆదాయ వనరులను సృష్టించుకుంది. హోసూరు నుండి కోయంబత్తూరు వరకు విస్తరించి ఉన్న పారిశ్రామిక కారిడార్ చిన్న తరహా పరిశ్రమలకు కూడా ఊపిరి పోస్తూ లక్షలాది మందికి ఉపాధిని ఇస్తోంది. ఉత్తరాది కేవలం రాజకీయ నిర్ణయాలను ప్రభావితం చేసే జనాభా బలాన్ని కలిగి ఉంటే, తమిళనాడు మాత్రం దేశ ఆర్థిక చక్రం ఆగకుండా తిప్పే ఉత్పత్తి బలాన్ని కలిగి ఉంది.

మహిళా సాధికారత, ఉపాధిలో తమిళనాడు చూపుతున్న చొరవ ఉత్తర భారతానికి ఒక పెద్ద పాఠం. దేశంలోని మొత్తం మహిళా పారిశ్రామిక కార్మికులలో దాదాపు 40 శాతం మంది ఒక్క తమిళనాడులోనే ఉన్నారనే వాస్తవం అక్కడి సామాజిక, ఆర్థిక సమతుల్యతను తెలియజేస్తుంది. ఉత్తరాదిలో సామాజిక కట్టుబాట్లు, రాజకీయ అస్థిరత వల్ల మహిళల భాగస్వామ్యం తక్కువగా ఉంటే, తమిళనాడులో ఎలక్ట్రానిక్స్ మరియు వస్త్ర పరిశ్రమలలో మహిళలే ప్రధాన శక్తిగా ఉండి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. కేవలం రాజకీయ అధికారం ఉంటే సరిపోదని, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే నిజమైన అగ్రగామిగా ఎదగగలమని తమిళనాడు నిరూపిస్తోంది. ఉత్తర భారతదేశం తన వినియోగ సంస్కృతిని మార్చుకుని ఉత్పత్తి వైపు దృష్టి సారించకపోతే, భవిష్యత్తులో దేశ ఆర్థిక భారాన్ని మోసే బాధ్యత పూర్తిగా దక్షిణ రాష్ట్రాల భుజాల పైనే పడే అవకాశం ఉంది.

దక్షిణ భారతదేశపు ఆర్థిక ఇంజిన్‌గా తమిళనాడు సాధిస్తున్న విజయం వెనుక అక్కడి స్థిరమైన పరిపాలన, పారిశ్రామిక అనుకూల విధానాలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ఉత్తర భారతదేశంలో తరచుగా మారే రాజకీయ సమీకరణాలు, ప్రభుత్వాల మార్పుల వల్ల పారిశ్రామిక విధానాల్లో అస్థిరత ఏర్పడుతుంటే, తమిళనాడులో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పారిశ్రామిక వృద్ధిని మాత్రం అడ్డుకోని ఒక నిశ్శబ్ద ఏకాభిప్రాయం కనిపిస్తుంది. ఉత్తరాది రాష్ట్రాలు కేవలం ఎన్నికల సమయంలో జనాభా బలాన్ని ప్రదర్శిస్తూ ఢిల్లీ పీఠాన్ని శాసించే రాజకీయ శక్తిగా మిగిలిపోతున్నాయి, కానీ తమిళనాడు మాత్రం తన ఆర్థిక శక్తితో ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తూ దేశ జిడిపికి ఇంధనంగా మారుతోంది. కేవలం ఆహార ధాన్యాల ఉత్పత్తి లేదా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసే ధోరణి ఉత్తరాదిలో ఎక్కువగా ఉంటే, తమిళనాడులో మాత్రం ప్రైవేటు భాగస్వామ్యంతో సరికొత్త పారిశ్రామిక నగరాలను నిర్మించడంపై దృష్టి పెట్టారు.

తమిళనాడు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం ఆ రాష్ట్ర ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. ఉత్తర భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ లేదా బీహార్ వంటి రాష్ట్రాలు తమ భారీ జనాభాకు సరిపడా ఉపాధిని కల్పించలేక పోతుంటే, తమిళనాడు మాత్రం ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ఉపాధినిచ్చే వలసల కేంద్రంగా మారింది. ఉత్తరాది ప్రజల వినియోగం వల్ల కంపెనీలకు లాభాలు వస్తుండవచ్చు, కానీ ఆ వస్తువులను తయారు చేసే ఫ్యాక్టరీలు మాత్రం తమిళనాడులోనే ఏర్పాటు కావడానికి ఇక్కడి శాంతిభద్రతలు, మెరుగైన విద్యుత్ సరఫరా ప్రధాన కారణాలు. రాజకీయ ప్రాబల్యం వల్ల ఉత్తరాదికి కేంద్ర నిధులు అధికంగా వెళ్తున్నప్పటికీ, తమిళనాడు మాత్రం తన సొంత పారిశ్రామిక పన్నుల ద్వారా ఆదాయాన్ని గడిస్తూ దేశానికే దిక్సూచిగా మారుతోంది.

మొత్తం మీద చూస్తే,ఉత్పత్తి రంగంలో తమిళనాడు సాధిస్తున్న ఈ ఘనత భారతదేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో పోటీకి సిద్ధం చేస్తోంది. ఉత్తర భారతదేశం తన రాజకీయ శక్తిని కేవలం ఓట్ల కోసం కాకుండా, పారిశ్రామిక విప్లవం వైపు మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో, కేవలం వినియోగంపై ఆధారపడిన ఉత్తరాది ఆర్థిక వ్యవస్థ, ఉత్పత్తిపై ఆధారపడిన దక్షిణాది ఆర్థిక వ్యవస్థల మధ్య అంతరం మరింత పెరిగే అవకాశం ఉంది. తమిళనాడు ప్రస్థానం మనకు నేర్పుతున్న పాఠం ఏమిటంటే, నినాదాల కంటే నిర్మాణం, రాజకీయాల కంటే ఆర్థిక పురోగతి మాత్రమే ఒక దేశాన్ని లేదా రాష్ట్రాన్ని నిజమైన అగ్రగామిగా నిలబెట్టగలవు. ప్రపంచం ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియా అని అంటున్నప్పుడు, అందులో ఎక్కువ భాగం మేడ్ ఇన్ తమిళనాడు అనే ముద్ర ఉండటం దక్షిణ భారతదేశం సాధించిన అద్భుత విజయం.

# భారత్ వైపు చూస్తున్న ప్రపంచం

- తిరుగులేని ధ్రువతారలా వెలుగుతున్న భారతావని
- భారత్ ప్రగతిని చూసి అగ్రరాజ్యాలు సైతం విస్మయం
- అంతర్జాతీయ ప్రాముఖ్యతను సరికొత్త శిఖరాలకు చేరుకున్న వైనం
- కృత్రిమ మేధస్సుపై ఉమ్మడి పరిశోధనలు చేయడానికి సర్వం సిద్ధం
- పర్యావరణ పరిరక్షణ మరియు ఇంధన రంగాల్లో గ్లోబల్ లీడర్




తేజస్విని
హైదరాబాద్

ప్రస్తుత ప్రపంచ రాజకీయ ముఖచిత్రంపై భారతదేశం ఒక తిరుగులేని ధ్రువతారలా వెలుగుతోంది. గతంలో కేవలం ఒక మార్కెట్‌గా మాత్రమే చూడబడిన మన దేశం, నేడు ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను చూపే ఒక శక్తివంతమైన కేంద్రంగా రూపాంతరం చెందింది. రక్షణ రంగం నుండి అంతరిక్ష పరిశోధనల వరకు, ఆర్థిక వృద్ధి నుండి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణల వరకు భారత్ సాధిస్తున్న ప్రగతిని చూసి అగ్రరాజ్యాలు సైతం విస్మయానికి గురవుతున్నాయి.

ప్రపంచంలోని అగ్ర దేశాల నాయకులు వరుసగా భారతదేశం వైపు క్యూ కడుతుండటం మన దేశ దౌత్య నీతికి లభించిన గొప్ప విజయం. కేవలం స్నేహపూర్వక సంబంధాల కోసమే కాకుండా, ప్రపంచ గమనాన్ని శాసించే నిర్ణయాల్లో భారత్ భాగస్వామ్యం తప్పనిసరి అని గ్రహించిన ఐరోపా, అమెరికా, దక్షిణ అమెరికా దేశాలు మనతో చేతులు కలుపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్, బ్రెజిల్, జర్మనీ వంటి దేశాధినేతల పర్యటనలు భారత్ అంతర్జాతీయ ప్రాముఖ్యతను సరికొత్త శిఖరాలకు చేరుస్తున్నాయి.

**ప్రపంచ నాయకుల భారత్ పర్యటనలు:**

**ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ పర్యటన** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఫిబ్రవరి 17 నుండి 19 వరకు భారతదేశంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది.

**రక్షణ ఒప్పందాలు**: 114 రాఫెల్ యుద్ధ విమానాల సరఫరాకు సంబంధించి అతిపెద్ద ఒప్పందంపై ఈ పర్యటనలో చర్చలు జరిగే అవకాశం ఉంది.

ఇన్నోవేషన్ ఇయర్: ప్రధాని మోదీ మరియు మాక్రాన్ కలిసి ముంబైలో భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణల సంవత్సరం 2026ను ప్రారంభించనున్నారు.

అంతరిక్ష రంగం: గగన్‌యాన్ వంటి ప్రతిష్టాత్మక ప్రయోగాల్లో సాంకేతిక సహకారంపై ఇరు దేశాలు చర్చించవచ్చు.

**బ్రెజిల్ అధ్యక్షుడు లూలా రాక – ప్రణాళికలు**

బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా ఫిబ్రవరి 18 నుండి 22 వరకు భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన గ్లోబల్ సౌత్ దేశాల గళాన్ని వినిపించడంలో కీలకం కానుంది.

**ఆర్థిక సహకారం:** ఔషధ రంగానికి సంబంధించి ఎగుమతులను పెంచేందుకు, పౌర విమానయాన రంగంలో సహకారంపై ఇరు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకోవచ్చు.

**సుస్థిర ఇంధనం:** ఇథనాల్ కూటమిని మరింత బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించే అవకాశం ఉంది.

**కృత్రిమ మేధస్సు శిఖరాగ్ర సదస్సు 2026:**

ఢిల్లీలోని భారత్ మండపంలో ఫిబ్రవరి 16 నుండి 20 వరకు జరుగుతున్న ఈ సదస్సు ప్రపంచ ఏఐ చరిత్రలో ఒక మైలురాయి.

**45 దేశాల భాగస్వామ్యం:** ఈ సదస్సుకు 45 దేశాల నుండి మంత్రులు, ప్రతినిధులు హాజరవుతున్నారు. అమెరికా, బ్రిటన్, జపాన్ వంటి దేశాలు భారత్ యొక్క డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విధానాన్ని ప్రశంసిస్తున్నాయి.

నైతిక ఏఐ: ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోకుండా, అది మానవ ప్రగతికి ఎలా తోడ్పడాలి అనే అంశంపై భారత్ ఒక గ్లోబల్ ఏఐ గైడ్‌ను ప్రతిపాదించింది.

భాషిణి సాంకేతికత: భాషా అడ్డంకులను తొలగించే భారత్ ఏఐ మోడల్ భాషిణిని తమ దేశాల్లో కూడా అమలు చేయాలని 45 దేశాలు ఆసక్తి చూపుతున్నాయి.

**గత పర్యటనలు :**ఉర్సులా వాన్ డెర్ లేయన్ (యూరోపియన్ యూనియన్) యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ జనవరి 2026లో జరిగిన 77వ గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**వ్యాపార ఒప్పందాలు:** ఈ పర్యటనలో భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. ఇది అమలైతే భారతీయ వస్తువులకు ఐరోపా మార్కెట్లలో భారీ డిమాండ్ ఏర్పడుతుంది.

టెక్నాలజీ కౌన్సిల్: సెమీకండక్టర్ల తయారీ ,కృత్రిమ మేధస్సుపై ఉమ్మడి పరిశోధనలు చేయడానికి అంగీకారం కుదిరింది.

**ఓలాఫ్ షోల్జ్ (జర్మనీ ఛాన్సలర్)** జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ జనవరి 12-13 తేదీల్లో భారత్‌లో పర్యటించారు.

**గ్రీన్ హైడ్రోజన్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా భారత్‌ను గ్రీన్ హైడ్రోజన్ కేంద్రంగా మార్చడానికి జర్మనీ భారీ పెట్టుబడులు ప్రకటించింది.

**రక్షణ సహకారం:** జర్మనీ నుంచి అధునాతన జలాంతర్గాముల తయారీ సాంకేతికతను భారత్‌కు బదిలీ చేయడంపై కీలక ముందడుగు పడింది.

**కైర్ స్టార్మర్ (బ్రిటన్ ప్రధాని) :** బ్రిటన్ ప్రధాన మంత్రి కైర్ స్టార్మర్ 2025 అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించారు.

**విజన్ 2035:** భారత్-బ్రిటన్ సంబంధాలను వచ్చే పదేళ్లలో ఎలా ముందుకు తీసుకెళ్లాలో రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు.

**విద్యా రంగం:** బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాలు (ఉదాహరణకు యూనివర్సిటీ ఆఫ్ సౌతాంప్టన్) భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి ఒప్పందాలు కుదిరాయి.

**షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ (యూఏఈ అధ్యక్షుడు) :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు జనవరి 19న భారత్‌ను సందర్శించారు.

**పెట్టుబడులు:** భారత్‌లో మౌలిక సదుపాయాల కల్పన మరియు ఫుడ్ పార్కుల ఏర్పాటు కోసం యూఏఈ సుమారు 2 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడికి ఆసక్తి చూపింది.

**ఐఐటీ అబుదాబి:** విద్యా రంగంలో భాగంగా అబుదాబిలో ఐఐటీ క్యాంపస్ ఏర్పాటును మరింత బలోపేతం చేయడంపై చర్చించారు.

ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే భారతదేశం కేవలం దౌత్యపరంగానే కాకుండా, ఆర్థిక, వైజ్ఞానిక మరియు మానవీయ కోణాల్లో ప్రపంచానికి ఒక మార్గదర్శిగా ఎదుగుతున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. ఢిల్లీలో 45 దేశాల భాగస్వామ్యంతో జరుగుతున్న కృత్రిమ మేధస్సు శిఖరాగ్ర సదస్సు మన దేశ సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతోంది. దీనికి తోడుగా ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ మరియు బ్రెజిల్ అధ్యక్షుడు లూలా వంటి ప్రపంచ నేతల వరుస పర్యటనలు భారత్ యొక్క ప్రాముఖ్యతను మరింత పెంచుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు సైతం నేడు సరికొత్త సాంకేతిక ఆవిష్కరణల కోసం మరియు రక్షణ రంగ భాగస్వామ్యం కోసం భారత్ వైపు ఎంతో ఆశగా చూస్తున్నాయి.

భారత్ ప్రపంచ నాయకత్వ దిశగా వేస్తున్న అడుగుల్లో గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రతినిధిగా వ్యవహరించడం అత్యంత కీలకమైన అంశం. ప్రపంచ జనాభాలో మెజారిటీ వాటా కలిగి ఉండి కూడా అంతర్జాతీయ నిర్ణయాల్లో వెనుకబడిన ఆఫ్రికా, లాటిన్ అమెరికా మరియు ఆసియా దేశాల సమస్యలను భారత్ ప్రపంచ వేదికలపై బలంగా వినిపిస్తోంది. గతంలో జరిగిన జీ20 సమావేశాల ద్వారా ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడంలో భారత్ పోషించిన పాత్ర మన దేశ దౌత్య నీతికి లభించిన గొప్ప విజయం. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ భారత్‌ను తమ ఆశాకిరణంగా భావిస్తున్నాయి.

రక్షణ మరియు అంతరిక్ష రంగాల్లో భారత్ సాధిస్తున్న స్వయం సమృద్ధి అగ్రరాజ్యాలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఒకప్పుడు ఆయుధాల కోసం ఇతర దేశాలపై ఆధారపడిన మనం, నేడు స్వదేశీ సాంకేతికతతో తయారు చేసిన బ్రహ్మోస్ క్షిపణులు మరియు తేజస్ యుద్ధ విమానాలను ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాము. అదేవిధంగా అంతరిక్ష పరిశోధనల్లో ఇస్రో సాధిస్తున్న విజయాలు భారత్‌ను ఈ రంగంలో రారాజుగా నిలబెట్టాయి. చంద్రయాన్ మరియు మంగళయాన్ వంటి ప్రయోగాలను అత్యంత తక్కువ ఖర్చుతో విజయవంతం చేయడం ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష వాణిజ్య మార్కెట్‌లో భారత్ తనదైన ముద్ర వేసింది.

భారతదేశం సాధించిన డిజిటల్ విప్లవం ప్రపంచ దేశాలకు ఒక సరికొత్త నమూనాను అందించింది. మన దేశం రూపొందించిన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నేడు ఫ్రాన్స్, సింగపూర్ మరియు శ్రీలంక వంటి దేశాలు అంగీకరిస్తుండటం మన సాంకేతిక పరిజ్ఞానానికి దక్కిన గౌరవం. ఇప్పుడు అదే స్ఫూర్తితో కృత్రిమ మేధస్సును కూడా సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేలా భారత్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 45 దేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొనడం భారత్ ప్రపంచానికి ఒక నమ్మకమైన మరియు స్థిరమైన భాగస్వామి అని నిరూపిస్తోంది. రానున్న విదేశీ నేతల పర్యటనలు ఈ బంధాన్ని మరింత బలోపేతం చేసి భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడం ఖాయం.

భారతదేశం గ్లోబల్ లీడర్‌గా ఎదగడంలో పర్యావరణ పరిరక్షణ మరియు ఇంధన రంగాల్లో చూపిస్తున్న చొరవ అత్యంత కీలకమైనది. వాతావరణ మార్పుల వల్ల ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కార మార్గాలను చూపడంలో భారత్ ముందువరుసలో నిలుస్తోంది. ఫ్రాన్స్‌తో కలిసి ప్రారంభించిన అంతర్జాతీయ సౌర కూటమి నేడు వందకు పైగా దేశాలను ఒకే తాటిపైకి తెచ్చింది. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచడం ద్వారా పచ్చని భవిష్యత్తు కోసం భారత్ చేస్తున్న కృషిని ఐరోపా దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి ప్రశంసిస్తున్నాయి. జర్మనీ మరియు ఫ్రాన్స్ వంటి దేశాలు భారత్‌తో కలిసి గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడం మన దేశ పర్యావరణ దౌత్యానికి దక్కిన గుర్తింపు.

ఆర్థికంగా భారత్ సాధిస్తున్న స్థిరత్వం ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలన్నీ మందగమనాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో కూడా భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా నిలవడం విశేషం. మేక్ ఇన్ ఇండియా పథకం ద్వారా తయారీ రంగంలో భారత్ ఒక అంతర్జాతీయ కేంద్రంగా మారుతోంది. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు సెమీకండక్టర్ల తయారీలో భారత్ సాధిస్తున్న ప్రగతి వల్ల చైనాపై ఆధారపడటం తగ్గించుకోవాలని చూస్తున్న దేశాలకు మన దేశం ఒక నమ్మకమైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. బ్రెజిల్ అధ్యక్షుడు లూలా పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య జరగబోయే వాణిజ్య ఒప్పందాలు ఈ ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.

మరోవైపు భారత్ యొక్క సాఫ్ట్ పవర్ అంటే సంస్కృతి మరియు సంప్రదాయాలు కూడా ప్రపంచ దేశాలను మనవైపు తిప్పుకుంటున్నాయి. యోగా, ఆయుర్వేదం మరియు మన దేశానికి ఉన్న ఆధ్యాత్మిక పునాదులు అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందాయి. దీనికి తోడు శాంతిని కాంక్షించే మన విదేశాంగ విధానం భారత్‌ను ఒక నమ్మకమైన మధ్యవర్తిగా నిలబెట్టింది. ఉక్రెయిన్ సంక్షోభం వంటి సమయాల్లో భారత్ తీసుకున్న తటస్థ వైఖరి మరియు శాంతి చర్చల కోసం ఇచ్చిన పిలుపును ప్రపంచ దేశాలు గౌరవించాయి. రష్యా మరియు పాశ్చాత్య దేశాల మధ్య ఒక వారధిలా వ్యవహరించగల సామర్థ్యం ఒక్క భారత్‌కే ఉందని నేడు అంతర్జాతీయ సమాజం భావిస్తోంది.

ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సులో 45 దేశాల ఏకాభిప్రాయం సాధించడం ద్వారా సాంకేతిక సార్వభౌమత్వాన్ని భారత్ చాటిచెప్పింది. కేవలం లాభాపేక్షతో కాకుండా మానవ సంక్షేమం కోసం సాంకేతికతను ఎలా వాడాలో భారత్ రూపొందించిన నైతిక నియమావళిని ప్రపంచం ఆమోదిస్తోంది. ఫ్రాన్స్, బ్రెజిల్ మరియు జర్మనీ వంటి దేశాధినేతల వరుస పర్యటనలు కేవలం ద్వైపాక్షిక సంబంధాలకే పరిమితం కాకుండా ప్రపంచ శాంతి మరియు సుస్థిరత కోసం భారత్ పోషించే పాత్రనుధృవీకరిస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ గమనిస్తే రానున్న దశాబ్దం భారతశతాబ్దంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు భారతదేశాన్ని ప్రపంచ వేదికపై ఒక తిరుగులేని శక్తిగా నిలబెట్టాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ మరియు బ్రెజిల్ అధ్యక్షుడు లూలా వంటి అగ్రనేతల వరుస పర్యటనలు కేవలం దౌత్యపరమైన మర్యాదలు మాత్రమే కావు, అవి నవ భారత శక్తి సామర్థ్యాలకు ప్రపంచం ఇస్తున్న గుర్తింపు. ఢిల్లీ వేదికగా 45 దేశాల భాగస్వామ్యంతో జరుగుతున్న కృత్రిమ మేధస్సు శిఖరాగ్ర సదస్సు, సాంకేతిక రంగంలో భారత్ కేవలం అనుసరించే దేశం కాదు, దిశానిర్దేశం చేసే దేశం అని స్పష్టం చేస్తోంది. నైతిక విలువలతో కూడిన సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేయడంలో భారత్ చూపుతున్న చొరవ నేడు ప్రపంచ దేశాలకు ఒక గొప్ప పాఠంగా మారింది.

భారతదేశం నేడు ఆర్థికంగా ఎదగడమే కాకుండా, ప్రపంచ శాంతిని కాంక్షించే ఒక బాధ్యతాయుతమైన దేశంగా తనదైన ముద్ర వేస్తోంది. రక్షణ, అంతరిక్షం మరియు డిజిటల్ రంగాల్లో మనం సాధించిన ప్రగతి అగ్రరాజ్యాలతో సమానంగా మనల్ని నిలబెట్టింది. వసుధైవ కుటుంబకం అనే మహోన్నత ఆశయంతో భారత్ తీసుకుంటున్న ప్రతి అడుగు ప్రపంచ ప్రగతికి కొత్త బాటలు వేస్తోంది. రానున్న రోజుల్లో జరగబోయేఈ కీలక పర్యటనలు మరియు ఒప్పం దాలు భారతదేశాన్ని ఒక అగ్రగామి దేశంగా మార్చడమే కాకుండా, ప్రపంచ సమస్యలకు పరిష్కారం చూపే గ్లోబల్ లీడర్‌గా మన దేశ స్థానాన్ని సుస్థిరం చేస్తాయి

# సర్ తర్జన భర్జనపై మమత గర్జన

పట్ట. హరిప్రసాద్
8790 84 3009



సర్ ప్రక్రియ బీజేపీకి అనుకూలంగా జరుగుతున్నట్లు పలు రాష్ట్రాలల్లో పెద్దస్థాయిలోనే ఆయా ప్రభుత్వాలు మండిపడుతున్న విషయం తెలిసిందే... ఆ కోవలోనే కాస్తంత ధైర్యం చూపుతున్న రాష్ట్రం వెస్ట్ బెంగాల్. సర్ తో ఓటర్ల కు అన్యాయం జరుగుతుందని పోరాడుతున్నారు సీఎం మమత గారు... సర్ తో కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై ఏకంగా యుద్ధ గర్జనకే సిద్ధమయ్యారు.. కొన్ని దశాబ్ధాలుగా వామపక్ష పాలనకే అంకితమైన వెస్ట్ బెంగాల్ లో మమత కొత్త చరిత్రనే సృష్టించుకుంది. వామపక్షాలు తప్ప వేరే పార్టీనే గుర్తుకు రాని బెంగాల్‌లోఅప్పటికే కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరఫున1984లో పోటీ ఇచ్చి తొలిసారి గెలిచిన మమతా బెనర్జీ.. పదిహేనేళ్ళ పాటు కాంగ్రెస్ లోనే ఉంటూ లెఫ్ట్ పార్టీల మీద పోరాటం చేశారు. అలా కొనసాగుతున్న సమయం లోనే తమ పోరాటానికి లెఫ్ట్, తామున్న కాంగ్రెస్ పార్టీ రెండూ కలిసి కొత్త స్ట్రాటజీని కొనసాగించాయి. మమతను అదుపు చేసే ప్రక్రియను ప్రారంభించాయి.. దీంతో ఇక కొత్త ప్రత్యామ్నాయం చూస్తూ తృణమూల్ కాంగ్రెస్ ని స్థాపించి తానే నేరుగా బరిలోకి దిగారు, కమ్యూనిస్టులపై గర్జించారు. సింగూరు, నందిగ్రాం వంటి భారీ ఉద్యమాలతో మమత కాళికాదేవి మాతనే అయ్యారు. ఆమె పోరాటం, రాజకీయ ప్రణాళికలు ఫలించి 2011లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా తొలిసారి అధికారం అందుకున్నారు.

ఏది ఏమైనా లెఫ్ట్ పార్టీల భావజాలం నుంచి వచ్చిన సీఎం మమత పోరాటాల కు ప్రత్యేకమే. ఆమె ఉద్యమం, ధైర్యసహసాలు ప్రామాణికమే...త్వరలో వెస్ట్ బెంగాల్ లో ఎన్నికలు జరుగనున్నాయి. ప్రస్తుతం మమత 4వ సారి కూడా సీఎం కావాలన్నదే లక్ష్యంగా ముందుకెళ్తోంది. మమతకు ధీటుగా ప్రస్తుతం అక్కడ కాంగ్రెస్ కంటే బీజేపీ కొంత బలంగా ఉంది. మమతపై బీజేపీ చేస్తున్న విమర్శలు తమను ప్రజలు నుంచి దూరం చేసేలా బలమైన విమర్శనాస్త్రాలే.. 2021లోనూ బీజేపీ భారీ ఎత్తున బెంగాల్‌లో బలం సంపాధించింది. మమతకు చివరి పాలన అంటూ నినాదించింది. టీఎంసీ నుంచి కీలక నేతల ను తమవైపు తిప్పుకున్న బీజేపీ... చివరకు మమత చేతిలో కంగు తిన్నది. మళ్లీ సీఎం అయి మమత హ్యాట్రిక్ కొట్టారు.

ఈసారి బీజేపీ.. మరింత దూకుడిగా వెళ్తోంది.. బెంగాల్ లో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా మమతపై బలమైన విమర్శలు చేస్తూ ప్రజలను ఆకట్టుకునే పనిలో పడింది. దీదీ పాలనలో దౌర్జన్యాలు, దాడులే తప్ప అభివృద్ధికి తావు లేదు. . ఉండబోదు.. ఎందుకంటే ఆమెకు అధికారమే ముఖ్యమంటూ బీజేపీ అంటోంది. దీదీ దాడులు కావాల్నా... బీజేపీ భరోసా కావాల్నా అని ప్రజలకే బీజేపీ ప్రత్యేక్షంగా నినాదాలిస్తోంది. దీనికి పైఎత్తుగా మమత కూడా కొత్త స్ట్రాటజీతో వెళ్తున్నారు. బీజేపీ ఇతర రాష్ట్రాల్లో సర్ పేరుతో చేస్తున్న ఓట్ల తొలగింపునే అస్త్రంగా మార్చుకున్నారు.. ఆయా రాష్ట్రాల్లో బీజేపీ తమ విధానాన్ని నెగ్గించుకునేందుకు అనేక విధానాలు ప్రవేశ పెడుతుందంటూ.. స్వయంగా తామే సుప్రీకోర్టు మెట్లెక్కారు మమత.. సర్ పేరుతో గందగోళం సృష్టించి లక్షల్లో ఓట్లు తొలగిస్తున్నారంటూ మమత ఆరోపించారు... తమ కేసును తామే వాధించుకునేలా లాయర్ అవతారం ఎత్తడం యావత్తు దేశాన్నే ఆకర్షించుకున్నారు...గల్లంతైన ఓట్ల విషయంలో సుప్రీంకోర్టు ఈసీకి కొన్ని ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్రానికి ఇప్పటి వరకు సీఎంగా ఉన్న మమత... స్వయంగా తామే కోర్టు మెట్లెక్కాల్సిన అంశం వెనుక అంతర్యమేంటి..? తామే ప్రభుత్వ, ప్రయివేట్ లాయర్లను పెట్టి వాదించుకోవచ్చు. కానీ అలా చేయకుండా తామే లాయర్ అవతామెత్తడం వెనుక వ్యూహం కనపడుతోంది. బీజేపీ సర్ పరిణామాలపై అనేక రాష్ట్రాల్లో వ్యతిరేకత ఉంది కానీ పోరాటం లేదు... ఇక్కడ మమత మాత్రం కాస్తంత ముందుకెళ్లారు... కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ కూటమి సర్కార్లు ఉన్నా... అక్కడ ప్రతిపక్షం కూడా బీజేపీకే పరోక్ష మద్దతుగా నిలుస్తుండటంతో సర్ పై పోరాటాలు సరిగా కనిపంచడంలేదు.. బెంగాల్ లో మాత్రం తీవ్రంగానే తీసుకున్నారు... ఇదంతా సర్ పేరుతో జరుగుతున్న అతిపెద్ద దారుణాలను ప్రజలకు చెప్పాలన్నదే ధ్యేయం. బెంగాల్ రక్షణకు, బీజేపీతో పోరాడుతున్న తీరు న్యాయమైన దారిలోనే ఉన్నాయని చాటి చెప్పడానికే స్వయంగా సుప్రీమ్ కోర్టుకు వెళ్లారనేది ఒక మాట. ఈ విషయంలో మమత కొంత విజయం దిశ గానే ఉన్నట్లు కనబడుతోంది. బీజేపీ సర్ ను వ్యతికేకిస్తున్న రాష్ట్రాల్లో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి ధైర్యసహాసాలు చేయలేదు... మమత ఇన్నిసార్లు సీఎంగా ఉండి కూడా ముందు వరుసలో వెళ్లకపోతే దేశానికి జరిగిన ముప్పులో ఆమె ముఖ్యపాత్రగానే ఉంటుంది..

మరో పక్క బీజేపీకి పైఎత్తుగా కొత్త స్ట్రాటజీతో భయపెట్టినట్లే... బీజేపీ బలమైన విమర్శలకు మమత కోర్టుమెట్లక్కెడంమే ధీటైన జవాబు.లాయర్ గా ముఖ్యమంత్రే వెళ్లి వాదించుకున్నారనే అంశం జనాల్లోనూ బలంగా వెళ్లిపోయింది. మమతకు ఇదే జరగాలని ఉందేమో.. ఓట్లు పోతున్న జనం నుంచి బీజేపీపైకి వ్యతిరేకమవ్వాలనేది అతిపెద్ద ఎత్తుగడనే. కానీ మంచి ఫలితమే కనబడుతోంది.మరోసారి తనను తాను నిరూపించుకోవడానికి అవకాశాన్ని సరికొత్తగా మలుచుకున్నారు. మరో వైపు బెంగాల్ లో బీజేపీ బలమైన విమర్శలకు బీజేపీ చేస్తున్న విధానాలే తమకు శత్రవుగా మారుతున్నాయి. సర్ ప్రక్రియపై ఆయా రాష్ట్రాలనుగుణంగా బీజేపీ సమాధానమిస్తోంది. బెంగాల్ లోనే కాదు.. ఇతర రాష్ట్రాల్లో బీజేపీ విధానాలపై యావత్తు ప్రజానీకం అసంతృప్తిగానే ఉన్నారు. 4వసారి సీఎం కావడానికి సర్ ప్రక్రియపై పోరాటంతో మమత మరింత ఇమేజీని సంపాధించుకున్నారు. తాజా పరిస్థితుల దృష్ట్యా మమతకు బీజేపీ ఎలా ఎదుర్కొంటుందో, బెంగాల్ లో తదుపరి జరిగే పరిణామాలేంటో, ప్రజలు ఎవరిని విశ్వసిస్తారో బెంగాల్ ఎన్నికల వరకు చూడాల్సిందే..

# మాతృభాష-మన అస్తిత్వానికి మూల స్వరం




ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఆచరిస్తుంది. ఇది కేవలం ఒక ఆచరణాత్మక దినోత్సవం కాదు; మన అస్థిత్వాన్ని, సంస్కృతిని, భావజాలాన్ని గుర్తు చేసే ఆత్మపరిశీలన దినం. భాష అనేది మన ఆలోచనలకు రూపం ఇచ్చే సాధనం మాత్రమే కాదుమన వ్యక్తిత్వానికి పునాది.ప్రపంచవ్యాప్తంగా వేలాది భాషలు మాట్లాడబడుతున్నప్పటికీ, వాటిలో అనేక భాషలు అంతరించిపోతున్నాయి. ఒక భాష కనుమరుగైతే, ఆ భాషలోని కథలు, సంప్రదాయాలు, జ్ఞానం, సంస్కృతి కూడా క్రమంగా మాయమవుతాయి. కాబట్టి మాతృభాషను కాపాడుకోవడం అనేది కేవలం భావోద్వేగానికి సంబంధించిన విషయం కాదు; అది సంస్కృతిని, చరిత్రను, మనుగడను కాపాడే బాధ్యత.

ఈ దినోత్సవానికి ప్రత్యేకమైన చరిత్ర ఉంది. 1952లో ధాకాలో విద్యార్థులు తమ భాషకు గుర్తింపు కోరుతూ చేసిన త్యాగం ప్రపంచాన్ని కదిలించింది. భాష కోసం ప్రాణత్యాగం చేసిన ఆ యువకుల స్ఫూర్తి మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుందిభాషా హక్కులు మానవ హక్కులే.విద్యలో మాతృభాష ప్రాధాన్యత అపారమైనది. పిల్లలు తమ మాతృభాషలో నేర్చుకున్నప్పుడు వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. విదేశీ భాషలు నేర్చుకోవడం అవసరమే అయినా, మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వడం మరింత అవసరం. బలమైన పునాది ఉన్నప్పుడు మాత్రమే ఇతర భాషలపై పట్టు సాధ్యం. ఈ రోజుల్లో ప్రపంచీకరణ వేగంగా జరుగుతోంది. ఆంగ్లం వంటి అంతర్జాతీయ భాషల ప్రాముఖ్యత పెరుగుతోంది. అయితే ఈ ప్రవాహంలో మన మాతృభాషను మరచిపోవడం ప్రమాదకరం. ఇంట్లో, పాఠశాలలో, సామాజిక వేదికలలో మాతృభాషకు స్థానం కల్పించాలి. సాహిత్యం చదవడం, రచనలు చేయడం, పిల్లలకు కథలు చెప్పడం వంటి చిన్నచిన్న ప్రయత్నాలే భాషను జీవంగా ఉంచుతాయి.మాతృభాష అనేది మన హృదయానికి దగ్గరైన స్వరం. మన మొదటి మాట, మొదటి భావోద్వేగం, మొదటి పాఠం . ఆ బంధాన్ని నిలబెట్టుకోవడం మన ప్రతి ఒక్కరి బాధ్యత.

ఈ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, భాషల వైవిధ్యాన్ని గౌరవిద్దాం. మన మాతృభాషను ప్రేమిద్దాం, ఉపయోగిద్దాం, భవిష్యత్ తరాలకు అందిద్దాం. భాషను కాపాడటం అంటే మన స్వరూపాన్ని కాపాడటమే.ఫిబ్రవరి 21 మనకు గుర్తుచేసేది ఒకే సందేశం భాష బతికితేనే సంస్కృతి బతుకుతుంది; సంస్కృతి బతికితేనే మనుగడ బలపడుతుంది.

--తిప్పర్తి శ్రీనివాస్, 9948439565

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ రెండు వేల కోట్లు సమీకరణం




హైదరాబాద్‌లో ఫిబ్రవరి 16, 2026న ప్రకటించిన ప్రకారం, దేశంలోని ప్రముఖ గృహేతర ఆర్థిక సంస్థ అయిన ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ. రెండు వేల కోట్లు సమీకరించేందుకు భద్రత కలిగిన తిరిగి చెల్లించదగిన రుణ పత్రాలను ప్రజలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇందులో రూ. ఐదు వందల కోట్ల ప్రాథమిక పరిమాణంతో పాటు అదనంగా వెయ్యి ఐదు వందల కోట్ల వరకు అధిక చందాలను స్వీకరించే అవకాశం ఉంది. ఈ రుణ పత్రాలపై సంవత్సరానికి గరిష్టంగా తొమ్మిది శాతం వరకు లాభం లభించనుండగా, రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు, ఐదు సంవత్సరాల కాలపరిమితులతో పాటు నెలసరి, వార్షిక లేదా గడువు ముగింపు సమయంలో వడ్డీ పొందే విధానాలను పెట్టుబడిదారులు ఎంచుకోవచ్చు. సంస్థ ఆర్థిక బాధ్యతలను సమయానికి నిర్వహించే సామర్థ్యంపై ఉన్నత స్థాయి భద్రత రేటింగ్‌లు లభించాయి. సేకరించిన నిధులను వ్యాపార విస్తరణ మరియు మూలధన బలోపేతానికి వినియోగించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు మరియు నిర్వహణాధికారి నిర్మల్ జైన్ తెలిపారు. 2025 డిసెంబర్ 31 నాటికి సంస్థ సమీకృత రుణ సంపద రూ. 98,336 కోట్లుగా ఉండగా, స్థూల అపరాధ రుణాలు 1.60 శాతం, నికర అపరాధ రుణాలు 0.75 శాతంగా నమోదు అయ్యాయి. దేశవ్యాప్తంగా వేలాది శాఖలు, వేలాది ఉద్యోగులతో సంస్థ విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రజల నుంచి లభించిన నమ్మకాన్ని కొనసాగిస్తూ ఈ నిధుల సమీకరణ కార్యక్రమాన్ని చేపట్టింది.

## గోవాలో ఉత్కంఠభరిత వీధి రేసుల సంబరం



ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ నాలుగో విడత పోటీలు గోవాలో ఘనంగా నిర్వహించబడుతూ నగరాన్ని ఉత్సాహభరిత వాహన క్రీడా వేదికగా మార్చాయి. భారీగా తరలివచ్చిన ప్రేక్షకులు, స్థానికుల పెరుగుతున్న ఆదరణ, ఉల్లాసభరిత పోటీ వాతావరణం దేశంలో వాహన క్రీడల ప్రాచుర్యం వేగంగా పెరుగుతున్నదని మరోసారి నిరూపించాయి. ఈ విడతలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన పోటీలో రౌల్ హైమన్ మరియు ఫాబియెన్ వోల్వెండ్లు గోవా ఏసెస్ జెఏ రేసింగ్ జట్టును సమిష్టి సమయమైన 42:11.779తో విజయతీరాలకు చేర్చారు. ఈ సందర్భంగా నాగ చైతన్య ఆధ్వర్యంలోని హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ యజమాని నాగ చైతన్య మాట్లాడుతూ దేశంలో ఇంకా అభివృద్ధి దశలో ఉన్న ఈ క్రీడకు లభిస్తున్న ఆదరణ ఆనందదాయకమని, నగరంలో ఇలాంటి వీధి పోటీలు నిర్వహించడం వెనుక ఉన్న కృషిని అభినందిస్తున్నానని తెలిపారు. యువతకు తమ కలలను సాకారం చేసుకునే వేదికలను అందించడం క్రీడల అసలు ఉద్దేశమని, సహనం మరియు నిరంతర మద్దతుతో ఈ క్రీడ దేశంలో విశేష స్థాయికి ఎదగగలదని ఆశాభావం వ్యక్తం చేస్తూ పోటీలో పాల్గొన్న యువ క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్ లో కార్తిక్ సంగీత సందడి



హైదరాబాద్ నగరం హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా యారి జామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు కార్తిక్ తన శక్తివంతమైన ప్రత్యక్ష గానంతో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు. ట్రైబ్‌వైబ్ ఎంటర్టైన్‌మెంట్ రూపకల్పన చేసి నిర్వహించిన ఈ సంగీత యాత్రలో భాగంగా నగరానికి వచ్చిన కార్తిక్, మహాగణపతిం, కన్నుల బాసలు, ముత్యాల ధారిణి, నా హృదయంలో, అరరే అరరే వంటి ప్రాచుర్యం పొందిన గీతాలను ఆలపించి వేలాది అభిమానులను ఉత్సాహభరిత వాతావరణంలో ముంచెత్తారు. సంగీతం మరియు స్నేహం భావాలను కలిపే యారి జామ్ కార్యక్రమం దేశవ్యాప్తంగా విస్తరిస్తోందని డియాజియో ఇండియా ప్రతినిధులు తెలిపారు. అన్ని తరాల ప్రేక్షకులు ఒక్కచోట చేరి సంగీతానుభూతిని పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. హైదరాబాద్ అనంతరం ఈ సంగీత యాత్ర దక్షిణ భారతంలోని మరిన్ని నగరాలకు చేరుకొని స్నేహం, భావోద్వేగం మరియు మధుర స్వరాల శక్తిని మరింత విస్తరించనుంది.

## జీప్ ఇండియా మెరిడియన్ ట్రాక్ సంచిక ఆవిష్కరణ



పుణేలో ఫిబ్రవరి 16, 2026న జీప్ ఇండియా సంస్థ తమ ఏడు సీట్ల ప్రీమియం క్రీడా ప్రయోజన వాహన శ్రేణిలో మెరిడియన్ ట్రాక్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించింది. పరిమిత కాలానికి అందుబాటులో ఉండే ఈ కొత్త నమూనా, మెరుగైన సౌకర్యం మరియు ఆకర్షణీయ రూపకల్పనతో వినియోగదారులకు మరింత సౌఖ్యానుభూతిని అందించేందుకు రూపొందించబడింది. ముఖ్యంగా రెండో వరుస సీట్లను 140 మిల్లీమీటర్లు ముందుకు జరిపే సౌకర్యం కల్పించడం ద్వారా వెనుక వరుసలోకి సులభ ప్రవేశం మరియు విస్తృత స్థలాన్ని అందించి దీర్ఘ ప్రయాణాల్లో అధిక సౌకర్యాన్ని కలిగిస్తుంది. బాహ్య రూపంలో ప్రత్యేక గుర్తు చిహ్నాలు, నలుపు మెరుగు అలంకరణలు, అష్టాదశ అంగుళాల అల్లాయ్ చక్రాలు వాహనానికి ధైర్యవంతమైన శైలి ప్రసాదిస్తాయి. అంతర్గత భాగంలో ద్వివర్ణ అలంకరణ, మెత్తని తోలు కవరింగ్, శ్రద్ధతో కుట్టిన సీట్లు, ఉన్నత శ్రేణి శబ్ద వ్యవస్థ, విశాల అద్దపు పైకప్పు, ఆధునిక భద్రతా సదుపాయాలు వంటి అనేక సౌకర్యాలు సమకూర్చబడ్డాయి.

## తుఫానీ రేస్: హనుమాన్‌కైండ్ ప్రదర్శన



భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ సందర్భంలో, తమ్స్ అప్ బ్రాండ్ తన సొంత గీతం "టేస్ట్ ద థండర్"ను స్టేడియంలో ప్రదర్శించి విపరీతమైన ఉత్సాహాన్ని సృష్టించింది. ప్రముఖ హిప్-హాప్ కళాకారుడు హనుమాన్‌కైండ్ స్టేజ్ పైకి ఎక్కి, తన స్వంత శైలిలో ర్యాప్ పాటలతో మరియు విశాల్ దాద్లానీ గాత్రంతో గీతాన్ని ప్రదర్శించి, ప్రేక్షకులను ఉల్లాసభరితంగా మార్చాడు. స్టేడియంలో ప్రత్యేక లైటింగ్, పొగ, ఎయిరియల్ కరియోగ్రఫీ వలె ప్రదర్శనను మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దాయి. కింగ్స్ యునైటెడ్ ఇండియా నడిపిన ఫైనల్ సీక్వెన్స్ తో గీత ప్రదర్శన తుఫానీ ఉత్సాహంతో ముగిసింది. ఈ కార్యక్రమం క్రీడా మరియు సంగీత సంస్కృతిని కలిపి, యువత సాంస్కృతిక సందర్భాలలో తుమ్స్ అప్ బ్రాండ్ పాత్రను మరింత ప్రబలంగా చూపించింది, ప్రేక్షకులకు ఒక తుఫానీ అనుభవాన్ని అందించింది.

## బ్యాంకింగ్ స్టాక్స్ రాణించిన సూచీలు



ముంబయి స్టాక్ మార్కెట్ ఈ రోజు భారీ లాభాలతో ముగిశింది. రెండు రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు తిరిగి పుంజుకుని లాభాల బాట పట్టాయి. ఉదయం 82,480.40 పాయింట్ల వద్ద నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ చివరికి 83,277.15 పాయింట్ల వద్ద 650 పాయింట్ల లాభంతో ముగియగా, నిఫ్టీ 25,682.75 వద్ద 211.65 పాయింట్ల లాభంతో స్థిరపడింది. రూపాయి విలువ 90.66 డాలర్ల వద్ద కొనసాగింది. సెన్సెక్స్ 30 లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఐటీసీ షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీల పై మద్దతుగా నిలిచాయి. వ్యాపారవేత్తలు, నిధి నిర్వాహకులు ఈ రంగంలోకి తిరిగి ఆకర్షితులయ్యారు.

ఇటీవల టెక్నాలజీ, ఆటోమొబైల్, ఫైనాన్స్ రంగ షేర్లలో కొంత నష్టం నమోదు అయింది.

మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్ షేర్లు నష్టపోయాయి. ఈ తరహా మార్పులు మార్కెట్ వోలాటిలిటీని సూచిస్తున్నాయి. అంతర్జాతీయంగా, బ్రెంట్ క్రూడ్ 67.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 5033 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితుల ప్రభావం దేశీయ సూచీలపై కూడా చూపిస్తుంది. ముంబయి స్టాక్ మార్కెట్‌లో బ్యాంకింగ్ స్టాక్స్ ప్రధానంగా లాభపడ్డ కారణంగా పెట్టుబడిదారుల ఆత్మవిశ్వాసం పెరిగింది.

నష్టాల తర్వాత కోలుకున్న సూచీలు స్థిరమైన వృద్ధిని చూపించడం ద్వారా మార్కెట్‌లో పునరుద్ధరణ భావన ఏర్పడింది. ముఖ్యంగా, పెద్ద బ్యాంకులు మరియు పావర్లైన్ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు మరింత విశ్వసనీయతను మార్కెట్‌కు అందించాయి.

నిఫ్టీ సూచీ లాభాల దిశలో కొనసాగడం ద్వారా మధ్యస్థాయి మరియు చిన్న పెట్టుబడిదారులు కూడా తమ పెట్టుబడులను పెంచే అవకాశాలను పొందారు. ఇది స్టాక్ మార్కెట్‌లో వినియోగదారుల నిధుల ప్రవాహాన్ని ప్రేరేపించడం వల్ల, మరింత ట్రేడింగ్ కార్యకలాపాలను సృష్టించింది. మారక రేటు స్థిరత్వం కూడా డాలరు--రూపాయి మార్పిడి ధోరణిని నియంత్రించింది.

ఇటర రంగాలలో కనిపించిన నష్టాలు, ముఖ్యంగా ఆటోమొబైల్ మరియు టెక్ షేర్లలో, పెట్టుబడిదారులకు జాగ్రత్తగా వ్యూహాలు రూపొందించుకునే అవసరాన్ని సూచిస్తున్నాయి. కొంత మోషన్-సెన్సిటివ్ విపణిలో చిన్న మార్పులు కూడా సూచీలపై ప్రభావం చూపించగలవు. దీంతో మార్కెట్‌ను సమీక్షించే నిపుణులు, పెట్టుబడిదారులు రోజువారీ ట్రెండ్‌లపై గణనీయంగా దృష్టి సారించాల్సి వస్తుంది.

అంతర్జాతీయ ఆర్థిక పరిస్తితులు కూడా దేశీయ మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. బ్రెంట్ క్రూడ్ ధరలు, బంగారం ధరలు వంటి గ్లోబల్ ఇన్వెస్టింగ్ సూచికలు, ఆర్థిక పరిస్థితులు, జియోపొలిటికల్ పరిణామాలు స్టాక్ మార్కెట్‌లో వోలాటిలిటీని పెంచే అంశాలుగా నిలుస్తున్నాయి. ఈ పరిస్థితులు పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలకు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడానికి కీలకంగా మారాయి.

## హైదరాబాద్‌లో సనోఫి కేంద్ర విస్తరణ




సనోఫి తన హైదరాబాద్ గ్లోబల్ సామర్థ్య కేంద్రాన్ని విస్తరించి, హైటెక్ సిటీలో ఉన్న ప్రాంగణంలో సుమారు 2.7 లక్షల చదరపు మీటర్ల ఆధునిక కార్యాలయ స్థలాన్ని జోడించింది.

ఈ విస్తరణతో ఉద్యోగుల సంఖ్యను సుమారు 2,600 నుంచి 4,500 మందికి పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024లో ప్రారంభమైన ఈ కేంద్రం పరిశోధనాభివృద్ధి, కృత్రిమ మేధ, డిజిటల్ ఆవిష్కరణ, దత్తాంశ విశ్లేషణ, వైద్య వ్యవహారాలు, వాణిజ్య సామర్థ్యాలు మరియు సంస్థాగత సేవల వరకు విస్తరించిన నైపుణ్యాలతో గ్లోబల్ స్థాయి కార్యకలాపాలను నిర్వహిస్తోంది.

ఈ విస్తరణ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అభివృద్ధిని రాష్ట్రం జీవిత శాస్త్ర రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న సంకేతంగా అభివర్ణించారు. హైదరాబాద్ ఉత్పత్తి కేంద్రం నుంచి ఆవిష్కరణ మరియు డిజిటల్ శక్తిగా మారుతున్నదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

బహుళ కోట్ల పెట్టుబడితో చేపట్టిన ఈ విస్తరణ భారతదేశంలోని ప్రతిభావంతులైన మానవ వనరులను వినియోగిస్తూ ఔషధ పరిశోధన, తయారీ, సరఫరా మరియు అందుబాటు ప్రక్రియలకు మద్దతు ఇస్తుంది. సంస్థ గ్లోబల్ సామర్థ్య కేంద్రాలు ప్రపంచవ్యాప్తంగా వ్యూహాత్మక కేంద్రములుగా పనిచేస్తూ సమగ్ర సంస్థ పరిష్కారాలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రం పర్యావరణ హిత రూపకల్పనతో, సమానత్వం మరియు వైవిధ్యాన్ని ప్రోత్సహించే విధంగా రూపొందించబడింది.

భారతదేశంలో దాదాపు ఏడు దశాబ్దాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సనోఫి, టీకాలు నుంచి చికిత్స, రోగి మద్దతు కార్యక్రమాల వరకు ఆరోగ్య రంగంలో విస్తృత సేవలను అందిస్తోంది. గోవాలోని తయారీ కేంద్రం ద్వారా దేశీయ అవసరాలతో పాటు 60కు పైగా దేశాలకు ఉత్పత్తులు సరఫరా చేస్తోంది.

హైదరాబాద్ గ్లోబల్ కేంద్రం విస్తరణతో రాష్ట్రంలో ఉన్న జీవవైద్య పరిసర వ్యవస్థకు మరింత బలాన్ని అందిస్తూ, ఉన్నత నైపుణ్య ఉద్యోగావకాశాలను సృష్టించనుంది.

## ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నాయకత్వ మార్పులు

భారతీయం గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసి) ప్రధానంగా సుస్థిర నిర్మాణ విధానాలను ప్రోత్సహించే సంస్థ, ఆగస్టు 1, 2026 నుంచి నాయకత్వంలో కీలక మార్పులు ప్రకటించింది. సిఎస్ఆర్ ఎస్టేట్స్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. శేఖర్ రెడ్డి కొత్త నేషనల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు.

అదే సమయంలో, సెంట్-గోబైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్లాస్ వ్యాపార మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. ఆర్. ఉన్నికృష్ణన్ కొత్త నేషనల్ వైస్-చైర్మన్‌గా నియమితులై, ఐజీబీసి యొక్క దిశనిర్దేశకంగా సేవలందిస్తారు.

2001 లో స్థాపించబడిన ఐజీబీసి, సుస్థిర మరియు వనరుల సమర్థమైన భవనాలకు భారతదేశంలో ప్రధాన ధృవీకరణ సంస్థగా ఎదుగింది. ప్రస్తుతానికి 18,850కి పైగా నమోదైన ప్రాజెక్టులు ఉన్నాయి, వీటిలో 15.52 బిలియన్ చదరపు అడుగుల సుస్థిర భవన స్థలాలు ఉన్నాయి.

ఐజీబీసి 33 రకముల గ్రీన్ మరియు నెట్ జీరో రేటింగ్ వ్యవస్థలను రూపొందించి, వివిధ రకముల ప్రాజెక్టులకు అనుగుణంగా గ్లోబల్ ప్రమాణాలకు సరిపోయే మార్గదర్శకాలను అందిస్తోంది. ఈ కౌన్సిల్ ప్రపంచ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌తో భాగస్వామ్యంగా, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ పద్ధతులను కొనసాగిస్తుంది.

నూతన చైర్మన్ శ్రీ సి. శేఖర్ రెడ్డి, సుస్థిర నగర అభివృద్ధిలో నిపుణుడు, ఐజీబీసి స్థాపన నుండి పాల్గొన్నవాడు, సుస్థిర భవనాల రిట్రోఫిట్స్, ఎం ఎస్ ఎంఇలుకి సులభ ధృవీకరణలు, కృత్రిమ మేధ ఆధారిత సాధనాలు మరియు ఆరోగ్య, సంక్షేమాన్ని మరింత మెరుగుపరచడం వంటి అంశాలపై దృష్టి పెట్టారు.

ఆయన లక్ష్యం భారతదేశంలో తక్కువ కార్బన్, వనరులు సమర్థవంతంగా వినియోగించే నిర్మాణ పద్ధతులను వేగవంతం చేయడం.

వైస్-చైర్మన్ శ్రీ ఎ. ఆర్. ఉన్నికృష్ణన్ సుస్థిర మరియు అధిక ప్రదర్శన సామర్థ్య భవన పదార్థాల ద్వారా పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తారు. నిర్మాణ రంగంలో శృంగారపరమైన, వ్యూహాత్మక మార్పులను తీసుకురావడంలో ఐజీబీసి ఒక ప్రధాన వేదికగా ఉంటుంది.

ఇప్పటికే ఐజీబీసి సుస్థిర నిర్మాణాలను,



పరిశ్రమలో అవగాహన, సామర్థ్య పెంపుదలను ప్రోత్సహిస్తూ, భారతదేశం నెట్ జీరో లక్ష్యాలను చేరుకునే దిశగా కీలకంగా పని చేస్తోంది.

## తీర్పు కేంద్రిత కృత్రిమ మేధ వేదిక ప్రారంభం




ఇంటెలెక్ట్ డిజైన్ అరీనా లిమిటెడ్. రూపొందించిన "పర్పుల్ ఫ్యాబ్రిక్" అనే తీర్పు-కేంద్రిత కృత్రిమ మేధ వేదికను సంస్థ నెలకు ₹99,500 చందా విధానంలో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది పెద్ద మొత్తంలో ముందస్తు మౌలిక వసతుల ఖర్చులు లేకుండానే యాభై మంది వరకు వినియోగదారులు ఉపయోగించగల సమగ్ర వ్యాపార ప్రభావ మేధ వేదికగా రూపుదిద్దుకుంది. ప్రయోగాత్మక వినియోగం దాటి, నమ్మదగిన మరియు ప్రమాణీకృత వ్యవస్థగా సంస్థాగత స్థాయిలో మేధను వినియోగించేందుకు ఇది దోహదం చేస్తుందని సంస్థ తెలిపింది.

ఈ వేదిక 2016 నుంచి భారతదేశంలోనే పరిశోధన ద్వారా రూపకల్పన చేయబడింది. వేగం లేదా మాటల ప్రవాహం కంటే నమ్మకత్వం, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం ముఖ్యమనే సిద్ధాంతంపై ఇది నిర్మించబడింది. ఆర్థిక, ఆరోగ్య, పరిపాలన వంటి పరిణామాత్మక ప్రభావం ఉన్న రంగాలలో పారదర్శకత, పరిశీలనీయత, నియంత్రణకు అనుగుణత వంటి అంశాలను నిర్మాణ స్థాయిలోనే కలిపి రూపొందించబడింది. అందువల్ల ఇది సహాయక సాధనం నుంచి బాధ్యతగల మౌలిక వేదికగా మార్పును సూచిస్తుంది.

తక్కువ నెలవారీ చందాతో అందుబాటులోకి రావడం ద్వారా మధ్యతరహా మరియు పెద్ద సంస్థలు భారీ పెట్టుబడులు లేకుండానే సమగ్ర మేధ వ్యవస్థను అమలు చేయగలవు. అంతర్గత జ్ఞానాన్ని పరిరక్షించే స్వంత జ్ఞాన తోట నిర్మాణం, హక్కుల నియంత్రణ, నిర్ణయాల లిఖిత ఆధారాలు వంటి లక్షణాలు ఇందులో భాగంగా ఉన్నాయి. సంస్థలు తమ ప్రస్తుత వ్యవస్థలతో అనుసంధానం చేసుకుని, విభాగాల వారీగా నియంత్రిత మేధ వినియోగాన్ని విస్తరించవచ్చు.

ఈ వేదికకు అంతర్జాతీయ ప్రమాణపత్రాలు మరియు భద్రతా ప్రమాణాలు మద్దతు ఇస్తున్నాయి.

అదనంగా, ప్రత్యేక శిక్షణ కేంద్రం ద్వారా నాయకులు, సాంకేతిక నిపుణులు మరియు విధాన రూపకర్తలకు నిర్మాణాత్మక శిక్షణ అందించబడుతుంది. నూతన ఢిల్లీ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ ప్రకటన చేయబడింది; అనంతరం కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ నిర్వహించే శిఖరాగ్ర సదస్సులో సంస్థ పాల్గొననుంది.

## భారత రీటైల్ మార్కెట్ 2035లో రెట్టింపు అవుతుంది

భారత రీటైల్ పరిశ్రమ రాబోయే పదేళ్లలో సుమారు ₹210--215 ట్రిలియన్‌కు చేరుతుందని తాజా నివేదికలో పేర్కొనబడింది. 2025లో సుమారు ₹90--95 ట్రిలియన్ స్థాయిలో ఉండే రీటైల్ మార్కెట్, ప్రైవేట్ వినియోగం, ఆర్థిక వృద్ధి మరియు ఆధునిక సాంకేతికతల ప్రభావంతో వేగంగా విస్తరిస్తుంది. వినియోగదారుల ఎంపికలు పెరుగుతున్న సంక్లిష్టమై, వ్యక్తిగత అవసరాలు, సౌకర్యం మరియు భిన్నతను ఎక్కువగా కోరుతున్నాయి, దీనివల్ల రీటైలర్లకు వ్యూహాత్మక మార్పులు చేయాల్సి వస్తోంది.

కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంలో మార్గదర్శకంగా మారుతూ, కొనుగోలు విధానాలను, షాపింగ్ అనుభవాలను, డిజిటల్ లావాదేవీలను ప్రేరేపిస్తోంది. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగం 2016 స్థాయికి తగ్గించి మూడు రెట్లు పెరిగినందున,

ఏఐ ఆధారిత వాణిజ్య విధానాలు త్వరితగతిన విస్తరించనున్నాయి. ఏఐ, రీటైల్ ఫంక్షన్లలో వేగం, నాణ్యత మరియు వ్యయ పరిమాణాలను మెరుగుపరుస్తూ 40--60% సామర్థ్యాన్ని అందించగలదు, ఇది ఎక్కడికొచ్చిన చిన్న ఉపయోగం 10--15% మాత్రమే అందించగలదని నివేదిక సూచిస్తోంది.

రిపోర్ట్‌లో రీటైలర్లు తమ వ్యూహాలను మార్చి, లక్ష్య వినియోగదారుల గుంపులను స్పష్టంగా గుర్తించి, కొరకు వ్యూహాత్మక మార్పులు చేయాలి అని సూచిస్తోంది. మార్కెటింగ్, షాపింగ్ అనుభవాలు, కొనుగోలు పథకాలను మళ్లీ రూపకల్పన చేసి, ఏఐని పూర్తి షాపర్ జర్నీలో సమగ్రంగా ప్రవేశపెట్టడం కీలకమని వివరించబడింది.




విభాగాల వారీ వ్యూహాత్మక మార్పులు, టాలెంట్ మరియు ఆపరేటింగ్ మోడల్ పునర్నిర్మాణం ద్వారా మాత్రమే రీటైలర్లు పెద్ద విలువ సృష్టించగలరు.

## హైదరాబాద్‌లో టచ్-ఎ-లైఫ్ ఆరోగ్య సదస్సు 2026



హైదరాబాద్‌లో టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ఆచరించిన టీఏల్‌హెల్త్‌ఫెస్ట్ 2026 సదస్సు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా గ్లోబల్ ఆరోగ్య వ్యవస్థలను సమగ్రముగా అభివృద్ధి చేసే లక్ష్యంతో నిర్వహించబడింది. ఈ సదస్సులో పాలిసీ మేకర్స్, వైద్యులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు మరియు సామాజిక సేవల నాయకులు పాల్గొని ఆరోగ్య రంగంలో కొత్త పరిష్కారాలు, సమాన అవకాశాలు సృష్టించడానికి చర్చించారు.

సదస్సులో ప్రధానంగా టిఎఎల్ హాస్పిటల్స్ ద్వారా అవసరమున్న ప్రజలకు ఉచిత శస్త్రచికిత్సలు మరియు సేవల అందుబాటును విస్తరించడం, అలాగే టిఎఎల్ మెడోరా అనే ప్రపంచ వైద్యుల కనెక్టివిటీ వేదిక ప్రారంభించడం వంటి కార్యక్రమాలు జరగాయి. సాంకేతికతను వినియోగించి, అందుబాటులోని వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాలు వరకు తీసుకువెళ్లడం ముఖ్య ఉద్దేశ్యంగా ఉంది.

ముఖ్య సదస్సు ఉపన్యాసాలలో డేటా భద్రత, జీవిత భవిష్యత్తు, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ పరిశోధన, క్వాంటం మరియు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వాడకం వంటి అంశాలపై దృష్టి పెట్టబడింది.

పానెల్ చర్చల్లో వృద్ధాప్య సంరక్షణ, మానసిక ఆరోగ్యం, సామాజిక మార్పు లీడర్లు, మరియు భారతదేశంలో వైద్య పర్యాటకం వంటి అంశాలు సమగ్రముగా చర్చించబడ్డాయి.

సదస్సు ముగింపు భాగంలో తెలంగాణ ప్రభుత్వం, కర్ణాటక ప్రభుత్వం అధికారులు పాల్గొని సాంకేతికత మరియు నూతన ఆవిష్కరణల ద్వారా సమాన ఆరోగ్య అవకాశాలను కల్పించడంలో ప్రాధాన్యతను పంచుకున్నారు. సదస్సు భవిష్యత్తులో ఆరోగ్య పరిపాటిని మెరుగుపరచడంలో, కొత్త పరిశోధనలు, సమన్వయాలు మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలను ప్రేరేపించగల వేదికగా కొనసాగుతుంది.

సదస్సు అంతటా పాల్గొనేవారు ప్రభుత్వ, అనారోగ్య సంస్థలు, వైద్య పరిశ్రమ, స్టార్టప్‌లు, సామాజిక సేవల సంస్థలతో కలిసి ఆలోచనలు, అనుభవాలు, సాంకేతిక పరిష్కారాలను పంచుకున్నారు.

## ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ మూడో త్రైమాసికంలో ఆదాయ వృద్ధి



ప్రముఖ పారిశ్రామిక మరియు వాణిజ్య శీతలీకరణ పరిష్కారాల సంస్థ ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ 2026 ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తూ స్థిరమైన ఆదాయ వృద్ధిని నమోదు చేసినట్లు వెల్లడించింది. డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో సమగ్ర కార్యకలాపాల ఆదాయం రూ. 153.36 కోట్లకు చేరుకుని గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 39 శాతం వృద్ధిని సాధించింది. వరుస త్రైమాసికాల్లోనూ ఆదాయం పెరుగుతూ వ్యాపార ఉత్సాహం కొనసాగుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. పన్ను ముందు లాభం రూ. 1.90 కోట్లు, పన్ను తరువాత లాభం రూ. 1.45 కోట్లు నమోదు కాగా, విస్తరణ కారణంగా ఆర్థిక వ్యయాలు మరియు మూలధన ముదుపుల పెరుగుదల ఉన్నప్పటికీ లాభదాయకత స్థిరంగా నిలిచిందని సంస్థ తెలిపింది. తొమ్మిది నెలల కాలానికి సమగ్ర ఆదాయం రూ. 412.35 కోట్లకు చేరుకుంది. శీతల గిడ్డంగులు, ఆహార ప్రాసెసింగ్, ఔషధ, అతిథ్య మరియు పారిశ్రామిక రంగాల నుంచి పెరుగుతున్న డిమాండ్ సంస్థ వృద్ధికి దోహదపడుతోందని యాజమాన్యం పేర్కొంది. కొత్త వ్యాపార విభాగాల ప్రారంభ దశలో లాభ మార్జిన్లపై కొంత ఒత్తిడి ఉన్నప్పటికీ, పరిమాణం పెరిగేకొద్దీ పనితీరు మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న శీతల సరఫరా వ్యవస్థలో స్థిరమైన మరియు లాభదాయక వృద్ధిని సాధించడమే సంస్థ లక్ష్యమని నాయకత్వం స్పష్టం చేసింది.

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ కొత్త నగదు రాయితీ రుణ కార్డు ప్రారంభం




హైదరాబాద్‌లో ఫిబ్రవరి 2026లో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ స్థిర నిక్షేపం ఆధారంగా పనిచేసే 'హలో నగదు రాయితీ రుణ కార్డు'ను ప్రారంభించింది. డిజిటల్ చెల్లింపులకు అలవాటు పడిన యువత, ముఖ్యంగా పద్దెనిమిది సంవత్సరాల పైబడిన వినియోగదారులకు సులభంగా రుణ చరిత్ర నిర్మించుకునే అవకాశం కల్పిస్తూ ఈ కార్డు రూపొందించబడింది. ఆన్‌లైన్ ఖర్చులపై పదివేల రూపాయల వరకు మూడు శాతం, దాని పైగా ఐదు శాతం వరకు నగదు రాయితీ, అలాగే దుకాణాలలో, యూపీఐ ద్వారా మరియు విద్యుత్, విద్య, బీమా వంటి అవసర సేవలపై ఒక శాతం రాయితీ అందిస్తుంది. ప్రయాణ బుకింగ్‌లపై అదనపు రాయితీ సదుపాయం కూడా కలదు. కనీసం పది వేల రూపాయల స్థిర నిక్షేపంతో కార్డు పొందవచ్చు; రుణ పరిమితి నిక్షేప మొత్తానికి సమానంగా ఉండి అవసరమైతే అదనపు నిక్షేపాల ద్వారా వెంటనే పెంచుకోవచ్చు. నిర్ణీత వార్షిక ఖర్చు సాధించిన వారికి వార్షిక రుసుము మినహాయింపు కల్పించడం ద్వారా ఇది సురక్షిత, అందుబాటు ధరలో లభించే రుణ కార్డుగా నిలుస్తుంది. భద్రతా బీమా, కొనుగోలు రక్షణ, ఇంధన అదనపు రుసుము మినహాయింపు వంటి సదుపాయాలతో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తూ వినియోగదారులకు మరింత లాభదాయకమైన అనుభవాన్ని అందించడమే ఈ కార్డు లక్ష్యమని బ్యాంకు ప్రతినిధులు తెలిపారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**ఫారం - 6**
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ప్రాథమిక ప్రకటన
(చూడుము రూల్ 19 యొక్క సబ్ రూల్ - 1
మరియు చట్టం నెం. 30/2013 లోని సెక్షన్ 11(1)
**ప్రాథమిక ప్రకటన**

ఇ1/1129/2025 తేది: 17-01-2026
ఫైల్ నెం. డి/874/2025 తేది: 06-01-2026

**ప్రకటన**

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, నల్లగొండ మండలం దుగినేవెల్లి గ్రామములో సర్వే నం.లు 270,273,274,275,276,282,281,384,283,284,383,381 & 303 లలో మొత్తం విస్తీర్ణం ఎ.8.24 గుంటల భూమి ప్రజాప్రయోజనార్థం ఉదయాసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు భూమి అవసరం ఉన్నదని భావించినందున, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనాకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు తెలంగాణ చట్టం, 2013 లోని సెక్షన్ 11(1) ననుసరించి ప్రకటన జారీచేయనైనది.

తెలంగాణ ప్రభుత్వం, భూసేకరణలో సముచిత పరిహారము పొందే హక్కు మరియు పారదర్శకత, పునరావాసం మరియు పునర్ ఉపదికల్పన చట్టం, 2013 (చట్టం నం.30 ఆఫ్ 2013) లోని అధ్యాయము ఐఐ & ఐఐఐ నిబంధనలు మినహాయిస్తూ, 30.54, తెలంగాణ ప్రభుత్వం జి.ఓ.యం.యస్. Irrigation & CAD(LA.R&R/A2) Department, dated:25.07.2017 లేఖ నందు సెక్షన్ 10A(ఎ), చట్టము 2016 క్రింద అధ్యయనము -II &III ద్వారా ఈ ప్రాజెక్ట్ నుండి మినహాయించబడినది.

కావున, ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, కట్టంగూర్ మండలం, దుగినెవెల్లి గ్రామములో సుమారుగా విస్తీర్ణం ఎ.8.24 గుంటల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీచేయనైనది.

**షెడ్యూల్**
గ్రామం: దుగినెవెల్లి మండలం: కట్టంగూర్ జిల్లా: నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం | భూమి విధం | భూమి రకం | భూసేకరణలో పోవు ఎ. గుం.లు. | భూమిపై ఆసక్తి (హక్కు) గల వ్యక్తి పేరు మరియు తండ్రి పేరు | చెట్లు నిర్మాణాలు మరియు మిగతా వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 270 | పట్టా | ఖుష్కి | 0.11 | సుంకేరబోయిన పరమేష్ తండ్రి నర్సింహ | నిల్ |
| 2 | 273 | పట్టా | ఖుష్కి | 0.11 | సుంకేరబోయిన పద్మ భర్త మల్లేశ్ | నిల్ |
| 3 | 273 | పట్టా | ఖుష్కి | 0.29 | తనసూరి ప్రభాకర్ తండ్రి సత్తయ్య | 6 టేకు చెట్లు |
| 4 | 274 | పట్టా | ఖుష్కి | 0.17 | పటేల్ రాధిక భర్త శ్రీనివాస్ రెడ్డి | నిల్ |
| 5 | 275 | పట్టా | ఖుష్కి | 0.33 | పటేల్ రాశక భర్త శ్రీనివాస్ రెడ్డి | నిల్ |
| 6 | 276 | పట్టా | ఖుష్కి | 0.32 | పటేల్ జ్యోతి రెడ్డి భర్త జితేందర్ రెడ్డి | 39 నిమ్మ చెట్లు |
| 7 | 281 | పట్టా | ఖుష్కి | 1.02 | పటేల్ రాజశేఖర్ రెడ్డి తండ్రి రవీందర్ రెడ్డి | నిల్ |
| 8 | 282 | పట్టా | ఖుష్కి | 0.11 | పటేల్ జ్యోతి రెడ్డి భర్త ఉపేందర్ రెడ్డి | 33 నిమ్మ చెట్లు |
| 9 | 283 | పట్టా | ఖుష్కి | 0.01 | పటేల్ అంజి రెడ్డి తండ్రి నర్సిరెడ్డి | నిల్ |
| 10 | 284 | పట్టా | ఖుష్కి | 0.31 | పటేల్ అంజి రెడ్డి తండ్రి నర్సిరెడ్డి | మామిడి చెట్లు |
| 11 | 284 | పట్టా | ఖుష్కి | 0.34 | పటేల్ శ్రీనివాస్ రెడ్డి తండ్రి పాండు రంగారెడ్డి | నిల్ |
| 12 | 284 | పట్టా | ఖుష్కి | 0.03 | పటేల్ శ్రీనివాస్ రెడ్డి తండ్రి పాండు రంగా రెడ్డి | నిల్ |
| 13 | 303 | పట్టా | ఖుష్కి | 0.30 | పటేల్ అనంత రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | నిల్ |
| 14 | 381 | పట్టా | ఖుష్కి | 0.24 | పటేల్ అనంత రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | నిల్ |
| 15 | 381 | పట్టా | ఖుష్కి | 0.24 | పటేల్ హేమలత భర్త నర్సిరెడ్డి | నిల్ |
| 16 | 383 | పట్టా | ఖుష్కి | 0.30 | పటేల్ అంజి రెడ్డి భర్త నర్సిరెడ్డి | నిల్ |
| 17 | 384 | పట్టా | ఖుష్కి | 0.08 | మేకల శ్రీశైలం తండ్రి చంద్రయ్య | నిల్ |
| మొత్తం విస్తీర్ణం | | | | 8.24 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు తెలంగాణ (సవరణ) చట్టం, 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన, కేంద్ర భూసేకరణ చట్టం, 2013 (చట్టం నెం.30/2013) సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు ననుసరించి సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైననది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, నల్లగొండ, తహశీల్దార్, కట్టంగూర్ గారి కార్యాలయములలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా కార్యాలయము పనిదినములలో మరియు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు రెవెన్యూ డివిజనల్ అధికారి, నల్లగొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే, భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టటానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ కొరకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ముందస్తు అనుమతి లేకుండా, ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకాలు, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యాజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల, మరియు నష్టపరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కొరకు చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ గారికి లిఖిత పూర్వకముగా ప్రకటన జారీ చేసిన 60 (అరవై) దినముల లోపల తెలియజేయవలసి ఉన్నది.

సం/ **భూసేకరణ అధికారి & రాజస్వ మండలాధికారి** నల్లగొండ సం/ **అదనపు కలెక్టరు,** (రెవెన్యూ) నల్లగొండ సం/ **జిల్లా కలెక్టర్** నల్లగొండ
DIPR.Ro.No.1177/LA-PP/ADVT/PUB/2025-26

# బిజినెస్

## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ రెండు వేల కోట్లు సమీకరణం




హైదరాబాద్‌లో ఫిబ్రవరి 16, 2026న ప్రముఖ గృహేతర ఆర్థిక సంస్థ అయిన ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ. రెండు వేల కోట్లు సమీకరించేందుకు భద్రత కలిగిన తిరిగి చెల్లించదగిన రుణ పత్రాలను ప్రజలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇందులో రూ. ఐదు వందల కోట్ల ప్రాథమిక పరిమాణంతో పాటు అదనంగా వెయ్యి ఐదు వందల కోట్ల వరకు అధిక చందాలను స్వీకరించే అవకాశం ఉంది. ఈ రుణ పత్రాలపై సంవత్సరానికి గరిష్ఠంగా తొమ్మిది శాతం వరకు లాభం లభించనుండగా, రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు, ఐదు సంవత్సరాల కాలపరిమితులతో పాటు నెలసరి, వార్షిక లేదా గడువు ముగింపు సమయంలో వడ్డీ పొందే విధానాలను పెట్టుబడిదారులు ఎంచుకోవచ్చు. సంస్థ ఆర్థిక బాధ్యతలను సమయానికి నిర్వహించే సామర్థ్యానికి ఉన్నత స్థాయి భద్రత రేటింగ్‌లు లభించాయి. సేకరించిన నిధులను రుణ వితరణ మరియు మూలధన బలోపేతానికి వినియోగించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు మరియు నిర్వహణాధికారి నిర్మల్ జైన్ తెలిపారు. 2025 డిసెంబర్ 31 నాటికి సంస్థ సమీకృత రుణ సంపద రూ. 98,336 కోట్లుగా ఉండగా, స్థూల అపరాధ రుణాలు 1.60 శాతం, నికర అపరాధ రుణాలు 0.75 శాతంగా నమోదు అయ్యాయి. దేశవ్యాప్తంగా వేలాది శాఖలు, వేలాది ఉద్యోగులతో సంస్థ విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రజల నుంచి లభించిన నమ్మకాన్ని కొనసాగిస్తూ ఈ నిధుల సమీకరణ కార్యక్రమాన్ని చేపట్టింది.

## గోవాలో ఉత్కంఠభరిత వీధి రేసుల సంబరం



ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ నాలుగో విడత పోటీలు గోవాలో ఘనంగా నిర్వహించబడుతూ నగరాన్ని ఉత్సాహభరిత వాహన క్రీడా వేదికగా మార్చాయి. భారీగా తరలివచ్చిన ప్రేక్షకులు, స్థానికుల పెరుగుతున్న ఆదరణ, ఉల్లాసభరిత పోటీ వాతావరణం దేశంలో వాహన క్రీడల ప్రాచుర్యం వేగంగా పెరుగుతున్నదని మరోసారి నిరూపించాయి. ఈ విడతలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన పోటీలో రౌల్ హైమన్ మరియు ఫాబియెన్ వోల్వెండ్లు గోవా ఏసెస్ జెఏ రేసింగ్ జట్టును సమిష్టి సమయమైన 42:11.779తో విజయతీరాలకు చేర్చారు. ఈ సందర్భంగా నాగ చైతన్య ఆధ్వర్యంలోని హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ యజమాని నాగ చైతన్య మాట్లాడుతూ దేశంలో ఇంకా అభివృద్ధి దశలో ఉన్న ఈ క్రీడకు లభిస్తున్న ఆదరణ ఆనందదాయకమని, నగరంలో ఇలాంటి వీధి పోటీలు నిర్వహించడం వెనుక ఉన్న కృషిని అభినందిస్తున్నానని తెలిపారు. యువతకు తమ కలలను సాకారం చేసుకునే వేదికలను అందించడం క్రీడల అసలు ఉద్దేశమని, సహనం మరియు నిరంతర మద్దతుతో ఈ క్రీడ దేశంలో విశేష స్థాయికి ఎదగగలదని ఆశాభావం వ్యక్తం చేస్తూ పోటీలో పాల్గొన్న యువ క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్ లో కార్తిక్ సంగీత సందడి



హైదరాబాద్ నగరం హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా యారి జామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు కార్తిక్ తన శక్తివంతమైన ప్రత్యక్ష గానంతో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు. ట్రైబ్‌వైబ్ ఎంటర్టైన్‌మెంట్ రూపకల్పన చేసి నిర్వహించిన ఈ సంగీత యాత్రలో భాగంగా నగరానికి వచ్చిన కార్తిక్, మహాగణపతిం, కన్నుల బాసలు, ముత్యాల ధారిణి, నా హృదయంలో, అరరే అరరే వంటి ప్రాచుర్యం పొందిన గీతాలను ఆలపించి వేలాది అభిమానులను ఉత్సాహభరిత వాతావరణంలో ముంచెత్తారు. సంగీతం మరియు స్నేహం భావాలను కలిపే యారి జామ్ కార్యక్రమం దేశవ్యాప్తంగా విస్తరిస్తోందని డియాజియో ఇండియా ప్రతినిధులు తెలిపారు. అన్ని తరాల ప్రేక్షకులు ఒక్కచోట చేరి సంగీతానుభూతిని పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. హైదరాబాద్ అనంతరం ఈ సంగీత యాత్ర దక్షిణ భారతంలోని మరిన్ని నగరాలకు చేరుకొని స్నేహం, భావోద్వేగం మరియు మధుర స్వరాల శక్తిని మరింత విస్తరించనుంది.

## జీప్ ఇండియా మెరిడియన్ ట్రాక్ సంచిక ఆవిష్కరణ



పుణేలో ఫిబ్రవరి 16, 2026న జీప్ ఇండియా సంస్థ తమ ఏడు సీట్ల ప్రీమియం క్రీడా ప్రయోజన వాహన శ్రేణిలో మెరిడియన్ ట్రాక్ ప్రత్యేక సంచికను ఆవిష్కరించింది. పరిమిత కాలానికి అందుబాటులో ఉండే ఈ కొత్త నమూనా, మెరుగైన సౌకర్యం మరియు ఆకర్షణీయ రూపకల్పనతో వినియోగదారులకు మరింత సౌఖ్యానుభూతిని అందించేందుకు రూపొందించబడింది. ముఖ్యంగా రెండో వరుస సీట్లను 140 మిల్లీమీటర్లు ముందుకు జరిపే సౌకర్యం కల్పించడం ద్వారా వెనుక వరుసలోకి సులభ ప్రవేశం మరియు విస్తృత స్థలాన్ని అందించి దీర్ఘ ప్రయాణాల్లో అధిక సౌకర్యాన్ని కలిగిస్తుంది. బాహ్య రూపంలో ప్రత్యేక గుర్తు చిహ్నాలు, నలుపు మెరుగు అలంకరణలు, అష్టాదశ అంగుళాల అల్లాయ్ చక్రాలు వాహనానికి ధైర్యవంతమైన శైలి ప్రసాదిస్తాయి. అంతర్గత భాగంలో ద్వివర్ణ అలంకరణ, మెత్తని తోలు కవరింగ్, శ్రద్ధతో కుట్టిన సీట్లు, ఉన్నత శ్రేణి శబ్ద వ్యవస్థ, విశాల అద్దపు పైకప్పు, ఆధునిక భద్రతా సదుపాయాలు వంటి అనేక సౌకర్యాలు సమకూర్చబడ్డాయి.

## తుఫానీ రేస్: హనుమాన్‌కైండ్ ప్రదర్శన



భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ మ్యాచ్ సందర్భంలో, థమ్స్ అప్ బ్రాండ్ తన సొంత గీతం "టేస్ట్ ద థండర్"ను స్టేడియంలో ప్రదర్శించి విపరీతమైన ఉత్సాహాన్ని సృష్టించింది. ప్రముఖ హిప్-హాప్ కళాకారుడు హనుమాన్‌కైండ్ స్టేజ్ పైకి ఎక్కి, తన స్వంత శైలిలో ర్యాప్ పాటలతో మరియు విశాల్ దాద్లానీ గాత్రంతో గీతాన్ని ప్రదర్శించి, ప్రేక్షకులను ఉల్లాసభరితంగా మార్చాడు. స్టేడియంలో ప్రత్యేక లైటింగ్, పొగ, ఎయిరియల్ కరియోగ్రఫీ వలె ప్రదర్శనను మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దాయి. కింగ్స్ యునైటెడ్ ఇండియా నడిపిన ఫైనల్ సీక్వెన్స్ తో గీత ప్రదర్శన తుఫానీ ఉత్సాహంతో ముగిసింది. ఈ కార్యక్రమం క్రీడా మరియు సంగీత సంస్కృతిని కలిపి, యువత సాంస్కృతిక సందర్భాలలో థమ్స్ అప్ బ్రాండ్ పాత్రను మరింత ప్రబలంగా చూపించింది, ప్రేక్షకులకు ఒక తుఫానీ అనుభవాన్ని అందించింది.

## బ్యాంకింగ్ స్టాక్స్ రాణించిన సూచీలు



ముంబయి స్టాక్ మార్కెట్ ఈ రోజు భారీ లాభాలతో ముగిశింది. రెండు రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు తిరిగి పుంజుకుని లాభాల బాట పట్టాయి. ఉదయం 82,480.40 పాయింట్ల వద్ద నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ చివరికి 83,277.15 పాయింట్ల వద్ద 650 పాయింట్ల లాభంతో ముగియగా, నిఫ్టీ 25,682.75 వద్ద 211.65 పాయింట్ల లాభంతో స్థిరపడింది. రూపాయి విలువ 90.66 డాలర్ల వద్ద కొనసాగింది. సెన్సెక్స్ 30 లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఐటీసీ షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీల పై మద్దతుగా నిలిచాయి. వ్యాపారవేత్తలు, నిధి నిర్వాహకులు ఈ రంగంలోకి తిరిగి ఆకర్షితులయ్యారు.

ఇటీవల టెక్నాలజీ, ఆటోమొబైల్, ఫైనాన్స్ రంగ షేర్లలో కొంత నష్టం నమోదు అయింది.

మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్ షేర్లు నష్టపోయాయి. ఈ తరహా మార్పులు మార్కెట్ వోలాటిలిటీని సూచిస్తున్నాయి. అంతర్జాతీయంగా, బ్రెంట్ క్రూడ్ 67.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 5033 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితుల ప్రభావం దేశీయ సూచీలపై కూడా చూపిస్తుంది. ముంబయి స్టాక్ మార్కెట్‌లో బ్యాంకింగ్ స్టాక్స్ ప్రధానంగా లాభపడ్డ కారణంగా పెట్టుబడిదారుల ఆత్మవిశ్వాసం పెరిగింది.

నష్టాల తర్వాత కోలుకున్న సూచీలు స్థిరమైన వృద్ధిని చూపించడం ద్వారా మార్కెట్‌లో పునరుద్ధరణ భావన ఏర్పడింది. ముఖ్యంగా, పెద్ద బ్యాంకులు మరియు పావర్లైన్ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు మరింత విశ్వసనీయతను మార్కెట్‌కు అందించాయి.

నిఫ్టీ సూచీ లాభాల దిశలో కొనసాగడం ద్వారా మధ్యస్థాయి మరియు చిన్న పెట్టుబడిదారులు కూడా తమ పెట్టుబడులను పెంచే అవకాశాలను పొందారు. ఇది స్టాక్ మార్కెట్‌లో వినియోగదారుల నిధుల ప్రవాహాన్ని ప్రేరేపించడం వల్ల, మరింత ట్రేడింగ్ కార్యకలాపాలను సృష్టించింది. మారక రేటు స్థిరత్వం కూడా డాలరు--రూపాయి మార్పిడి ధోరణిని నియంత్రించింది.

ఇతర రంగాలలో కనిపించిన నష్టాలు, ముఖ్యంగా ఆటోమొబైల్ మరియు టెక్ షేర్లలో, పెట్టుబడిదారులకు జాగ్రత్తగా వ్యూహాలు రూపొందించుకునే అవసరాన్ని సూచిస్తున్నాయి. కొంత మోషన్-సెన్సిటివ్ విపణిలో చిన్న మార్పులు కూడా సూచీలపై ప్రభావం చూపించగలవు. దీంతో మార్కెట్‌ను సమీక్షించే నిపుణులు, పెట్టుబడిదారులు రోజువారీ ట్రెండ్‌లపై గణనీయంగా దృష్టి సారించాల్సి వస్తుంది.

అంతర్జాతీయ ఆర్థిక పరిస్తితులు కూడా దేశీయ మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. బ్రెంట్ క్రూడ్ ధరలు, బంగారం ధరలు వంటి గ్లోబల్ ఇన్వెస్టింగ్ సూచికలు, ఆర్థిక పరిస్థితులు, జియోపాలిటికల్ పరిణామాలు స్టాక్ మార్కెట్‌లో వోలాటిలిటీని పెంచే అంశాలుగా నిలుస్తున్నాయి. ఈ పరిస్థితులు పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలకు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడానికి కీలకంగా మారాయి.

## హైదరాబాద్‌లో సనోఫి కేంద్ర విస్తరణ




సనోఫి తన హైదరాబాద్ గ్లోబల్ సామర్థ్య కేంద్రాన్ని విస్తరించి, హైటెక్ సిటీలో ఉన్న ప్రాంగణంలో సుమారు 2.7 లక్షల చదరపు మీటర్ల ఆధునిక కార్యాలయ స్థలాన్ని జోడించింది.

ఈ విస్తరణతో ఉద్యోగుల సంఖ్యను సుమారు 2,600 నుంచి 4,500 మందికి పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024లో ప్రారంభమైన ఈ కేంద్రం పరిశోధనాభివృద్ధి, కృత్రిమ మేధ, డిజిటల్ ఆవిష్కరణ, దత్తాంశ విశ్లేషణ, వైద్య వ్యవహారాలు, వాణిజ్య సామర్థ్యాలు మరియు సంస్థాగత సేవల వరకు విస్తరించిన నైపుణ్యాలతో గ్లోబల్ స్థాయి కార్యకలాపాలను నిర్వహిస్తోంది.

ఈ విస్తరణ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అభివృద్ధిని రాష్ట్రం జీవిత శాస్త్ర రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న సంకేతంగా అభివర్ణించారు. హైదరాబాద్ ఉత్పత్తి కేంద్రం నుంచి ఆవిష్కరణ మరియు డిజిటల్ శక్తిగా మారుతున్నదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

బహుళ కోట్ల పెట్టుబడితో చేపట్టిన ఈ విస్తరణ భారతదేశంలోని ప్రతిభావంతులైన మానవ వనరులను వినియోగిస్తూ ఔషధ పరిశోధన, తయారీ, సరఫరా మరియు అందుబాటు ప్రక్రియలకు మద్దతు ఇస్తుంది. సంస్థ గ్లోబల్ సామర్థ్య కేంద్రాలు ప్రపంచవ్యాప్తంగా వ్యూహాత్మక కేంద్రములుగా పనిచేస్తూ సమగ్ర సంస్థ పరిష్కారాలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రం పర్యావరణ హిత రూపకల్పనతో, సమానత్వం మరియు వైవిధ్యాన్ని ప్రోత్సహించే విధంగా రూపొందించబడింది.

భారతదేశంలో దాదాపు ఏడు దశాబ్దాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సనోఫి, టీకాలు నుంచి చికిత్స, రోగి మద్దతు కార్యక్రమాల వరకు ఆరోగ్య రంగంలో విస్తృత సేవలను అందిస్తోంది. గోవాలోని తయారీ కేంద్రం ద్వారా దేశీయ అవసరాలతో పాటు 60కు పైగా దేశాలకు ఉత్పత్తులు సరఫరా చేస్తోంది.

హైదరాబాద్ గ్లోబల్ కేంద్రం విస్తరణతో రాష్ట్రంలో ఉన్న జీవవైద్య పరిసర వ్యవస్థకు మరింత బలాన్ని అందిస్తూ, ఉన్నత నైపుణ్య ఉద్యోగావకాశాలను సృష్టించనుంది.

## ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నాయకత్వ మార్పులు




భారతీయం గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసి) ప్రధానంగా సుస్థిర నిర్మాణ విధానాలను ప్రోత్సహించే సంస్థ, ఆగస్టు 1, 2026 నుంచి నాయకత్వంలో కీలక మార్పులు ప్రకటించింది. సిఎస్ఆర్ ఎస్టేట్స్ లిమిటెడ్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. శేఖర్ రెడ్డి కొత్త నేషనల్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు.

అదే సమయంలో, సెంట్-గోబైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్లాస్ వ్యాపార మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. ఆర్. ఉన్నికృష్ణన్ కొత్త నేషనల్ వైస్-ఛైర్మన్‌గా నియమితులై, ఐజీబీసి యొక్క దిశనిర్దేశకంగా సేవలందిస్తారు.

2001 లో స్థాపించబడిన ఐజీబీసి, సుస్థిర మరియు వనరుల సమర్థమైన భవనాలకు భారతదేశంలో ప్రధాన ధృవీకరణ సంస్థగా ఎదుగింది. ప్రస్తుతానికి 18,850కి పైగా నమోదైన ప్రాజెక్టులు ఉన్నాయి, వీటిలో 15.52 బిలియన్ చదరపు అడుగుల సుస్థిర భవన స్థలాలు ఉన్నాయి.

ఐజీబీసి 33 రకముల గ్రీన్ మరియు నెట్ జీరో రేటింగ్ వ్యవస్థలను రూపొందించి, వివిధ రకముల ప్రాజెక్టులకు అనుగుణంగా గ్లోబల్ ప్రమాణాలకు సరిపోయే మార్గదర్శకాలను అందిస్తోంది. ఈ కౌన్సిల్ ప్రపంచ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌తో భాగస్వామ్యంగా, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ పద్ధతులను కొనసాగిస్తుంది.

నూతన ఛైర్మన్ శ్రీ సి. శేఖర్ రెడ్డి, సుస్థిర నగర అభివృద్ధిలో నిపుణుడు, ఐజీబీసి స్థాపన నుండి పాల్గొన్నవాడు, సుస్థిర భవనాల రిట్రోఫిట్స్, ఎంఎస్ ఎంఇలుకి సులభ ధృవీకరణలు, కృత్రిమ మేధ ఆధారిత సాధనాలు మరియు ఆరోగ్య, సంక్షేమాన్ని మరింత మెరుగుపరచడం వంటి అంశాలపై దృష్టి పెట్టారు.

ఆయన లక్ష్యం భారతదేశంలో తక్కువ కార్బన్, వనరులు సమర్థవంతంగా వినియోగించే నిర్మాణ పద్ధతులను వేగవంతం చేయడం.

వైస్-ఛైర్మన్ శ్రీ ఎ. ఆర్. ఉన్నికృష్ణన్ సుస్థిర మరియు అధిక ప్రదర్శన సామర్థ్య భవన పదార్థాల ద్వారా పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తారు. నిర్మాణ రంగంలో శృంగారపరమైన, వ్యూహాత్మక మార్పులను తీసుకురావడంలో ఐజీబీసి ఒక ప్రధాన వేదికగా ఉంటుంది.

ఇప్పటికే ఐజీబీసి సుస్థిర నిర్మాణాలను, పరిశ్రమలో అవగాహన, సామర్థ్య పెంపుదలను ప్రోత్సహిస్తూ, భారతదేశం నెట్ జీరో లక్ష్యాలను చేరుకునే దిశగా కీలకంగా పని చేస్తోంది.

## తీర్పు కేంద్రిత కృత్రిమ మేధ వేదిక ప్రారంభం




ఇంటెలెక్ట్ డిజైన్ అరీనా లిమిటెడ్. రూపొందించిన "పర్పుల్ ఫ్యాబ్రిక్" అనే తీర్పు-కేంద్రిత కృత్రిమ మేధ వేదికను సంస్థ నెలకు ₹99,500 చందా విధానంలో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది పెద్ద మొత్తంలో ముందస్తు మౌలిక వసతుల ఖర్చులు లేకుండానే యాభై మంది వరకు వినియోగదారులు ఉపయోగించగల సమగ్ర వ్యాపార ప్రభావ మేధ వేదికగా రూపుదిద్దుకుంది. ప్రయోగాత్మక వినియోగం దాటి, నమ్మదగిన మరియు ప్రమాణీకృత వ్యవస్థగా సంస్థాగత స్థాయిలో మేధను వినియోగించేందుకు ఇది దోహదం చేస్తుందని సంస్థ తెలిపింది.

ఈ వేదిక 2016 నుంచి భారతదేశంలోనే పరిశోధన ద్వారా రూపకల్పన చేయబడింది.

వేగం లేదా మాటల ప్రవాహం కంటే నమ్మకత్వం, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం ముఖ్యమనే సిద్ధాంతంపై ఇది నిర్మించబడింది. ఆర్థిక, ఆరోగ్య, పరిపాలన వంటి పరిణామాత్మక ప్రభావం ఉన్న రంగాలలో పారదర్శకత, పరిశీలనీయత, నియంత్రణకు అనుగుణత వంటి అంశాలను నిర్మాణ స్థాయిలోనే కలిపి రూపొందించబడింది. అందువల్ల ఇది సహాయక సాధనం నుంచి బాధ్యతగల మౌలిక వేదికగా మార్పును సూచిస్తుంది.

తక్కువ నెలవారీ చందాతో అందుబాటులోకి రావడం ద్వారా మధ్యతరహా మరియు పెద్ద సంస్థలు భారీ పెట్టుబడులు లేకుండానే సమగ్ర మేధ వ్యవస్థను అమలు చేయగలవు. అంతర్గత జ్ఞానాన్ని పరిరక్షించే స్వంత జ్ఞాన తోట నిర్మాణం, హక్కుల నియంత్రణ, నిర్ణయాల లిఖిత ఆధారాలు వంటి లక్షణాలు ఇందులో భాగంగా ఉన్నాయి. సంస్థలు తమ ప్రస్తుత వ్యవస్థలతో అనుసంధానం చేసుకుని, విభాగాల వారీగా నియంత్రిత మేధ వినియోగాన్ని విస్తరించవచ్చు.

ఈ వేదికకు అంతర్జాతీయ ప్రమాణపత్రాలు మరియు భద్రతా ప్రమాణాలు మద్దతు ఇస్తున్నాయి.

అదనంగా, ప్రత్యేక శిక్షణ కేంద్రం ద్వారా నాయకులు, సాంకేతిక నిపుణులు మరియు విధాన రూపకర్తలకు నిర్మాణాత్మక శిక్షణ అందించబడుతుంది. నూతన ఢిల్లీ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ ప్రకటన చేయబడింది; అనంతరం కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ నిర్వహించే శిఖరాగ్ర సదస్సులో సంస్థ పాల్గొననుంది.

## భారత రీటైల్ మార్కెట్ 2035లో రెట్టింపు అవుతుంది




భారత రీటైల్ పరిశ్రమ రాబోయే పదేళ్లలో సుమారు ₹210--215 ట్రిలియన్‌కు చేరుతుందని తాజా నివేదికలో పేర్కొనబడింది. 2025లో సుమారు ₹90--95 ట్రిలియన్ స్థాయిలో ఉండే రీటైల్ మార్కెట్, ప్రైవేట్ వినియోగం, ఆర్థిక వృద్ధి మరియు ఆధునిక సాంకేతికతల ప్రభావంతో వేగంగా విస్తరిస్తుంది. వినియోగదారుల ఎంపికలు పెరుగుతున్న సంక్లిష్టమై, వ్యక్తిగత అవసరాలు, సౌకర్యం మరియు భిన్నతను ఎక్కువగా కోరుతున్నాయి, దీనివల్ల రీటైలర్లకు వ్యూహాత్మక మార్పులు చేయాల్సి వస్తోంది.

కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంలో మార్గదర్శకంగా మారుతూ, కొనుగోలు విధానాలను, షాపింగ్ అనుభవాలను, డిజిటల్ లావాదేవీలను ప్రేరేపిస్తోంది. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగం 2016 స్థాయికి తగ్గించి మూడు రెట్లు పెరిగినందున, ఏఐ ఆధారిత వాణిజ్య విధానాలు త్వరితగతిన విస్తరించనున్నాయి. ఏఐ, రీటైల్ ఫంక్షన్లలో వేగం, నాణ్యత మరియు వ్యయ పరిమాణాలను మెరుగుపరుస్తూ 40--60% సామర్థ్యాన్ని అందించగలదు, ఇది ఎక్కడికొచ్చిన చిన్న ఉపయోగం 10--15% మాత్రమే అందించగలదని నివేదిక సూచిస్తోంది.

రిపోర్ట్‌లో రీటైలర్లు తమ వ్యూహాలను మార్చి, లక్ష్య వినియోగదారుల గుంపులను స్పష్టంగా గుర్తించి, కొరకు వ్యూహాత్మక మార్పులు చేయాలి అని సూచిస్తోంది. మార్కెటింగ్, షాపింగ్ అనుభవాలు, కొనుగోలు పథకాలను మళ్లీ రూపకల్పన చేసి, ఏఐని పూర్తి షాపర్ జర్నీలో సమగ్రంగా ప్రవేశపెట్టడం కీలకమని వివరించబడింది. విభాగాల వారీ వ్యూహాత్మక మార్పులు, టాలెంట్ మరియు ఆపరేటింగ్ మోడల్ పునర్నిర్మాణం ద్వారా మాత్రమే రీటైలర్లు పెద్ద విలువ సృష్టించగలరు.

## యూఫ్లెక్స్ త్రైమాసిక లాభం, వృద్ధి స్థిరం

యూఫ్లెక్స్ లిమిటెడ్ 2026 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో రూ. 36,329 మిలియన్ల కన్సాలిడేటెడ్ ఆదాయాన్ని నమోదు చేసుకుని, సాధారణీకరించిన లాభాన్ని 12.1 శాతం మార్జిన్‌తో రూ. 4,395 మిలియన్లుగా పెంచింది, ఇది మునుపటి త్రైమాసికం కంటే 12.8 శాతం వృద్ధిని సూచిస్తుంది. తొమ్మిది నెలల సమీక్షలో, మొత్తం ఆదాయం 0.8 శాతం పెరిగి రూ. 114,157 మిలియన్లకు చేరగా, అమ్మకాల వాల్యూమ్ స్థిరంగా 482,910 మెట్రిక్ టన్నులుగా ఉన్నది, మరియు నికర లాభం రూ. 1,211 మిలియన్లుగా పెరిగింది. భారత్ ప్రధాన ఆదాయ వనరుగా కొనసాగగా, అమెరికాస్, యూరప్, మధ్యప్రాచ్యం మరియు ఆఫ్రికా కూడా గ్లోబల్ వ్యాపారంలో స్థిరమైన భాగస్వామ్యాన్ని చూపాయి. గ్రీన్‌ఫీల్డ్ వనరుల విస్తరణ, రీసైక్లింగ్ సౌకర్యాలు, కొత్త ప్యాకేజింగ్ ప్లాంట్లు వంటి ప్రాజెక్టులు తదుపరి ఆదాయం మరియు లాభాన్ని పెంచేలా కొనసాగుతున్నాయి. కంపెనీ వ్యూహాత్మక విస్తరణ, సస్టైనబుల్ ప్యాకేజింగ్, వినూత్నత మరియు గ్లోబల్ మార్కెట్‌లో భాగస్వామ్యాలను బలోపేతం చేసుకోవడంలో నిశ్చయంగా ఉంది.

## ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ మూడో త్రైమాసికంలో ఆదాయ వృద్ధి



ప్రముఖ పారిశ్రామిక మరియు వాణిజ్య శీతలీకరణ పరిష్కారాల సంస్థ ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ 2026 ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తూ స్థిరమైన ఆదాయ వృద్ధిని నమోదు చేసినట్లు వెల్లడించింది. డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో సమగ్ర కార్యకలాపాల ఆదాయం రూ.153.36 కోట్లకు చేరుకుని గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 39 శాతం వృద్ధిని సాధించింది. వరుస త్రైమాసికాల్లోనూ ఆదాయం పెరుగుతూ వ్యాపార ఉత్సాహం కొనసాగుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. పన్ను ముందు లాభం రూ.1.90 కోట్లు, పన్ను తరువాత లాభం రూ.1.45 కోట్లు నమోదు కాగా, విస్తరణ కారణంగా ఆర్థిక వ్యయాలు మరియు మూలధన మదుపు పెరుగుదల ఉన్నప్పటికీ లాభదాయకత స్థిరంగా నిలిచిందని సంస్థ తెలిపింది. తొమ్మిది నెలల కాలానికి సమగ్ర ఆదాయం రూ.412.35 కోట్లకు చేరుకుంది. శీతల గిడ్డంగులు, ఆహార ప్రాసెసింగ్, ఔషధ, అతిథ్య మరియు పారిశ్రామిక రంగాల నుంచి పెరుగుతున్న డిమాండ్ సంస్థ వృద్ధికి దోహదపడుతోందని యాజమాన్యం పేర్కొంది. కొత్త వ్యాపార విభాగాల ప్రారంభ దశలో లాభ మార్జిన్లపై కొంత ఒత్తిడి ఉన్నప్పటికీ, పరిమాణం పెరిగేకొద్దీ పనితీరు మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న శీతల సరఫరా వ్యవస్థలో స్థిరమైన మరియు లాభదాయక వృద్ధిని సాధించడమే సంస్థ లక్ష్యమని నాయకత్వం స్పష్టం చేసింది.

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ కొత్త నగదు రాయితీ రుణ కార్డు ప్రారంభం




హైదరాబాద్‌లో ఫిబ్రవరి 2026లో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ స్థిర నిక్షేపం ఆధారంగా పనిచేసే 'హలో నగదు రాయితీ రుణ కార్డు'ను ప్రారంభించింది. డిజిటల్ చెల్లింపులకు అలవాటు పడిన యువత, ముఖ్యంగా పద్దెనిమిది సంవత్సరాల పైబడిన వినియోగదారులకు సులభంగా రుణ చరిత్ర నిర్మించుకునే అవకాశం కల్పిస్తూ ఈ కార్డు రూపొందించబడింది. ఆన్‌లైన్ ఖర్చులపై పదివేల రూపాయల వరకు మూడు శాతం, దాని పైగా ఐదు శాతం వరకు నగదు రాయితీ, అలాగే దుకాణాలలో, యూపీఐ ద్వారా మరియు విద్యుత్, విద్య, బీమా వంటి అవసర సేవలపై ఒక శాతం రాయితీ అందిస్తుంది. ప్రయాణ బుకింగ్‌లపై అదనపు రాయితీ సదుపాయం కూడా కలదు. కనీసం పది వేల రూపాయల స్థిర నిక్షేపంతో కార్డు పొందవచ్చు; రుణ పరిమితి నిక్షేప మొత్తానికి సమానంగా ఉండి అవసరమైతే అదనపు నిక్షేపాల ద్వారా వెంటనే పెంచుకోవచ్చు. నిర్ణీత వార్షిక ఖర్చు సాధించిన వారికి వార్షిక రుసుము మినహాయింపు కల్పించడం ద్వారా ఇది సురక్షిత, అందుబాటు ధరలో లభించే రుణ కార్డుగా నిలుస్తుంది. భద్రతా బీమా, కొనుగోలు రక్షణ, ఇంధన అదనపు రుసుము మినహాయింపు వంటి సదుపాయాలతో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తూ వినియోగదారులకు మరింత లాభదాయకమైన అనుభవాన్ని అందించడమే ఈ కార్డు లక్ష్యమని బ్యాంకు ప్రతినిధులు తెలిపారు.

## ఎఎం/ఎన్ఎస్ ఇండియా విలువను కలిగిన ఉత్పత్తి ఇస్పత్తు విస్తరణ




ముంబై/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16, 2026: ఆర్సెలర్‌మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఎఎం/ఎన్ఎస్ ఇండియా) తమ విలువ కలిగిన ఉత్పత్తి శ్రేణిని విస్తరిస్తూ ఎఎం/ఎన్ఎస్ వైబ్రాన్స్ మరియు ఎఎం/ఎన్ఎస్ ఆప్టిమా అనే రెండు ప్రీమియం బ్రాండెడ్ ఇస్పత్తులను ప్రవేశపెట్టింది. ఈ కొత్త ఇస్పత్తులు యంత్రాంగం మరియు పారిశ్రామిక తయారీ వ్యవస్థల్లో ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్ల (ఓఈఎంఎస్) పెరుగుతున్న డిమాండ్ కోసం, మెరుగైన ఉపరితల నాణ్యత, ఖచ్చితమైన కొలతలు మరియు నిరంతర పనితీరును అందించడానికి రూపొందించబడ్డాయి. ఎఎం/ఎన్ఎస్ వైబ్రాన్స్ రంగు-కోట్ చేసిన ఇస్పత్తుగా, ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లు, మైక్రోవేవ్, వాటర్ డిస్పెన్సర్స్ వంటి గృహోపకరణాల యాప్‌ల కోసం అత్యున్నత సౌందర్యం, ధృఢత్వం మరియు ఖచ్చితత్వాన్ని కల్పిస్తుంది. ఎఎం/ఎన్ఎస్ ఆప్టిమా, ట్రూ జీరో-స్పాంగిల్ గ్యాల్వనైజ్డ్ స్టీల్, అత్యధిక ఉపరితల సమరూపత మరియు ఖచ్చితమైన తయారీని అందిస్తూ ఎసి యూనిట్లు, ప్యానెల్లు, క్లీనరూం ఇన్‌స్టాలేషన్లకు అనువుగా ఉంటుంది. భారతదేశం లో ఉత్పత్తి మరియు పారిశ్రామిక అవసరాల కోసం అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించి ఉన్నత నాణ్యత ఇస్పత్తులు అందించడం ద్వారా ఎఎం/ఎన్ఎస్ ఇండియా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి దోహదపడుతోంది. వినియోగదారుల గృహోపకరణాల విభాగం వేగంగా ప్రీమియం వైపు మరలుతుండటంతో, ఈ విలువ-కలిగిన ఇస్పత్తుల అవసరం మరియు పారిశ్రామిక వినియోగం భవిష్యత్తులో భారత ఉత్పత్తి పరిశ్రమను మాకు శక్తివంతంగా కొనసాగిస్తుంది.

## ఇన్‌ఆర్బిట్ మాల్ సైబరాబాద్ ప్రేమ సందడి




హైదరాబాద్ సైబరాబాద్ లోని ఇన్‌ఆర్బిట్ మాల్ ఫిబ్రవరి 2026లో "ఫిబ్రవరి ఎడిట్" పేరుతో ఒక నెలపాటు ప్రేమ మరియు వినోదాన్ని కలిగిన ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ వేడుకలో జంటలు, స్నేహితులు మరియు షాపింగ్‌కి వచ్చిన వ్యక్తులు వింత అనుభవాలు పొందవచ్చు, క్యూట్ గిఫ్టింగ్, ఇంటరాక్టివ్ ఆటలు, ప్రత్యేక వాలెంటైన్ బూత్, ఫుడ్ అండ్ బేవరేజ్ ఆఫర్లు, డిస్కౌంట్లు మరియు లైవ్ మ్యూజిక్‌తో శ్రేణివహనం సృష్టించబడింది. ప్రధాన ఆకర్షణ "వాలెంటైన్ హార్ట్స్" బూత్, ఫిబ్రవరి 6--15 వరకు జంటలకు ఉల్లాసభరిత అనుభవాన్ని అందిస్తుంది, వీరి ప్రతిభ ఆధారంగా బహుమతులు అందుకుంటారు. ఫిబ్రవరి 7--15 మధ్య, సెంట్రల్ అట్రియంలో ప్రత్యేక వాలెంటైన్ కార్ట్స్ ద్వారా చాక్లెట్ బౌకెట్లు, మినీ హాంపర్స్, డెసర్ట్ కార్ట్స్, ఫ్యాషన్ జ్యూయెలరీ, ఫోటో ప్రింట్, సృజనాత్మక గిఫ్ట్స్ వంటి సరదా మరియు షాపింగ్ అవకాశాలు అందుబాటులో ఉంటాయి. ఉత్సవ వాతావరణాన్ని మరింత ఎగుమతి చేస్తూ, తెలుగు సినిమా మరియు స్వతంత్ర సంగీత ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన డామినీ లైవ్ సంగీత ప్రదర్శనలు 14, 21, 22 ఫిబ్రవరిలో ఉంటాయి, ప్రేక్షకులను ఇంటరాక్టివ్ సెగ్మెంట్లు, పాటల డెడికేషన్లు, "సింగ్ ద నెక్ట్ లైన్" వంటి వినోదాత్మక కార్యక్రమాలతో మునిగిస్తాయి. ఈ ఫిబ్రవరి, ఇన్‌ఆర్బిట్ మాల్ సైబరహాబాద్‌లో ప్రేమ, సమాజ అనుభవాలు, వినోదం కలిపిన ఒక జాతిపరమైన వేడుకగా మారింది.

## రాధే గ్రూప్ 300+ హోంవనర్స్ వేడుక




హైదరాబాద్‌లో రాధే గ్రూప్ ఫిబ్రవరి 14న రాధే ఫ్యామిలీ రిఫరల్ ప్రోగ్రామ్ గ్రాండ్ లక్కీ డ్రా ఫైనల్‌ను నిర్వహించి 300కి పైగా హోంవనర్స్‌ను ఒక వేదికపై సంబరించగా, వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా జరుపుకుంది. ఈ కార్యక్రమం రాధే ఎస్కై, కుటుంబములకు అనుకూలమైన హై-రైజ్ కమ్యూనిటీలో జరిగింది, ప్రదర్శనల్లో నృత్యాలు, ప్రసిద్ధ హాస్య నటుడు హృదయ్ రంజన్ స్టాండ్-అప్ కామెడీ, మేజిక్ షోలు, పిల్లల కోసం గిఫ్ట్ హాంపర్స్, ప్రత్యేక వంటకాలు ఉన్నాయి. నాలుగు నెలల రిఫరల్ ప్రోగ్రామ్‌ను ముగించే ఈ గ్రాండ్ లక్కీ డ్రాలో ఐఫోన్ 17 ప్రో, 10--20 తులాలు బంగారం, ముఖ్య బహుమతి మహీంద్రా థార్ =ాశశ వంటి ప్రీమియం బహుమతులు అందించబడ్డాయి. వాలెంటైన్ డేలో ఫైనల్ నిర్వహించడం ద్వారా హోంవనర్స్‌కు ప్రేమ మరియు కృతజ్ఞతను వ్యక్తం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం రాధే గ్రూప్ మరియు కమ్యూనిటీ మధ్య నమ్మకం, స్థిరమైన సంబంధాలను మరింత బలపరిచే ఘనమైన వేడుకగా నిలిచింది. టేస్ట్ ది థండర్ స్టూడియో నుండి స్టేడియం వరకు ప్రయాణిస్తుండగా, థమ్స్ అప్ భారతదేశంలోని అతిపెద్ద క్షణాలలో కనిపిస్తూనే ఉంది, యువత సంస్కృతి మరియు ప్రత్యక్ష అనుభవాలలో దాని స్థానాన్ని బలోపేతం చేస్తుంది, ఇక్కడ ఒకే ఒక్క విషయం సరిపోతుంది: టూఫాన్.




# ప్రపంచం భారత్‌కు వస్తోంది

- ఏఐపై చర్చకు ప్రపంచాన్ని ఒకే వేదికపై తీసుకువస్తున్నాం
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ప్రపంచ దేశాలకు ఆహ్వానం
- ఏఐ సమ్మిట్..భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్పోను ప్రారంభించిన ప్రధాని
- కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధత సూచిక
- ఇండియా ఏఐ సమ్మిట్ లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచం ఇప్పుడు ఇండియాకు వస్తోందన్నారు. ఈ మెగా ఈవెంట్‌ను ప్రారంభించడానికి ముందు ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ కోసం దేశ విదేశాల నుంచి ప్రతినిధులు రావడం ఎంతో గర్వకారణమన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు."సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

ఏఐపై చర్చకు ప్రపంచాన్ని ఒకే వేదికపై తీసుకువస్తున్నాం. దిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం ప్రపంచ నలుమూలల వచ్చిన నాయకులు, పారిశ్రామిక వేత్తలు, ఇన్నోవేటర్లు, పాలసీ మేకర్లు, టెక్ నిపుణులను స్వాగతిస్తున్నా. ఇది మా దేశానికి గర్వకారణం. అలాగే భారత యువత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిస్తోంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ అభివృద్ధికి భారత్ సహకారాన్ని అందిస్తోందనడాన్ని ఈ సమ్మిట్ మరింత బలపరుస్తుంది అని ప్రధాని మోదీ రాసుకొచ్చారు.

**పలు రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు**

ఏఐ ఇప్పటికే పలు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పాలన, పరిశ్రమలు వంటి రంగాల్లో మార్పులు వచ్చాయి. ఏఐ వినియోగం బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రపంచ స్థాయిలో చర్చలకు ఈ సమ్మిట్ దోహదపడుతుంది. ఈ సమ్మిట్ ఫలితాలు ప్రగతిశీల, వినూత్నమైన, అవకాశాల ఆధారిత భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడతాయని నేను విశ్వసిస్తున్నా. 1.4 బిలియన్ భారతీయుల వల్లే దేశం ఏఐ మార్పులో ముందంజలో ఉంది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్ ఎకోసిస్టమ్, ఆధునిక పరిశోధనలు ఇవన్నీ ఏఐ పట్ల భారత్కు ఉన్న ఆశయం, బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయి అని ప్రధాని మోదీ తెలిపారు.




ఈ ఏఐ సమ్మిట్‌వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందని ప్రధాని చెప్పారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన లాంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఇవాల్టి నుంచి 20వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయని చెప్పారు.

**భారత్ మండపం వేదికగా ఏఐ ఎక్స్‌పో**

ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ దిల్లీలోని మండపంలో జరగనుంది. ఈ సమ్మిట్తో పాటు ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్పో కూడా జరుగుతుంది. దీనిని సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఇది ఏఐ పాలసీ, ఇన్నోవేషన్, అమలు ఇలా అన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా రూపకల్పన చేశారు. 70,000 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో ఈ ఎక్స్పో ఉంటుంది. గ్లోబల్ టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాల పాల్గొనున్నాయి.

ఈ ఎక్స్పోలో ఏఐ ఎకోసిస్టంలో అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని హైలైట్ చేస్తూ 13 దేశాల పెవిలియన్లను ఏర్పాటు చేశారు. పీపుల్-ప్లానెట్- ప్రోగ్రెస్ అనే మూడు ప్రధాన థీమ్లుగా ఈ ఎక్స్పోను విభజించారు. 300కి పైగా ఎగ్జిబిషన్ పెవిలియన్లు, ప్రత్యక్ష డెమో ప్రదర్శనలు ఉంటాయి. వ్యవసాయం నుంచి విద్య, ఆరోగ్యం వరకు వివిధ రంగాల్లో ఏఐ ఎలా ఉపయోగపడుతుందో ప్రత్యక్షంగా చూపించనున్నారు.

**స్టార్టప్‌లకు భారీ వేదిక**

600కి పైగా హై-పొటెన్షియల్ స్టార్టప్‌లు పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో చాలా వరకు వాస్తవ జీవితంలో ఉపయోగిస్తున్న సొల్యూషన్లు ఉన్నాయి. 2.5 లక్షలకు పైగా సందర్శకులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 500కు పైగా సెషన్స్, 3,250కి పైగా స్పీకర్లు , ప్యానెలిస్టులతో 500కు పైగా సెషన్లు నిర్వహించనున్నారు. ఏఐ గవర్నెన్స్ నుంచి ఇండస్ట్రీ అప్లికేషన్ల వరకు చర్చలు




జరగనున్నాయి.ఏఐ ఇండియా ఇంపాక్ట్ గ్లోబల్ సౌత్లో జరుగుతున్న తొలి అంతర్జాతీయ సమ్మిట్గా గుర్తింపు పొందింది. ఇక ఈ సమ్మిట్లో ఇండియా ఏఐ మిషన్ కింద 12 స్వదేశీ ఏఐ ఫౌండేషన్ నమూనాలను ఆవిష్కరించనున్నారు. భారత డేటాసెట్‌లపై శిక్షణ పొంది, దేశంలోని 22 అధికారిక భాషలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు.

**కృత్రిమ మేధలో అగ్రస్థానం భారత్ లక్ష్యం!**

నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

**చిన్న పరిశ్రమలే దేశానికి వెన్నెముక**

ఒకప్పుడు స్థానిక మార్కెట్లకే పరిమితమైన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఇప్పుడు ప్రపంచ సరఫరా గొలుసులో కీలక భాగస్వాములుగా మారాయి. లకు వర్కింగ్ క్యాపిటల్ సులభంగా అందేలా బడ్జెట్‌లో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. జీరో



డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ నినాదంతో భారతీయ ఉత్పత్తులు ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకుంటున్నాయి.

**మౌలిక సదుపాయాల్లో మెగా పెట్టుబడులు**

ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనపై అసాధారణమైన దృష్టి సారించింది. 2013తో పోలిస్తే మూలధన వ్యయం 5 రెట్లు పెరగడం గమనార్హం. దక్షిణ భారత దేశంలో హై-స్పీడ్ డైమండ్ కారిడార్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు రవాణా విప్లవం రాబోతోంది. కేవలం డేటా వినియోగదారులుగానే కాకుండా ప్రపంచ డేటా సెంటర్లకు హబ్‌గా భారత్‌ను మార్చేందుకు పన్ను ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఇది మన యువతకు ఐటీ, రంగాల్లో భారీగా ఉద్యోగాలను సృష్టించనుంది.

**రక్షణ రంగంలో ఆత్మనిర్భర గర్జన**

రక్షణ రంగానికి రికార్డు స్థాయిలో రూ.7.85 లక్షల కోట్ల కేటాయింపులు జరిగాయి. ఇందులో విశేషం ఏమిటంటే.. ఈ బడ్జెట్‌లో 75శాతం నిధులను స్వదేశీ కంపెనీల నుంచే ఆయుధాలు, పరికరాల కొనుగోలుకు కేటాయించడం. దీనివల్ల మన సైన్యం బలోపేతం అవ్వడమే కాకుండా రక్షణ ఎగుమతుల్లో భారత్ మునుపెన్నడూ లేని విధంగా దూసుకుపోతోంది. మన రక్షణ ఎగుమతులు రూ.23,000 కోట్లు దాటడం భారత్ యొక్క సాంకేతిక పటిమకు నిదర్శనం. ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైన్యం చూపిన ధైర్యం ఈ ఆధునీకరణకు మరింత స్ఫూర్తినిచ్చింది.

**డిజిటల్ లీడర్‌షిప్ ఏఐ హబ్**

భారత్ కేవలం డేటాను వినియోగించే దేశంగా మాత్రమే కాకుండా డేటాను భద్రపరిచే, ప్రాసెస్ చేసే కేంద్రంగా మారుతోంది. టెక్నాలజీ రంగంలో నాయకత్వం వహించేందుకు డేటా సెంటర్లకు ప్రత్యేక పన్ను ప్రోత్సాహకాలు కల్పించారు. కృత్రిమ మేధస్సు అభివృద్ధికి అవసరమైన కంప్యూటింగ్ శక్తిని భారత్‌లోనే నిర్మించేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

**మహిళా నేతృత్వంలో అభివృద్ధి**

నారీ శక్తి లేకుండా విక్షిత్ భారత్ సాధ్యం కాదనే నినాదంతో ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారతకు పెద్దపీట వేసింది. వరుసగా 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కృషిని ఈ సందర్భంగా ప్రశంసిస్తూ.. మహిళల కోసం ప్రత్యేక పథకాలను బడ్జెట్‌లో పొందుపరిచారు.

**రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్: ఆగని సంస్కరణల పర్వం**

జీఎస్‌టీ సరళీకరణ, కార్మిక చట్టాల సవరణ, డిజిటల్ పేమెంట్స్‌లో అగ్రస్థానం.. ఇలా ప్రతి రంగంలోనూ భారత్ తనను తాను పునర్నిర్మించుకుంటోంది. ఇదే సమయం.. సరైన సమయం అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

ప్రధాని మాటల్లో చెప్పాలంటే.. ఇది బలవంతంగా వచ్చిన మార్పు కాదు, ఒక సామాజిక సంకల్పం. యహి సమయ్ హై, సహి సమయ్ హై అనే నినాదం ఇప్పుడు జాతీయ విశ్వాసంగా మారింది. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించే క్రమంలో ఈ 2026 బడ్జెట్ ఒక బలమైన పునాదిగా నిలవనుంది.




## శబరిమలలో మహిళలకు ఆలయ ప్రవేశం

**మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు విచారించిన సుప్రీం**

**తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు కు**

**నిర్ణయంమార్చి 14లోపు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని రాష్ట్రాలకు ఆదేశం**



న్యూఢిల్లీ : కేరళలోని శబరిమల ఆలయంతో సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళల ప్రవేశంపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును విచారించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఈ విచారణను ధర్మాసనం ఏప్రిల్ 7న ప్రారంభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం చెప్పింది. ఇది ఏప్రిల్ 22 నాటికి ముగిసే అవకాశం ఉందని పేర్కొంది.

మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమలతో పాటు మసీదులు, దర్గాలోకి మహిళల ప్రవేశంపై కూడా విచారించనుంది. అలాగే ఇతరులను పెళ్లి చేసుకున్న పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవండ వంటి అంశాలపై పరిగణనలోకి తీసుకుంది. అయితే నిర్ణయించిన షెడ్యూల్కు కట్టుబడి ఉండాలని అన్ని పక్షాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటు చేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని తెలిపారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు వెల్లడించారు.

**విచారణ పూర్తి షెడ్యూల్ :**

సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, దర్మాసనం ఏప్రిల్ 7న ఉదయం 10:30 గంటలకు విచారణను ప్రారంభిస్తుంది.

ఏప్రిల్ 7 నుంచి 9 వరకు రివ్యూ పిటిషనర్ల వాదనలు

ఏప్రిల్ 14 నుంచి 16: రివ్యూ వ్యతిరేక పక్షాల వాదనలు

ఏప్రిల్ 21: రీజాయిండర్ సమర్పణలు

ఏప్రిల్ 22: అమికస్ కురియే తుది వాదనలు

నోడల్ కౌన్సిల్లు అండ్ అమికస్ నియామకాలు

2018 శబరిమల తీర్పు సమీక్షించాలనే మద్దతుదారుల తరఫున నోడల్ న్యాయవాదిగా కృష్ణ కుమార్ సింగ్ను, వ్యతిరేక పక్షాల తరఫున శాశ్వతి పారిని ధర్మాసనం నియమించింది. అమికస్ కురియేగా సీనియర్ అడ్వకేట్ కే పరమేశ్వర్, సహాయకుడిగా శివం సింగ్ నియమితులయ్యారు. 2018 శబరిమల తీర్పును సమీక్షించాలనే పటిషన్లకు కేంద్ర ప్రభుత్వ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మద్దతు తెలిపారు. అన్ని వయస్సుల మహిళలకు ప్రవేశం అనుమతించిన తీర్పును మళ్లీ పరిశీలించాలని సూచించారు.

2018లో శబరిమలలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని రద్దు చేస్తూ ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ ఆచారం లింగ వివక్షగా పేర్కొంది. అయితే ఈ తీర్పుపై భారీ నిరసనలు జరిగాయి. తీర్పును సమీక్షించాలంటూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ కేసును 2019లో 9మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి రిఫర్ చేసింది. 2020 మే 11న రివ్యూ పిటిషన్ల దశలో కూడా న్యాయపరమైన ప్రశ్నలను ప్రధాన ధర్మాసనానికి పంపించే అధికారం కోర్టుకు ఉంటుందని స్పష్టం చేసింది.

**ధర్మాసనం ముందున్న కీలక ప్రశ్నలు**

ఇక 2020లో రూపొందించిన ఏడు ప్రధాన న్యాయపరమైన ప్రశ్నల ఆధారంగానే ప్రస్తుత విచారణ సాగనుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు పరిధి ఎంత? ఆర్టికల్ 25 వ్యక్తిగత హక్కులు, ఆర్టికల్ 26 మత సంస్థల హక్కులు మధ్య సంబంధం ఏంటి? వంటి ప్రశ్నలను ధర్మాసనం పరిశీలించనుంది. అలాగే మత సమూహానికి చెందని వ్యక్తి పిల్ ద్వారా ఆచారాలను ప్రశ్నించవచ్చా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

## పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు

**కేంద్రమంత్రి : కిరణ్ రిజిజు ఫైర్**



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. పార్లమెంట్ సజావుగా సాగడం లోక్‌సభలో విపక్షనేతకు ఇష్టం లేదని ఆరోపించారు. కొన్ని ఎన్జీఓలు కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని రాహుల్‌కు భోదించాయని, అందుకే ఆయన సభను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీకి సభ సజావుగా సాగడం ఇష్టం లేదు. అందుకే ఆయన సభలో సమస్యలను సృష్టించడంపై ఆసక్తి చూపిస్తున్నారు. కాంగ్రెస్‌కు మంచి రోజులు వస్తాయని రాహుల్ గాంధీకి కొన్ని ఎన్జీఓలు బోధించాయి. కానీ వారికి ఎప్పటికీ మంచి రోజులు రావు. తదుపరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సీట్ల సంఖ్య మరింత తగ్గుతుంది. ప్రతిపక్షాలు సభను అడ్డుకోవడంపై పాలక కూటమికి (ఎన్డీఏ) ఎటువంటి సమస్య లేదు. ఎందుకంటే సభలో పరిస్థితిని చక్కదిద్దడానికి నేను అనేక ప్రయత్నాలు చేశాను. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్, మరికొంత మంది నేతలతో సభ సజావుగా జరగడం గురించి మాట్లాడాను. అని కిరణ్ రిజిజు తెలిపారు.

ప్రతిపక్షాల పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దని కాంగ్రెస్‌పై ఒత్తిడి ఉందని తెలిపారు. చిన్న పార్టీలు తమకు కేటాయించిన సమయాన్ని పార్లమెంట్‌లో ఉపయోగించుకోలేకపోతున్నాయి. అందుకే అవి రాహుల్ గాంధీపై అసంతృప్తిగా ఉన్నాయి. చిన్న పార్టీల్లో కొన్ని స్పీకర్‌పై విపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై సంతకం కూడా చేయలేదు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు సభ సజావుగా పనిచేయాలని కోరుకుంటున్నామని నాకు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా ఎన్నికల్లో ఓడిపోవడంతో నిరాశలో కూరుకుపోయింది. అని రిజిజు వ్యాఖ్యానించారు. గత నెల (జనవరి) 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అయితే ఈ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా సాగాయి. సభలో గందరగోళం నెలకొనడంతో లోక్‌సభ, రాజ్యసభ పలుమార్లు వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు మండిపడ్డారు.

# దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు

- మాదక ద్రవ్యాల రవాణాకు చెక్
- - రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్
- - ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు-
- సరిహద్దుల్లో అధునాతన టెక్నాలజీ
- - ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అంతం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది.

ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే కొత్త జాతీయ భద్రతా నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ సీసీటీవీ నెట్‌వర్క్‌ను సృష్టిస్తాం. వీటిని పర్యవేక్షించడానికి ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేస్తాం. ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తాం. దీనివల్ల డ్రగ్స్ నేరాలను రియల్ టైమ్‌లో పసిగట్టడం సులభమవుతుంది అని షా అన్నారు.

**సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత**

కేవలం అంతర్గత భద్రతే కాదు, సరిహద్దుల రక్షణపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని షా తెలిపారు. దేశంలోని ప్రతి భూ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను ఆధునీకరిస్తాం. నిఘా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఫెన్సింగ్ (కంచె), ఇతర మౌలిక సదుపాయా లను బలపరుస్తాం. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచుతాం. అక్రమ ప్రవేశాలకు ఇక ఆస్కారం ఉండదు అని తెలిపారు.అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టుల ఏరివేతపై స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. నక్సలిజం ఒకప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలకు విస్తరించి పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ సమస్య దాదాపుగా కొలిక్కి వచ్చింది. ప్రభావిత ప్రాంతాలను మావోయిస్టుల చెర నుంచి విడిపించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం. మార్చి 31, 2026 నాటికి దేశం నుంచి మావోయిస్టు హింసను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం. ఇది మన భద్రతా దళాలకు దక్కే అతిపెద్ద విజయం. అని అన్నారు.

**భద్రతకు స్వర్ణయుగం**

గత 12 ఏళ్ల కాలాన్ని (2014 నుంచి 2026 వరకు) భారత అంతర్గత భద్రత చరిత్రలో స్వర్ణయుగంగా అమిత్ షా అభివర్ణించారు. 2014కు ముందు దేశాన్ని కశ్మీర్ సమస్య, ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి, మావోయిస్టు హింస అనే మూడు ప్రధాన సమస్యలు వేధించేవి. ఈ మూడు సమస్యలు 3-4 దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడించాయి. కానీ ఆర్టికల్ 370 రద్దు తర్వాత పరిస్థితులు మారాయి. కశ్మీర్, ఈశాన్య భారతం, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో హింస 80 శాతం తగ్గింది. ఈ మూడు ప్రాంతాలు పూర్తిగా హింస రహితంగా మారే రోజు ఎంతో దూరంలో లేదు అని వివరించారు.

**ఈశాన్యంలో శాంతి పవనాలు**




ఈశాన్య రాష్ట్రాల్లో వచ్చిన మార్పులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తావించారు. అక్కడ 10,000 మందికి పైగా యువకులు ఆయుధాలు వీడి జనజీవన ప్రవంతిలో కలిశారు. 20కి పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగాం అని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తెచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల గురించి కూడా షా మాట్లాడారు. రాబోయే కాలంలో ఈ చట్టాలను సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయడంపైనే హోం శాఖ దృష్టి సారిస్తుంది. పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు దీనిపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తున్నాం. వారికి కావాల్సిన పరికరాలను సమకూరుస్తున్నాం అని చెప్పారు.

**ఢిల్లీ పోలీసులకు ప్రశంసలు**

దేశ రాజధాని రక్షణలో ఢిల్లీ పోలీసులు చూపుతున్న తెగువను మంత్రి అమిత్ షా కొనియాడారు. పార్లమెంట్ దాడి కేసు అయినా, ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు అయినా, ఢిల్లీ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం అద్భుతం. దేశ రక్షణలో వారు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. 2029 నాటికి దేశం ఎదుర్కొంటున్న అన్ని భద్రతా సవాళ్లను సమన్వయంతో, నిరంతర కృషితో అధిగమిస్తాం అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

# భారత్ విజయవంతంగా వికసిస్తున్న ఆర్థిక వ్యవస్థ

- ఏఐ సదస్సుకు అదే సరైన చోటు
- ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్
- బహుళ ధ్రువ ప్రపంచం సాకారంలో భారత్‌దే కీలక పాత్ర
- ఢిల్లీలో .కెగెతెర్ర సదస్సు హాజరవుతానని వెల్లడి

న్యూఢిల్లీ : భారత్ చాలా విజయవంతంగా వికసిస్తున్న ఆర్థిక వ్యవస్థ అని ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ అభివర్ణించారు. అంతర్జాతీయ వ్యవహారాలపై పెద్ద ప్రభావాన్ని చూపగల సత్తా భారత ఆర్థిక వ్యవస్థకు ఉందన్నారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు- 2026 లాంటి అంతర్జాతీయ స్థాయి కీలక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు భారతే సరైన చోటు అని ఆయన పేర్కొన్నారు. అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్న ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో భారత వార్తాసంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆంటోనియో గుటెరెస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు న్యూఢిల్లీ వేదికగా ప్రతిష్ఠాత్మకమైన ఏఐ ఇంపాక్ట్ సదస్సు- 2026 జరగబోతోందనే విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ కామెంట్స్ చేశారు.

**రెండు సూపర్ పవర్‌లకు పరిమితం కాకూడదు**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది యావత్ ప్రపంచానికి ప్రయోజనాన్ని చేకూర్చాలి. కేవలం అభివృద్ధి చెందిన దేశాలకో, రెండు సూపర్ పవర్‌లకో(అమెరికా, చైనా) అది పరిమితం కాకూడదు. ఏఐ ఎవరో కొందరి సొత్తు కాదు. అది యావత్ ప్రపంచానిది. ప్రపంచంలో ప్రతీచోటా, ప్రతీ ఒక్కరికీ ఏఐ టెక్నాలజీ ఉపయోగపడాలి. ఏఐ అనేది మానవాళి శ్రేయస్సు కోసం దోహదపడే సార్వత్రిక ఉపకరణంగా మారా లి. గ్లోబల్ సౌత్ పరిధిలోని దేశాలకూ ఏఐ ఫలాలు లభించా లి. ఈ సదస్సును నిర్వహిస్తున్నందుకు భారత్‌కు నా అభినం దనలు. ఇందులో పాల్గొనేందుకు నేను కూడా దిల్లీకి వెళ్తున్నాను. భారత్‌లో జరగనున్న సదస్సులో ఏఐ వినియోగంపై కూలంకషమైన చర్చలు జరుగుతాయి. ఏఐను వినియోగించే క్రమంలో ఎదురయ్యే సవాళ్లు, ముప్పులపైనా డిస్కషన్ జరుగు తుంది అని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరెస్ తెలిపారు.

**ఆ అంశంపై ప్రధాని మోదీతో చర్చిస్తా**

పారదర్శకంగా అన్ని దేశాలకు సమ ప్రాధాన్యత లభించాలంటే ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, అభివృద్ధిచెందుతున్న దేశాలకు బలంగా వాణిని వినిపించే అవకాశం లభించాలి. ప్రపంచంలో అభివృద్ధిచెందుతున్న దేశాలకు కేంద్ర బిందువుగా భారత్ కనిపిస్తోంది. ఈ అంశంపై నేను భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చిస్తాను. బహుళ ధ్రువ ప్రపంచం సాకారంలో భారత్ కీలక పాత్రను పోషిస్తుందనే ఆశాభావంలో నేను ఉన్నాను. భారత్‌కు వెళ్తున్నందుకు సంతోషంగా ఉంది. భారీ వైవిధ్యం, అద్భుత నాగరికత, సంస్కృతిలకు భారత్ నెలవు. గత కొన్ని శతాబ్దాల్లో ప్రపం చ వికాసంలో భారత్ పోషించిన పాత్రపై ప్రస్తుతం నేను కొన్ని పుస్తకాలు, నివేదికలను చదువుతున్నాను. క్రీస్తు పూర్వమే చైనా, ఆగ్నేయ ఆసియా, హిందూ మహాసముద్ర ప్రాంత దేశాలపైనా భారత నాగరికత, సంస్కృతిల ప్రభావం పడింది. రోమన్ సామ్రాజ్య కాలంలోనూ మధ్యధరా సముద్ర ప్రాంత దేశాలతో భారత్‌కు బలమైన వాణిజ్య అనుబంధం ఉండేది అని ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరెస్ తెలిపారు.

**నేను బహుళ ధ్రువ ప్రపంచాన్ని కోరుకుంటున్నాను**

ఈ ప్రపంచంలో రెండు అంశాలు జరగకుండా మనం అడ్డుకోవాలి. యావత్ ప్రపంచ వ్యవహారాలపై పెత్తనం ఒకే దేశం చేతిలో అస్సలు ఉండకూడదు. యావత్ ప్రపంచం రెండు సూపర్ పవర్‌ల మధ్య విభజితమై కూడా ఉండకూడదు. బహుళ ధ్రువ ప్రపంచాన్ని బలంగా కోరుకునే వ్యక్తుల్లో నేను కూడా ఒకడిని. బహుళ ధ్రువ ప్రపంచం ఏర్పడాలంటే అభివృద్ధిచెందుతున్న దేశాలకు వాణిజ్యం, టెక్నాలజీ, అంతర్జాతీయ సంబంధాలలో చాలాచాలా కీలకమైన పాత్రలను పోషించే అవకాశాలు లభించాలి. ఇటీవలే భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందమే అందుకు మంచి ఉదాహరణ. భారత్ వికాసాన్ని యావత్ ప్రపంచం గుర్తిస్తోంది. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రత్యేక సమూహాలుగా ఏర్పడుతున్నాయి. ఈ సమూహాల వల్లే నిజమైన బహుళ ధ్రువ ప్రపంచం దిశగా బాటలు పడుతున్నాయి. దీనివల్ల ఏదో ఒక దేశం పెత్తనానికి అవకాశం లేకుండా పోతోంది అని ఐరాస చీఫ్ చెప్పారు.

**భద్రతా మండలిలో సంస్కరణలు జరగాల్సిందే**

ప్రపంచ శాంతి, భద్రతల పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి విఫలం కావడం ఆందోళనకర అంశం. ప్రపంచ దేశాల మధ్య సైనిక ఘర్షణలను అది ఆపలేకపోతోంది. సరైన




నిర్ణయాలను తీసుకునే స్థితిలో ఐరాస భద్రతా మండలి లేదు. అందుకే దానిలో ప్రాథమిక సంస్కరణలు చేయాల్సిన అవసరం ఉంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాతి కాలం నాటి పరిస్థితులకు అనుగుణంగా ఏర్పడిన భద్రతా మండలి అది. కానీ మనకు నేటి పరిస్థితులకు అనుగుణమైన ఐరాస భద్రతా మండలి కావాలి. ప్రపంచ శాంతి, భద్రతల పరిరక్షణ కోసం సముచిత నిర్ణయాలను తీసుకునే రీతిలో భద్రతా మండలి నిర్మాణ స్వరూపం ఉండాలి అని ఆంటోనియో గుటెరెస్ పేర్కొన్నారు.




## కోరం లేక జహీరాబాద్, ఇంద్రేశం ఎన్నికలు నేటికి వాయిదా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, ఇంద్రేశం మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు కోరం లేకపోవడంతో నిన్న వాయిదా పడ్డాయి. సోమవారం జరగాల్సిన ఎన్నికలకు అవసరమైన సంఖ్యలో కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో అధికారులు ఎన్నికలను నేటికి వాయిదా వేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ రెండు మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇంద్రేశం మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు బీఆర్ఎస్ పార్టీ బీజేపీ సహకారం తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో జహీరాబాద్ మున్సిపాలిటీలో స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతుతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు గులాబీ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు జహీరాబాద్‌లో స్వతంత్రులను తమ వైపు తిప్పుకొనేందుకు కాంగ్రెస్ పార్టీ కూడా చర్యలు చేపడుతోంది. ఈ పరిణామాలతో రెండు మున్సిపాలిటీల్లో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. మంగళవారం జరిగే ఎన్నికల్లో ఏ పార్టీకి పీఠం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది.

### తెలంగాణ ప్రభుత్వము
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్ కర్నూల్ జిల్లా**

నెం. G2/139/2026 తేది.30-01-2026

**Gazette No.36/2026**

**భూసేకరణ పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము**

**ఫారం. 6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **బిజినపల్లి** మండలములోని **గంగారం** గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 మార్కండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.1.20** గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **మార్కండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 1.20 గుం॥ **భూమి మార్కండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: **గంగారం** మండలం: **బిజినపల్లి** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్ర సం ఖ్య | సర్వే నెం. ఎ స్. డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణాలు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 360 | లావుణి పట్టా | మెట్ట | 1.20 | రాత్లావత్ నార్య తండ్రి బీక్య (0.02)<br>రాత్లావత్ మోత్య తండ్రి బీక్య (0.02)<br>రాత్లావత్ దీప తండ్రి బీక్య (0.02)<br>ఆర్. ఢాక్య తండ్రి ధన్ సింగ్ (0.09)<br>ఆర్. నర్వ తండ్రి ధన్ సింగ్ (0.06)<br>ఆర్. లింబ్య తండ్రి ధన్ సింగ్ (0.06)<br>ఆర్. చంద్రు తండ్రి ధన్ సింగ్ (0.21)<br>ఆర్. లాల్ సింగ్ తండ్రి ధన్ సింగ్ (0.08)<br>ఆర్.రాము తండ్రి ధన్ సింగ్ (0.04)<br>ఆర్. బిచ్య తండ్రి గేగ్యా<br>ఆర్. సర్య తండ్రి రాంసింగ్<br>ఆర్. శంకర్ తండ్రి రాంసింగ్<br>ఆర్. జేత్య తండ్రి రాంసింగ్<br>ఆర్. రవి తండ్రి సామ్య<br>సిఎచ్. కాశన్న తండ్రి వెంకటయ్య<br>కె. సూర్యకాంతం భర్త ఎనోకు<br>పి. దేవదానం తండ్రి బాలయ్య<br>జి. బుచ్చన్న తండ్రి చంద్రయ్య<br>ఎస్. చంద్రశేఖర్ తండ్రి మల్లయ్య<br>జి. కృష్ణయ్య తండ్రి చంద్రయ్య<br>జి. మంజునాధ స్వామి తండ్రి పెద్ద మల్లయ్య<br>జి. ఆంజనేయులు తండ్రి పెద్ద మల్లయ్య<br>జి. భాస్కర్ తండ్రి పెద్ద మల్లయ్య<br>పి. రత్నయ్య తండ్రి భీమయ్య<br>కె. మల్లస్వామి తండ్రి రాములు<br>ఆర్. చాంది భర్త నార్య<br>ఆర్. గోమ్లీ భర్త లింబ్య<br>జి. నాగరాజు తండ్రి హన్మంతు<br>ఆర్. హర్య తండ్రి కాస్న<br>ఆర్. చిన్నమ్మ భర్త చంద్య<br>ఆర్. సాలి భర్త రాము<br>ఆర్. శంకర్ తండ్రి వస్య<br>దేవ్లా తండ్రి రాంసింగ్<br>ఆర్. చంద్రు తండ్రి ధన్ రాజు<br>ఆర్. రెడ్యా తండ్రి కస్నా<br>జి. చంద్రయ్య తండ్రి బాలయ్య<br>జి. శ్రీశైలం తండ్రి బాలయ్య<br>జి. శివరాములు తండ్రి పెద్ద రాములు<br>నాను తండ్రి రాంసింగ్<br>జి. వెంకటయ్య తండ్రి పెద్ద భీమయ్య<br>జి. బంగారి తండ్రి పెద్ద భీమయ్య<br>జి. నాగయ్య తండ్రి నర్సింహ్మా<br>సిఎచ్. నీలమ్మ భర్త వెంకటస్వామి<br>పర్వతాలు తండ్రి రాములు<br>భీమయ్య తండ్రి రాములు<br>ఆర్. హన్మంతు తండ్రి గేన్యా | 469 | 59 | 463 | 480/1 | లేవు | లేవు | లేవు | 3 |
| | మొత్తం | | | 1.20 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములోగా **ప్రత్యేక ఉప కలెక్టరు యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే) యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు | సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు | సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.1130 /LA-PP/ADVT/PUB/2025-26

# పదవుల కోసం ఎలా దిగజారవచ్చో కాంగ్రెస్, బీజేపీ చూపించాయి

- అధికారం కోసం జెండాలు, అజెండాలను పక్కనపెట్టారు ● మార్పు అంటే బీజేపీతో కాంగ్రెస్ జతకట్టడమేనా? ● బీజేపీ, కాంగ్రెస్ కలిసిపోయి సింగిల్‌టీమ్‌గా మారిపోయాయి ● కాంగ్రెస్, బీజేపీ ఫెవికాల్ బంధం అని మున్సిపల్ ఫలితాలతో తేలిపోయింది ● ఢిల్లీలో కొట్టుకున్నట్లు చేస్తూ.. గల్లీలో చేతులు కలుపుకుంటున్నారు ● బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో అధికారం కోసం జెండాలు అజెండాలను పక్కనపెట్టి అధికార పీఠం కోసం ఎంతలా దిగజార్చవచ్చో కాంగ్రెస్, బీజేపీలు తాజాగా నిరూపించాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్ రావు అన్నారు. మార్పు అంటే బీజేపీతో జతకట్టడమేనా? ఇదేనా మీరు తెస్తానన్న మార్పు అని నిలదీశారు. గత 12 ఏండ్లుగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి బీ-టీమ్ అని కాంగ్రెస్, కాంగ్రెస్ కి బీ టీమ్ అని బీజేపీ చెప్పినవన్నీ పచ్చి అబద్దాలు అని, ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్ అని నిరూపించాయి. బీజేపీతో కలిసి సింగిల్ టీమ్ గా మారిపోయింది. ఈ అపవిత్ర కలయిక, ఈ అనైతిక పొత్తు ప్రజలు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉన్న ఫెవికాల్ బంధం ఈరోజు మున్సిపల్ ఫలితాలతో మరోసారి స్పష్టమైంది. కేవలం బీఆర్ఎస్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ రెండు పార్టీలు సిద్ధాంతాలను గాలికొదిలేశాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు ఒకటేనని ఈ మున్సిపల్ ఫలితాలు మరోసారి రుజువు చేశాయి. ఢిల్లీలో కొట్టుకున్నట్టు.. గల్లీలో మాత్రం చేతులు కలుపుతూ వాటాలు వేసుకొని పదవులు పంచుకుంటున్నారు. దీనికి అలియాబాద్, అమన్ గల్,మెదక్, నర్సాపూర్ ఫలితాలే ప్రత్యక్ష సాక్ష్యం. రేవంత్ రెడ్డి గారు.. మీరు నడిపేది కాంగ్రెస్ సర్కారా? బీజేపీ సర్కారా? బీజేపీ టీడీపీతో కూడిన సంకీర్ణ సర్కారా? అలియాబాద్ నుంచి అమన్‌గల్ దాకా.. మెట్‌పల్లి నుంచి మెదక్ దాకా మీరు సాగిస్తున్న ఈ చీకటి ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒంటరిగా బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా లేదు. అందుకే సిగ్గు వదిలేసి బీజేపీతో కుమ్మక్కైంది. రెండు జాతీయ పార్టీలు బీఆర్ఎస్ ను నిలువరించి అధికారాన్ని చేపట్టడానికి ఏదో ఒక విధంగా ఫలితాలను తారుమారు చేస్తూ మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నాయి..

రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఏమో దేశమంతా బీజేపీ మీద పోరాటం చేస్తే.. ఇక్కడ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఏమో బీజేపీతో జత కడుతున్నది.

రాహుల్ గాంధీ గారు.. మీరు ఢిల్లీలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు. దానికి ఈ పొత్తులే సాక్ష్యం.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డిని, బండి సంజయ్‌ను సూటిగా ప్రశ్నిస్తున్నాను.. మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నికకు బీజేపీ పార్టీ కాంగ్రెస్‌తో కలిసింది మీకు తెలియదా? తెలిసే చేశారా? ఢిల్లీలో పెద్దలు కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటారు.. ఇక్కడ మీరేమో కాంగ్రెస్ యుక్త్ బీజేపీ అని నిరూపిస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న బలాన్ని చూసి భయపడే మీరు ఈ కుట్రలకు తెరలేపారు. సింగిల్ గా మా పార్టీని ఎదుర్కొనే దమ్ములేక.. రెండు జాతీయ పార్టీలు ఒక్కటై, బీఆర్ఎస్ మీద దాడి చేస్తున్నాయి. ఇది మా విజయానికి నిదర్శనం కాక మరి ఏమిటి.

బీఆర్ఎస్ అత్యధిక వార్డులు గెలుచుకున్న చోట్ల కూడా కుట్రలు చేసి పదవులు దక్కించుకున్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్ పదవి కాంగ్రెస్ తీసుకుని, వైస్ చైర్మన్ పదవి బీజేపీకి ఇచ్చారంటే ఇంతకంటే దిగజారుడు రాజకీయం మరొకటి ఉంటుందా?

ఒక పక్క నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎంఐఎంతో పొత్తు పెట్టుకుంటారు. మరోపక్క ఉత్తర తెలంగాణలో బీజేపీతో జతకడతారు. ఇదేనా ప్రజా పాలన. సిర్పూర్ కాగజ్‌నగర్‌లో, మెట్‌పల్లిలో కూడా ఇదే తంతు. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను బీజేపీ కాంగ్రెస్ పంచుకోవడం రాష్ట్ర ప్రజలే కాదు దేశ ప్రజలు కూడా గమనిస్తున్నారు.

**నర్సాపూర్‌లో కాంగ్రెస్ చైర్మన్– బీజేపీ వైస్ చైర్మన్**

నర్సాపూర్ లో కాంగ్రెస్ చైర్మన్ – బీజేపీ వైస్ చైర్మన్...సిర్పూర్ కాగజ్‌నగర్ లో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ (11 సీట్లు) ఉన్నా.. కాంగ్రెస్, బీజేపీలు కలిసి అధికార పీఠాన్ని హైజాక్ చేశాయి. అలియాబాద్ లో బీజేపీకి ఉన్న 3 సీట్ల మద్దతుతో కాంగ్రెస్ చైర్మన్ సీటు దక్కించుకుంది.

మెట్‌పల్లిలో విచిత్రం ఏంటంటే.. బీజేపీకి అధికారం దక్కేలా కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది.

అమన్ గల్.. ఇక్కడ కూడా బీజేపీ, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం నడిచింది.

కాంగ్రెస్ బీజేపీ ఫెవికాల్ బంధాన్ని చూడలేక కొన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లో ఓటింగ్ కి దూరంగా ఉన్నాం.అని అన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ

- తెలుగు రాష్ట్రాల మధ్య సమన్వయంతో సాగుదాం ● ఆంధ్రాలో కలిసిన 5 పంచాయతీలను తిరిగి తెలంగాణాకు ఇవ్వండి ● తిరుమలలో తెలంగాణకు 5 ఎకరాల స్థలం కేటాయించండి ● ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించండి ● ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85% నిధులను విడుదల చేయండి ● సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేయండి ● భద్రాచలం కరకట్ట ఆంధ్రప్రదేశ్ లో భాగానికి మరమ్మతులు చేపట్టండి ● సీఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల కీలక చర్చలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించి పలు కీలక విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. పునర్విభజనలో తలెత్తిన పరిపాలనా సమస్యల నుంచి సాగునీటి ప్రాజెక్టులు, దేవస్థానాల అభివృద్ధి, రైల్వే లైన్ల నిర్మాణం వరకు విస్తృత అంశాలపై మంత్రి విజ్ఞప్తులు చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య సమన్వయం పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.

**పునర్విభజనలో కలిసిన 5 గ్రామాలు... తెలంగాణలో విలీనం చేయాలి**

రాష్ట్ర విభజన సమయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న యేటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామపంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో కలిసిపోయిన విషయాన్ని మంత్రి సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

భౌగోళికంగా ఇవి తెలంగాణ ప్రాంతాల మధ్యలో ఉండటంతో ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. జిల్లా కేంద్రాలకు చేరుకోవడానికి దాదాపు 8 గంటలు ప్రయాణించాల్సి వస్తోందని, అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, పన్నులు, పరిపాలనా అనుసంధానం లోపం, భద్రతా సమస్యలు గిరిజన ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు.

గోదావరి నది, అటవీ ప్రాంతాల మధ్య ఈ గ్రామాలు ఎంక్లేవ్‌లా మారిపోయాయని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

**భద్రాచలం దేవస్థాన పరిపాలనలో ఇబ్బందులు**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన కొంత భూభాగం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉండటంతో దేవస్థానం పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి తెలిపారు. భక్తులకు మెరుగైన సేవలు



అందించాలంటే ఈ గ్రామాల విలీనం కీలకమని అభిప్రాయపడ్డారు.

**పెద్దవాగు ప్రాజెక్ట్‌కు 85:15 నిష్పత్తిలో నిధులు**

ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మత్తులు అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో 13,640 ఎకరాలు (85.25%) ఆంధ్రప్రదేశ్‌లో, 2,360 ఎకరాలు (14.75%) తెలంగాణలో ఉన్నాయని వివరించారు.

ప్రాజెక్ట్ పునరుద్ధరణకు రూ.92.20 కోట్ల వ్యయం అంచనా వేయబడిందని, రెండు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల జీవనాధారం ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడినందున తక్షణ ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**భద్రాచలం వరద రక్షణ కరకట్టకు తక్షణ మరమ్మత్తులు**

ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్న గోదావరి వరద రక్షణ కరకట్టలో 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్న అంశాన్ని మంత్రి ప్రస్తావించారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి రక్షించేందుకు నిర్మించిన ఈ కరకట్టలో ఏర్పడిన నష్టం భవిష్యత్తులో ప్రమాదానికి దారితీయొచ్చని హెచ్చరించారు.

విభజన అనంతరం ఆ భాగం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో నిర్వహణలో సమస్యలు తలెత్తాయని తెలిపారు. ఇప్పటికే తెలంగాణ ఇరిగేషన్ అధికారులు ఆంధ్రప్రదేశ్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. వెంటనే సాంకేతిక పరిశీలన చేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ ప్రారంభించాలని కోరారు.

**ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి విజ్ఞప్తి**

ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి గుర్తింపు పూర్తయిందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు. స్థానిక భక్తుల దీర్ఘకాలిక ఆకాంక్షను నెరవేర్చే దిశగా ప్రభుత్వం సహకరించాలని అభ్యర్థించారు.

**తిరుమలలో తెలంగాణకు 5 ఎకరాల స్థలం**

తిరుమలలో తెలంగాణ భక్తుల కోసం ప్రత్యేక యాత్రికుల భవనం నిర్మాణానికి సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో వసతి కొరత తగ్గి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించవచ్చని పేర్కొన్నారు.

రైల్వే లైన్ల నిర్మాణానికి సహకారం కోరిన మంత్రి సత్తుపల్లి--కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి--అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ లైన్లు అమలులోకి వస్తే వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు.

**సమన్వయంతో ముందుకు...**

సాగునీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు, మౌలిక వసతుల విస్తరణలో రెండు రాష్ట్రాలు పరస్పర సహకారం, సమన్వయంతో ముందుకు సాగితే వేగవంతమైన పురోగతి సాధ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీని దెబ్బతీసేందుకు అనైతిక పొత్తులు

- నిజామాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటయ్యాయి ● త్వరలోనే ఈ ఫలితాన్ని తిరగరాస్తాం ● ఎంపీ ధర్మపురి అరవింద్

నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటయ్యాయని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. బీజేపీని దెబ్బతీసేందుకు సిద్ధాంతాలను పక్కనబెట్టి ఈ మూడు పార్టీలు అనైతిక పొత్తు పెట్టుకున్నాయని ఆయన ధ్వజమెత్తారు.సోమవారం నగర మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ తీరును, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా-ఈ కారు రేసు వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని అరవింద్ ప్రశ్నించారు. ఒకవైపు విమర్శలు చేస్తూనే, మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థులను కాంగ్రెస్ వాహనాల్లో ఎక్కించుకుని తీసుకురావడం వెనుక ఉన్న మర్మమేమిటని ఆయన నిలదీశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఎందుకు మద్దతు ఇచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ఈ ఎన్నిక ప్రక్రియలో కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారని ఎంపీ ఆరోపించారు. “కొందరు పోలీసులు రాజకీయ రంగు పూసుకుని మరీ పనిచేశారని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థిని కాంగ్రెస్ వ్యానులో కూర్చోబెట్టి తీసుకురావడంలో పోలీసుల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది” అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శించారు.

స్వల్ప తేడాతో విజయం.. ఇది శాశ్వతం కాదు

బీజేపీ అభ్యర్థి స్రవంతి రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి కేవలం మూడు ఓట్ల స్వల్ప తేడాతో విజయం సాధించారనీ పేర్కొన్నారు.అలాగే



ఎంఐఎం అభ్యర్థి, బీజేపీ అభ్యర్థి బంటు రాముపై గెలవడం వెనుక కాంగ్రెస్ వ్యూహం ఉందని విమర్శించారు. ఈ ఎన్నిక ఫలితం ముగిసిపోయిన అధ్యాయం కాదు. ఈ బాడీ గడువు ముగియక ముందే, ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తాం. ప్రజాక్షేత్రంలో అక్రమ పొత్తులను ఎండగడతాం” అని అరవింద్ హెచ్చరించారు. గెలిచిన మేయర్, డిప్యూటీ మేయర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల నమ్మకమే గెలిచింది.. మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..



- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం ● 90--95 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిపత్యం ● ఖమ్మం జిల్లాలో ఏకపక్ష గెలుపు ● మధిరను మోడల్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యం : భట్టి

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు.

అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు.

ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ‘డెవలప్మెంట్ కమిటీ’ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. “నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్” (రాజకీయాలు పక్కనపెట్టి కేవలం అభివృద్ధి) అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### తెలంగాణ ప్రభుత్వము
**ఎక్స్ట్రార్డినరి**
**పబ్లిష్ అథారిటీ**

**గెజిట్ నెం. 10/2026**

సంఖ్య. G2/835/25 తేది.17-01-2026

**భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము**

**ఫారం. VII**
**(Declaration) రూఢీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **బిజినపల్లి** మండలములోని **గంగారం** గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 మార్కండేయ లిఫ్ట్ యొక్క పోలెపల్లి కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.2.39** గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **మార్కండేయ లిఫ్ట్ యొక్క పోలెపల్లి కెనాల్** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు మార్కండేయ లిఫ్ట్ యొక్క పోలెపల్లి కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 2.39 గుం॥ **భూమి మార్కండేయ లిఫ్ట్ యొక్క పోలెపల్లి కెనాల్** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: **గంగారం** మండలం: **బిజినపల్ల** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్ర సం ఖ్య | సర్వే నెం. ఎ స్. డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణాలు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 525 | పట్టా | మెట్ట | 0.04 | రాత్లావత్ శ్రీను తండ్రి హర్య (0.04)<br>ఆర్. గామ్లు భర్త మెగ్య<br>ఆర్. రాందాస్ తండ్రి లక్య<br>ఆర్. కిషన్ తండ్రి లక్య<br>ఇ. బద్య తండ్రి తోడ్య<br>ఇ. రాములు తండ్రి బీక్య<br>ఇ. మత్రు తండ్రి బీక్య<br>ఆర్. లక్ష్మణ్ తండ్రి హర్య<br>ఆర్. రాము తండ్రి హర్య<br>ఆర్. మాని భర్త హర్య<br>మోతిలాల్ తండ్రి సక్రు<br>ఇ. వాలి భర్త సంకు<br>ఇ. శాంతి భర్త ఇ. హర్య<br>ఇ. హన్మ్య తండ్రి జుమ్య<br>ఇ. రంజ తండ్రి జుమ్య<br>ఇ. రెడ్య తండ్రి జమ్య<br>ఇ. కుమార్ తండ్రి పాండు<br>ఇ. పవన్ తండ్రి పాండు<br>ఇ. హుమ్లు తండ్రి తోడ్య<br>కె. చిట్టెమ్మ భర్త పాండు | × | 117 | 524 | × | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 480 | లావుణి పట్టా | మెట్ట | 0.08 | ఇస్లావత్ మత్ర్య తండ్రి భీక్య (0.08)<br>ఎ. సక్రు తండ్రి తావురు<br>బి. పార్వతమ్మ భర్త వెంకటయ్య<br>పి. హస్లి భర్త లచ్యాపి.<br>మత్య తండ్రి బాపుసింగ్<br>నార్య తండ్రి సోంలా<br>ఎ. సక్రు తండ్రి ఇచ్య<br>ఎ. అంజి తండ్రి జేత్య<br>ఎ. తారాసింగ్ తండ్రి సేవ్య<br>ఆర్. భోజ్య తండ్రి హన్మ్య<br>ఎ. దేవి భర్త గోప్య<br>ఆర్. సోని భర్త బాషా<br>ఆర్. రెడ్య తండ్రి హన్మ<br>ఆర్. బద్య తండ్రి హన్మ<br>ఆర్. మత్య తండ్రి వసురాం<br>ఇ. సిరియా తండ్రి సేవ్య | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 526 | పట్టా | మెట్ట | 0.14 | గూళ్ళ వెంకటేష్ తండ్రి హుసేనయ్య (0.14)<br>గూళ్ళ శ్రీనివాసులు తండ్రి పెద్ద బాల పీరు<br>గూళ్ళ కృష్ణయ్య తండ్రి వెంకటయ్య<br>గూళ్ళ బాలయ్య తండ్రి పెద్ద బాలపీరు<br>గూళ్ళ చిన్న వెంకటయ్య తండ్రి పెద్ద బాల పీరు<br>గూళ్ళ లక్ష్మమ్మ భర్త వీరస్వామి<br>చంద గోపాల్ తండ్రి రాములు<br>సంద శ్రీశైలం తండ్రి చింద చిన్న అంజయ్య<br>సంద వెంకటయ్య తండ్రి సందచిన్నఅంజనయ్య<br>చంద శ్రీనివాసులు తండ్రి పాపయ్య<br>చంద పెద్ద అంజనయ్య తండ్రి రామయ్య<br>ఆర్. పవన్ తండ్రి మెగ్యగూళ్ళ<br>పెద్ద వెంకటయ్య తండ్రి పెద్దబాల పీరుచంద రవి తండ్రి కొండయ్యసంద<br>బూపాల్ తండ్రి తిరుపతయ్య<br>సంద తిరుపతయ్య తండ్రి కొండయ్య<br>ఆర్. శంకర్ తండ్రి మెగ్యసంద<br>పవన్ కుమార్ తండ్రి రామస్వామి<br>సంద అంజనేయులు తండ్రి వెంకటయ్య<br>చంద శ్రీనివాసులు తండ్రి పాపయ్య<br>సంద కార్తికేయ సిద్ధార్థ తండ్రి తిరుపతయ్య<br>ఆర్. మేగ్య తండ్రి లక్య | - | - | - | - | లేవు | లేవు | బోరు<br>పైప్ లైన్ | 1<br>1 |
| 4 | 527 | పట్టా | మెట్ట | 0.15 | సంద గోపాల్ తండ్రి రాములు (0.04)<br>ఈర్ల ప్రహ్లాద్ తండ్రి ఆంజనేయులు (0.05)<br>ఈర్ల అంజనమ్మ భర్త ఆంజనేయులు (0.06)<br>చంద శ్రీనివాసులు తండ్రి పాపయ్య<br>గూళ్ళ లక్ష్మమ్మ భర్త వీరస్వామి<br>చందరవి తండ్రి కొండయ్య<br>సంద భూపాల్ తండ్రి తిరుపతయ్య<br>సంద శ్రీశైలం తండ్రి చంద చిన్న॥ అంజనయ్యసంద<br>వెంకటయ్య తండ్రి చిన్న అంజనయ్య<br>చంద పెద్ద అంజనయ్య తండ్రి రామయ్య<br>చందపవన్ కుమార్ తండ్రి రామస్వామి<br>సంద లక్ష్మమ్మ భర్త రామస్వామి<br>సంద ఆంజనేయులు తండ్రి వెంకటయ్య<br>సంద కార్తికేయ సిద్ధార్థ తండ్రి తిరుపతయ్య | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 529 | పట్టా | మెట్ట | 0.12 | అంగోతు సీతమ్మ భర్త సాబ్య (0.03)<br>అంగోతు దేవి భర్త బాచ్య నాయక్(0.09)<br>యం. నన్కు తండ్రి బద్రు<br>ఎ.తిరుపతి తండ్రి ఎ. శంకర్<br>ఎ. బిక్య తండ్రి బి. శంకర్<br>దేవి భర్త బిచ్చ నాయక్ | - | - | - | - | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 6 | 531 | పట్టా | మెట్ట | 1.00 | గూళ్ళ పెద్ద వెంకటయ్య తండ్రి బాలపీరు(0.07)<br>అంగోతు శంకర్ తండ్రి బాచ్య నాయక్(0.12)<br>అంగోతు కృష్ణ తండ్రి బాచ్య నాయక్(0.12)<br>అంగోతు బాచ్య నాయక్ తండ్రి దేవ్యా నాయక్ (0.09)<br>ఎ. కృష్ణ తండ్రి నర్సింగ్యా<br>ఎ. అంజి తండ్రి జేత్య<br>ఎ. విజయ భర్త సంతోష్<br>ఉ. బాలపీరు తండ్రి కొండయ్య<br>ఉ. దేవి భర్త గోప్య<br>ఎ. మారోని భర్త బిచ్యా<br>ఉ. నర్సింహ్మా తండ్రి కొండయ్య<br>ఎ. పీర్యా తండ్రి దేన్య<br>ఎ. లక్ష్మి భర్త జాను<br>ఆర్. హీరి భర్త మాన్య | విబి | 529 | 532 | 94 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 530 | పట్టా | మెట్ట | 0.26 | అంగోతు హేమ్లా పెద్ద తండ్రి ఢాక్య (0.26)<br>ఎ. కృష్ణ తండ్రి నర్సింగ్యా<br>ఎ. లక్ష్మ భర్త నర్సింగ్య<br>ఎ. అంజి తండ్రి జేత్య<br>ఎ. దేవి భర్త గోప్య<br>ఎ. బిచ్చా తండ్రి దేన్య<br>ఎ. పీర్య తండ్రి దేన్య<br>ఆర్. హీరి భర్త మాన్య<br>ఎ. హర్య తండ్రి జాను | విబి | 94 | 531 | 480/1 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 2.39 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్య మైనచో, ఆ ఖనిజాలు ప్రాజక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే) యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు | సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు | సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.1154/LA-PP/ADVT/PUB/2025-26







# వికసిత్ భారత్‌లో

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్

**50 దేశాల నుంచి మంత్రులు, ప్రతినిధులు హాజరు**

**బహుళ ధ్రువ ప్రపంచానికి నాంది పలుకే అవకాశం**

**ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఆర్థిక రంగం, పాలన లో ఏఐ**

**పటిష్టమైన ఐటీ రంగం, భారీ స్థాయిలో ఇంటర్నెట్ వినియోగదారులున్న భారత్‌పై ప్రస్తుతం టెక్ దిగ్గజాలు అనేక ఆశలు పెట్టుకున్నాయి. మరికొన్ని రోజుల్లో ఢిల్లీలో జరగనున్న ఏఐ సమిట్‌లో పాల్గొనేందుకు అమెరికా సిలికాన్ వ్యాలీకి చెందిన అతిరథ మహారథులు అందరూ హాజరవుతున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్, ఎన్‌విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్, ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమాడే, గూగుల్ డీప్ మైండ్ సీఈఓ డెమిస్ హసాబిస్, మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్, మెటా చీఫ్ ఏఐ సైంటిస్టు క్రిస్టియానో తదితరులు ప్రధాని మోదీ ప్రసంగానికి హాజరుకానున్నారు ఈ సమ్మిట్ గురించి మరిన్ని వివరాలలోకి వెళితే....**

మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేడుకకు భారత్ లో జరుగుతోంది. టెక్నాలజీ యుగంలో అత్యంత కీలక ఆవిష్కరణగా భావిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఇంపాక్ట్ సమ్మిట్ ది. మూడు రోజుల పాటు భారత్ మండపంలో ఈ కార్యక్రమాన్ని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. . ప్రపంచంపై కృత్రిమ మేధ చూపుతున్న ప్రభావం, భవిష్యత్ సవాళ్లు, ఆవిష్కరణలు తదితర వాటిపై ఈ సమ్మిట్ చర్చకు తెరలేపింది. . దీనికి దాదాపు 50 దేశాల నుంచి మంత్రులు, అధికారులు హాజరవుతున్నారు. . అలాగే గూగుల్, ఓపెన్ ఏఐ, ఎన్విడియా తదితర టెక్ జెయింట్స్ ఫౌండర్లు, సీఈవోలు రానున్నారు. స్టార్టప్స్, అకడమికల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్స్, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ప్రతినిధులు, అంతర్జాతీయ భాగస్వాములు మూడు రోజుల పాటు పాల్గొననున్నారు.

### పీపుల్, ప్లానెట్, ప్రోగ్రెస్..

సమ్మిట్ కోసం 70వేల చ.కి.మీ వైశాల్యంలో 10 ఎరీనాలు ఏర్పాటు చేశారు. అలాగే 13 కంట్రీ పెవిలియన్స్ అందుబాటులోకి తెచ్చారు. వీటిలో ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్, సెర్బియా, ఎస్తోనియా, తజకిస్థాన్, ఆఫ్రికా పెవిలియన్స్ ఉంటాయి.

### ఆవిష్కరణలు, ఆలోచనల వేదిక

ఏఐ సమ్మిట్ను పీపుల్, ప్లానెట్, ప్రోగ్రెస్ మూడు సూత్రాల ఆధారంగా నిర్వహిస్తారు. హ్యూమన్ క్యాపిటల్, ఇల్యూషన్ ఫర్ సోషల్ ఎంపవర్మెంట్, సేఫ్ అండ్ ట్రస్టెడ్ ఏఐ, సైన్స్, రెజిలెన్స్ఇన్నోవేషన్స్ ఎఫిషియన్సీ, డెమోక్రసీ ఏఐ రీసోర్సెస్, ఏఐ ఫర్ ఎకనమిక్ డెవలప్మెంట్ అండ్ సోషియల్ గుడ్ అనే ఏడు చక్రాలుగా ఏఐని విభజించారు. వీటికి సంబంధించిన ఆవిష్కరణలు, ఆలోచనలు, భవిష్యత్ కార్యక్రమాలను పంచుకుంటారు.

### 3,250 మంది ప్రముఖులు, నిపుణులు

మొత్తం 500కు పైగా సెషన్స్ నిర్వహిస్తారు. 3,250 మంది ప్రముఖులు, నిపు ణులు మాట్లాడతారు. సమ్మిట్కు దేశవిదేశాల నుంచి 2.5లక్షల మందికిపై గా సందర్శకులు వస్తారని భావిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని వివిధ స్టార్ హోటల్స్లో రూమ్స్ అన్నీ ఫుల్ అయ్యాయి. ఈ కార్యక్రమం ద్వారా భారత్ అంత ర్జాతీయ స్థాయిలో ఏఐకి హబ్గా మారుతుందని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తోంది.

### మారుతున్న మార్కెట్ పరిస్థితులు

ఏఐకి మంచి డిమాండ్ ఉన్న మార్కెట్‌లల్లో అమెరికా, చైనాల తరువాతి స్థానం భారత్‌దే. అమెరికా కంపె నీలకు ఇప్పటికే చైనా తలుపులు దాదాపుగా మూ సుకు పోయాయి. దీంతో, వాటి దృష్టి భారత్‌వైపునకు మళ్లింది. భారతీయుల సగటు ఏఐ వినియోగం తక్కువగా ఉన్నప్పటికీ ఇక్కడి జనాభా దృష్ట్యా టెక్ కంపెనీలకు కళ్లు చెదిరే ఆదాయం లభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీంతో, ఆంత్రోపిక్, ఓపెన్ ఏఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రధాన టెక్ కం పెనీలు అన్నీ భార త్‌లో కార్యకలా పాలను వేగంగా విస్తరి స్తున్నాయి.ఇక దేశంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు భారత్ ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకునేందుకు ఏఐ హార్డ్‌వేర్ సంస్థలు కూడా రంగంలోకి దిగాయి. ప్రముఖ జీపీయూ చిప్‌ల తయారీ సంస్థ ఎన్‌విడియా భారత్‌వైపు దృష్టిసారించింది.

*ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు భారత్కు రావడం మా దేశానికి గర్వకారణం. ఇది భారత యువత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిస్తోంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అలాగే ప్రపంచ అభివృద్ధికి భారత్ సహకారాన్ని అందిస్తోందనడానికి ఈ సమ్మిట్ మరింత రుజువు చేస్తుంది*

*– ప్రధాని మోదీ*



### డేటాపై ఆశలు

ఏఐ సాంకేతికతకు డేటా అత్యంత కీలకం. ఈ డేటా ఆధారంగానే ఏఐ తనని తాను మెరుగుపరుచుకుంటుంది. వాస్తవప్రపంచంలోని సమాచారం ఆధారం ఏఐకి శిక్షణ ఇస్తేనే అవి రాటుదేలతాయి. జనాలకు ఉపయోగపడే రీతిలో సేవలు అందిస్తాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న డేటాలో 20 శాతం భారత్ నుంచే వస్తోంది. భారత్‌లో ఏకంగా 700 మిలియన్‌ల మంది ఇంటర్నెట్ యూజర్లు ఉన్నారు. పలు రకాల భాషలు మాట్లాడే వారు, విభిన్న నేపథ్యాలు ఉన్న వారు భారత్‌లో భారీ స్థాయిలో ఉంటారు. ఇక్కడ ఏఐ వర్క్‌ఫోర్స్ ప్రపంచంలోనే అత్యధికం. ఇంతమంది నిత్యం తమ కార్యకలాపాల ద్వారా సృష్టించే డేటాతో ఏఐ మోడల్స్‌కు తిరుగులేని స్థాయిలో శిక్షణ ఇవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీంతో, ఏఐ కంపెనీలకు భారత్ ప్రధాన కార్యక్షేత్రంగా మారింది. ఇక్కడ నెగ్గుకొస్తే చాలు.. ఎంతటి విస్తృతస్థాయిలో అయినా ఏఐ సాంకేతికతను నిర్మించొచ్చన్న అభిప్రాయం టెక్ వర్గాల్లో ఉంది. ఇలా అన్ని రకాలుగా ఏఐ అభివృద్ధికి కీలకంగా మారిన భారత్‌కు టెక్ కంపెనీలు పరుగులు పెడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

### మార్గదర్శకాలు

ఐదు రోజుల పాటు జరుగుతున్న ఈ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026కు ముందుగా కేంద్ర ప్రభుత్వం కృత్రిమ మేధస్సు (ఏఐ)కు సంబంధించి తొలి సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. కొత్త చట్టం



తీసుకురాకుండానే, ఇప్పటికే ఉన్న చట్టాలు, సూత్రాల ఆధారంగా ఏఐ వాడకంలో రిస్కులు, పక్షపాతం, దుర్వినియోగాన్ని అడ్డుకునేలా ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించింది. ఇన్నోవేషన్‌కు అడ్డుకాకుండా భద్రతలు ఉండాలన్న ఉద్దేశంతో రూపొందించిన ఈ మార్గదర్శకాలు ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఆర్థిక రంగం, పాలన వంటి కీలక విభాగాల్లో ఏఐ ఎలా అభివృద్ధి చేయాలి, ఎలా ఉపయోగించాలన్నదాన్ని వివరిస్తున్నాయి.

విశ్వాసమే పునాది, ప్రజలే కేంద్రం, నియంత్రణకన్నా నూతనత, న్యాయం–సమానత్వం, బాధ్యత, అర్థమయ్యేలా రూపకల్పన, భద్రత–స్థిరత్వం వంటి ఏడు సూత్రాలపై ఈ విధానం ఆధారపడి ఉంది.

**వెంకటేశ్వర దాస్ కల్చరల్ రిపోర్టర్**
**విశాఖపట్నం – 99892 65111**





## ఆదాయంపై కన్ను

ఏఐ అభివృద్ధి కోసం టెక్ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. ఇందుకు తగినట్టు ఆదాయం పెంచుకోవాలన్న ఒత్తిడి కంపెనీలపై పెరుగుతోంది. ఇప్పటికే ఏఐ సంస్థలు పలు ఏఐ ఉత్పత్తులను సిద్ధం చేశాయి. భారత ఐటీ కంపెనీల్లో తమ ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని ఏఐ కంపెనీలు నమ్ముతున్నాయి. దీంతో, భారత్‌కు క్యూకడుతున్నాయి.

ఏఐ చట్టం కాకుండా, టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా సమీక్షలు ఏఐ నిర్ణయాలు మనుషుల నిర్ణయాలకు తోడ్పడేలా ఉండాలి, వివక్షకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి అన్నదే ప్రధాన లక్ష్యంగా పేర్కొంది. ఇప్పటికే ఐటీ నిబంధనలు, డేటా పరిరక్షణ చట్టాలు, క్రిమినల్ చట్టాల ద్వారా అనేక ఏఐ రిస్కులు కవర్ అవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అందుకే ప్రత్యేక ఏఐ చట్టం కాకుండా, టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా సమీక్షలు,



అవసరమైన సవరణలకే ప్రభుత్వం మొగ్గు చూపింది. ఏఐ పాలన కోసం జాతీయ స్థాయి సంస్థల ఏర్పాటు కూడా ప్రతిపా దించారు. మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయానికి ఏఐ గవర్నెన్స్ గ్రూప్, నిపుణుల సలహాల కోసం టెక్నాలజీ–పాలసీ కమిటీ, భద్రతా ప్రమాణాలు, రిస్క్ అంచనాలపై పనిచేసే ఏఐ సేఫ్టీ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు సూచనలు ఉన్నాయి.

## ఏఐ వినియోగాలకు మానవ పర్యవేక్షణతో కఠిన భద్రతలు

ఏఐ రూపొందించే వారు, వినియోగించే వారిపై పారదర్శక నివేదికలు, ఏఐతో తయారైన కంటెంట్‌కు స్పష్టమైన ప్రకటనలు, బాధితుల కోసం ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలు ఉండాలని కూడా మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు.భద్రత, హక్కులు, ఉపాధిపై ప్రభావం చూపే హైరిస్క్ ఏఐ వినియోగాలకు మానవ పర్యవేక్షణతో కఠిన భద్రతలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏఐ కొద్దిమంది కంపెనీలకే పరిమితం కాకుండా, ప్రజలకు ఉపయోగపడేలా విస్తృతంగా వినియోగంలోకి రావాలన్నదే భారత దృష్టికోణమని పేర్కొంటూ, ఇన్నోవేషన్‌తో పాటు భద్రతల మధ్య సమతౌల్యంతో విక్సిత్ భారత్–2047 లక్ష్యానికి అనుగుణంగా బాధ్యతాయుత ఏఐ పాలనలో భారత్ ప్రపంచానికి దారితీసే స్థాయికి చేరాలన్న ఆశాభావాన్ని ప్రభుత్వం వ్యక్తం చేసింది.



సూర్య స్పోర్ట్స్

ఇంగ్లండ్ VS ఇటలీ

# ఇంగ్లండ్ విజయం



టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఇటలీపై ఇంగ్లండ్ 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో గ్రూప్ సి నుంచి సూపర్ 8 దశకు అర్హత సాధించింది. భారీ లక్ష్య ఛేదనలో ఇటలీ బ్యాటర్లు బెన్ మనెంటీ, గ్రాంట్ స్టీవర్ట్‌లు అద్భుతంగా పోరాడినా, చివరికి ఇంగ్లండ్ అనుభవం ముందు నిలవలేకపోయారు. ఇంగ్లండ్ నిర్దేశించిన 203 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇటలీకి ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. జోఫ్రా ఆర్చర్ వేసిన తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోయి 1 పరుగుకే 2 వికెట్ల కష్టాల్లో పడింది. కొద్దిసేపటికే మరో వికెట్ పడటంతో 22 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఓటమి దిశగా సాగింది. ఈ దశలో జస్టిన్ మోస్కా (43), బెన్ మనెంటీ (60) అద్భుతమైన భాగస్వామ్యంతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. ముఖ్యంగా మనెంటీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఒక పూర్తిస్థాయి సభ్య దేశంపై అసోసియేట్ జట్టు బ్యాటర్ సాధించిన వేగవంతమైన అర్ధశతకం ఇదే. తన ఇన్నింగ్స్‌లో మనెంటీ 6 భారీ సిక్సర్లు, 4 ఫోర్లు బాదడంతో ఇంగ్లండ్ శిబిరంలో ఆందోళన మొదలైంది. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని విల్ జాక్స్ విడదీశాడు. మనెంటీ ఔటయ్యాక ఇంగ్లండ్ బౌలర్లు సామ్ కరన్ (3/22), ఆదిల్ రషీద్‌లు వరుసగా వికెట్లు తీసి మ్యాచ్‌పై పట్టు సాధించారు. అయితే, చివర్లో గ్రాంట్ స్టీవర్ట్ (23 బంతుల్లో 45) మరోసారి మెరుపులు మెరిపించడంతో మ్యాచ్ చివరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగింది. స్టీవర్ట్ ఐదు సిక్సర్లతో విరుచుకుపడటంతో సమీకరణం 12 బంతుల్లో 30 పరుగులుగా మారింది. కానీ, కీలకమైన 19వ ఓవర్‌లో సామ్ కరన్.. స్టీవర్ట్‌ను ఔట్ చేయడంతో ఇటలీ ఆశలు ఆవిరయ్యాయి. చివరి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ (3/18) మిగిలిన వికెట్లు తీయడంతో ఇటలీ 20 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌట్ అయింది. ఓడిపోయినప్పటికీ, ఇటలీ బ్యాటర్లు ఏకంగా 13 సిక్సర్లు కొట్టి తమ పోరాట పటిమతో అందరి ప్రశంసలు అందుకున్నారు.

## మాస్టర్ గేమ్స్‌లో వై. శైలజ రావుకు 2 కాంస్య పతకాలు

**అభినందనలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఫిబ్రవరి 6 చెరనుండి 15 వరకు అబుదాబిలో జరిగిన చెస్ క్రీడల్లో ప్రపంచవ్యాప్తంగా 90 దేశాలు 60ం ఏజ్ గ్రూప్కు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో రష్యా, జర్మనీ, యూఎస్ఏ, చైనా, అర్జెంటీనా, జపాన్, గ్రేట్ బ్రిటన్, కొరియా, స్పెయిన్, ఫిలిప్పీన్స్ తదితర దేశాల నుండి 60ం ఏజ్ గ్రూప్లోని క్రీడాకారులు పాల్గొనగా, తెలంగాణ నుండి వై. శైలజా రావు ఈ మాస్టర్ చెస్ గేమ్స్ లో కాంస్య పతకం తో పాటు ట్రిపుల్ జంప్లోనూ ఆమె మరో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. భారతదేశం తరఫున ముఖ్యంగా తెలంగాణ నుండి ఈ క్రీడాకారిణి కాంస్య పతకాన్ని గెలుపొందడం పట్ల క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, అలాగే క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ శివ సేనారెడ్డిలు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ వై. శైలజా రావు తెలంగాణ రాష్ట్రానికి మరింత మంచి పేరు తేవాలని అభిలషించారు.

యుఏఇ VS ఆఫ్ఘనిస్తాన్

## ఆఫ్ఘనిస్తాన్‌కు తొలి విజయం




సోమవారం జరిగిన టీ20 ప్రపంచ కప్ మ్యాచ్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్తో గెలవాల్సిన మ్యాచ్లో ఆల్ రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ నాలుగు వికెట్లు పడగొట్టి అజేయంగా 40 పరుగులు చేసి ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ విజయం టోర్నమెంట్లో ఆఫ్ఘనిస్తాన్ ఖాతాను తెరిచింది మరియు గ్రూప్ ఐలో వారి సన్నని సూపర్ ఎయిట్ ఆశలను సజీవంగా ఉంచింది. దక్షిణాఫ్రికా తదుపరి రౌండ్లో స్థానాన్ని కూడా నిర్ధారించింది, వారు ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నారు, తరువాత న్యూజిలాండ్ రెండవ స్థానంలో మరియు ఆఫ్ఘనిస్తాన్ మూడవ స్థానంలో ఉన్నారు. ఖూజు నాల్గవ స్థానానికి పడిపోయింది. ఒమర్జాయ్ బౌలింగ్లో అద్భుతమైన బౌలింగ్ను అందించాడు, లైన్ అండ్ లెంగ్త్ను నియంత్రించాడు, తన నాలుగు ఓవర్లలో 15 పరుగులకు 4 వికెట్లు పడగొట్టాడు, ఖూజు సోహైబ్ ఖాన్ 48 బంతుల్లో 68 పరుగులతో 9 వికెట్లకు 160 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా, ఫామ్లో ఉన్న రహమానుల్లా గుర్బాజ్ (0) మరియు గుల్బాదిన్ నయీబ్ (13) చౌకగా వెనుదిరగడంతో ఆఫ్ఘనిస్తాన్ తొలి ఎదురుదెబ్బలు ఎదుర్కొంది, పవర్ప్లే ముగిసే సమయానికి 2 వికెట్లకు 41 పరుగులు మాత్రమే చేసింది. ఇబ్రహీం జద్రాన్ 41 బంతుల్లో 53 పరుగులు చేసి, ఆరు బౌండరీలు మరియు ఒక సిక్సర్తో ఛేజింగ్ను ముందుకు తీసుకెళ్లారు. అతని అవుట్ తర్వాత, దర్విష్ రసూలి (33) మరియు ఒమర్జాయ్ కలిసి 19.2 ఓవర్లలో 5 వికెట్లకు 162 పరుగులు సాధించారు. జద్రాన్ ముహమ్మద్ అర్ఫాఎఅతను కూడా ముందుగా సెదికుల్లా అటల్ను అవుట్ చేయడానికి ఒక చిన్న బంతిని ఇచ్చాడు.

# రాష్ట్ర స్థాయి చెస్ లీగ్

## ఫిబ్రవరి 21న తిరుపతిలో

●విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడే శాఫ్ లీగ్ లక్ష్యం ●జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారులుగా రాణించేందుకు విద్యార్థులకు తర్ఫీదు ●క్రీడా సాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తయారు చేసి వారు జాతీయ, అంతర్జాతీయ క్రీడాంశాల్లో పోటీపడి విజేతలుగా నిలిచేలా శాఫ్ లీగ్ నిర్వహిస్తున్నామని క్రీడాప్రాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి అన్నారు. స్థానిక బెరంపార్క్ లో సోమవారం క్రీడాప్రాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి, ప్రముఖ చెస్ క్రీడా కారిణి కోనేరు హంపి, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధులు శాఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో నిర్వహించే శాఫ్ లీగ్ ట్రోఫీ, మస్కట్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రీడాపాధికార సంస్థ వీసీ, ఎండీ బి. భరణి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 'శాప్ లీగ్' తో నూతన క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రంలోని అట్టడుగు స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యమన్నారు. ఈ లీగ్ ఫిబ్రవరి రెండో వారం నుండి డిసెంబర్ వరకు ఏడాది పొడవునా కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు, ముఖ్యంగా పాఠశాల స్థాయి విద్యార్థులు ఇందులో పాల్గొంటారన్నారు. దీని కోసం పాఠశాల విద్యాశాఖ తో కలిసి పని చేస్తాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, ఎంపికైన వారు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఫిబ్రవరి 21 న తిరుపతిలో రాష్ట్ర స్థాయి చెస్ లీగ్ ప్రారంభం కానుందన్నారు. దీని కోసం ఇప్పటికే సుమారు 20,000 మంది క్రీడాకారులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేవలం ప్రతిభను గుర్తించడమే కాకుండా, ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో కోనేరు హంపి, పి.వి. సింధు వంటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేలా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం కల్పిస్తామని వీసీ మరియు ఎండీ బీ. భరణి తెలియజేశారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ... రాష్ట్రంలో వివిధ క్రీడల్లో నైపుణ్యం కలిగిన ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారని, వారిలోదాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి శాప్ ఈ లీగ్‌ను ఒక వేదికగా ఏర్పాటు చేసిందన్నారు. ఈ లీగ్ ద్వారా గుర్తించబడిన క్రీడాకారులకు భవిష్యత్తులో అవసరమైన మెరుగైన శిక్షణ, ఆర్థిక సహాయం అందించి, వారు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడం శాప్ ప్రదాన ఉద్దేశ్యం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో క్రీడలకు ఎప్పుడూ మంచి ప్రోత్సాహం, ఆదరణ లభిస్తుందని, శాప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో రాష్ట్ర క్రీడాకారులు మరిన్ని అంతర్జాతీయ పథకాలు సాధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకు శాప్ అధికారులకు, సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, క్రీడాకారులందరికీ పీవీ సింధు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడానికి ఈ లీగ్‌ను ప్లాట్‌ఫారమ్ గా ఎంచుకుందన్నారు. ఈ లీగ్ ద్వారా విభిన్న క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని వెలికితీసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఎంపికైన క్రీడాకారులకు భవిష్యత్తులో అవసరమైన శిక్షణతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించి, వారు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా శాప్ ప్రోత్సహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో క్రీడలకు ఎల్లప్పుడూ మంచి ప్రోత్సాహం లభిస్తుందని, శాప్ తీసుకున్న ఈ చొరవ వల్ల భవిష్యత్తులో మన రాష్ట్రం నుండి ఎంతోమంది అంతర్జాతీయ విజేతలుగా తయారవుతారని ఆశాభావం కోనేరు హంపి వ్యక్తం చేశారు.

# కార్ల్‌సెన్‌కు నమ్మకం ఫ్రీస్టైల్ వరల్డ్ టైటిల్



ఆదివారం జరిగిన టైటిల్ డిసైడర్లో ఫాబియానో కరువానాను ఓడించి, తన అద్భుతమైన కెరీర్కు మరో ప్రపంచ టైటిల్ను జోడించాడు మాగ్నస్ కార్ల్సెన్. ఫైనల్లో ఫాబియానో కరువానాను 2.5--1.5 తేడాతో ఓడించి కొత్తగా ప్రారంభమైన ఫ్రీస్టైల్ చెస్ వరల్డ్ ఛాంపియన్షిప్ను గెలుచుకున్నాడు. మ్యాచ్ రెండు డ్రాలతో ప్రారంభమైంది, కానీ కార్ల్సెన్ మూడవ మ్యాచ్లో నిర్ణయాత్మక ఆధిక్యంలో నిలిచాడు, తన ప్రత్యర్థిని నల్ల ముక్కలతో ఓడించాడు. ఆ తర్వాత అతను నాల్గవ మ్యాచ్లో డ్రా సాధించి పోటీని గెలుచుకున్నాడు. మూడవ మ్యాచ్లో కార్ల్సెన్ కష్టమైన స్థితిలో ఉన్నాడు, కానీ అతను దానిని తిప్పికొట్టగలిగాడు మరియు విజయం సాధించాడు, ఇది టైటిల్ను ఎత్తడంలో నిర్ణయాత్మకంగా మారింది."ఈ రోజు నా అత్యంత నమ్మకమైన విజయాలలో ఇది ఖచ్చితంగా కాదు, కానీ కొంచెం ఆఫ్ డేలో గెలవడం చాలా బాగుంది, మరియు అన్నింటికంటే ముఖ్యంగా నేను పూర్తి చేసినందుకు సంతోషంగా ఉన్నాను!" టైటిల్ డిసైడర్ను గెలుచుకున్న తర్వాత నార్వేజియన్ స్టార్ స్పందించాడు. కార్ల్సెన్ ఇప్పుడు తన కెరీర్లో 21 ప్రపంచ టైటిళ్లను కలిగి ఉన్నాడు మరియు తరచుగా తాను అత్యుత్తమ ఆటగాళ్ళలో ఒకరని నిరూపించుకున్నాడు. జూలై 1, 2011 నుండి అతను ఫీ×ణజు ర్యాంకింగ్స్లో నంబర్ 1 స్థానంలో ఉన్నాడు, ఇది వరుసగా చాలా కాలం. అతను ఆరుసార్లు ప్రపంచ రాపిడ్ చెస్ ఛాంపియన్ మరియు తొమ్మిది సార్లు ప్రపంచ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్. ఎరిగైసి ఆరో స్థానంలో నిలిచాడు. భారతదేశం యొక్క అగ్రశ్రేణి చెస్ స్టార్ అర్జున్ ఎరిగైసి, మర్చిపోలేని ప్రచారంలో ఎనిమిది మంది ఆటగాళ్లలో ఆరో స్థానంలో నిలిచాడు. ప్లే-ఆఫ్ మ్యాచ్లో అమెరికన్ గ్రాండ్మాస్టర్ హన్స్ నీమాన్ను ఓడించడం ద్వారా అతను ఐదవ స్థానంలో నిలిచే అవకాశం ఉంది. అయితే, నీమాన్ మొదటి గేమ్లలో భారత స్టార్ను ఓడించి పోటీని 2-0తో గెలిచి అర్జున్ను ఆరో స్థానానికి పరిమితం చేశాడు."సహజంగానే, నేను చాలా బలమైన ప్రత్యర్థులపై రెండు గొప్ప మ్యాచ్లను గెలిచాను. సాధారణంగా, కొంచెం ఎక్కువ ఆనందం ఉంటుంది, కానీ ఫార్మాట్ చాలా క్షమించేది కాదు - అయినప్పటికీ, నేను చాలా బాగా ఆడాను," అని అర్జున్ను ఓడించిన తర్వాత నీమాన్ చెస్బేస్ ఇండియాతో అన్నారు. ఉజ్బెకిస్తాన్కు చెందిన నోడిర్బెక్ అబ్దుసట్టోరోవ్ జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ను ఓడించి స్టాండింగ్లలో మూడవ స్థానంలో నిలిచాడు. అబ్దుసట్టోరోవ్ స్వదేశీయుడు జావోఖిర్ సిందరోవ్, అమెరికన్ లెవాన్ అరోనియన్ చేతిలో ఓడిపోయి చివరి స్థానంలో నిలిచాడు, అతను ఏడో స్థానంలో నిలిచాడు.

# వినిసియస్ డబుల్: మాడ్రిడ్ 4-1 విజయం




శనివారం జరిగిన మ్యాచ్లో రియల్ మాడ్రిడ్ రియల్ సోసిడాడ్ను 4-1 తేడాతో ఓడించి లా లిగాలో తాత్కాలికంగా అగ్రస్థానంలో నిలవడంతో వినిసియస్ జూనియర్ రెండు పెనాల్టీలను గోల్స్ గా మార్చాడు. రెండున్నర నెలల్లో తొలిసారిగా ట్రెంట్ అలెగ్జాండర్-ఆర్నాల్డ్ అద్భుతమైన ప్రదర్శనతో సోమవారం గిరోనాకు వచ్చిన ఛాంపియన్స్ బార్సిలోనా కంటే లాస్ బ్లాంకోస్ రెండు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. రియల్ సోసిడాడ్ నాయకత్వంలో తన 10వ మ్యాచ్లో సందర్శిస్తున్న అమెరికన్ కోచ్ పెల్లెగ్రినో మాటరాజ్జోకు మాడ్రిడ్ తొలి ఓటమిని మిగిల్చింది. మంగళవారం లిస్బన్లో జోస్ మౌరిన్హో బెంఫికాతో జరిగే ముఖ్యమైన ఛాంపియన్స్ లీగ్ ప్లే-ఆఫ్ మ్యాచ్ను ఎదుర్కోనున్న అల్వారో అర్బెలోవా మాడ్రిడ్ తరపున యువ స్ట్రైకర్ గొంజలో గార్సియా మరియు ఫెడె వాల్వర్డే కూడా గోల్ చేశారు."మేము దాడి మరియు రక్షణలో గొప్ప పని చేసాము... మొత్తం ఆటలో మేము ఒక జట్టుగా డిఫెండింగ్ చేస్తున్నామని మీరు చెప్పగలరు" అని వాల్వర్డే రియల్ మాడ్రిడ్ టీవీకి చెప్పారు."మేము చాలా వారాల పాటు చాలా సన్నద్ధమవుతున్నాము, ఇప్పుడు మేము లా లిగా మరియు ఛాంపియన్స్ లీగ్ కోసం పోరాడుతాము."తొడ గాయం తర్వాత డిసెంబర్ ప్రారంభం నుండి తన మొదటి ఆటను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న అలెగ్జాండర్-ఆర్నాల్డ్ ప్రభావం చూపడానికి ఎక్కువ సమయం పట్టలేదు. ఇంగ్లాండ్ డిఫెండర్ క్రాస్ను గార్సియా సున్నితమైన ముగింపుతో ఎదుర్కొన్నాడు, ఫ్రెంచ్ సూపర్స్టార్ కైలియన్ ఎంబప్పే స్థానంలో ప్రారంభించాడు, అతను మోకాలి అసౌకర్యంగా ఉన్నాడు."ట్రెంట్ చాలా తెలివైన బాలుడు, అతను ఆటను బాగా అర్థం చేసుకున్నాడు మరియు అతని నుండి మనకు ఏమి కావాలో త్వరగా అర్థం చేసుకున్నాడు" అని అర్బెలోవా విలేకరులతో అన్నారు."ఇలాంటి ఆటగాడు ఉండటం మన అదృష్టం, అతను లోపల లేదా వెలుపల ఆడగలడు... సెట్-పీస్లలో, తన కిక్తో అతను ఎదురుదాడిపై మమ్మల్ని బాగా సెట్ చేయగలడు, అతను గొప్ప ఆటగాడు."రియల్ సోసిడాడ్ 21 నిమిషాల తర్వాత మాడ్రిడ్ బాక్స్లో యాంగెల్ హెర్రెరాను డీన్ హుయిజ్సెన్ వికృతంగా పడగొట్టాడు. మైకెల్ ఓయర్జాబల్ స్పాట్-కిక్ను మధ్యలోకి కొట్టాడు, కానీ లా రియల్ ఆనందం స్వల్పకాలికం. మరో ఎండ్లో వినిసియస్ తన సొంత పెనాల్టీని గెలుచుకున్నాడు, జాన్ అరాంబురు ఆ ప్రాంతంలో అతన్ని ట్రిప్ చేశాడు మరియు బ్రెజిలియన్ ఆటగాడు అలెక్స్ రెమిరోను తప్పు మార్గంలో పంపాడు. మాడ్రిడ్ జోరుగా ఆడాడు మరియు వాల్వర్డే 31వ నిమిషంలో చక్కటి మూడవ గోల్ చేశాడు, బాక్స్ అంచున ఉన్న స్థలంలోకి వెళ్లి టాప్ కార్నర్లోకి వంగిపోయాడు. లైవ్వైర్ వినిసియస్ మతాఉ్రాజో హాఫ్-టైమ్లో గొంకాలో గూడెస్ను పంపాడు, తన జట్టు తిరిగి రాగలదని ఆశించాడు, కానీ రెండవ అర్ధభాగం ప్రారంభంలో అరాంబురు మరో పెనాల్టీని అంగీకరించాడు. వినిసియస్ మరోసారి అతని వైపు పరుగెత్తడం వల్ల అది రెచ్చగొట్టింది, వింగర్ అరాంబురును నట్మ్ చేసి, ఆపై కుడి-బ్యాక్ జారిపోతుండగా ఆసక్తిగా డెక్కు కొట్టాడు. వినిసియస్ ఈసారి దిగువ ఎడమ మూలకు వెళ్లి దిశలను మార్చాడు మరియు రెమిరో తన స్ట్రైక్ను చేరుకోలేకపోయాడు. జూడ్ బెల్లింగ్హామ్ గాయపడి, ఎంబప్పే బెంచ్పై కూర్చోవడంతో, వినీసియస్ ఆటలో ఎక్కువ స్వేచ్ఛను పొంది, కీలకమైన దాడి చేసే వ్యక్తిగా ఆనందించాడు."నేను వచ్చినప్పటి నుండి అతను నిజంగా ఉన్నత స్థాయిలో ఆటలను ఆడాడు... అతను గణాంకాలకు అతీతంగా పనిచేసే ఆటగాడు, అతను ఆటను ఎలా మార్చగలడు, ప్రత్యర్థుల స్థితిని మార్చగలడు, అతను ఆకర్షించగల ఆటగాళ్ల సంఖ్య" అని అర్బెలోవా అన్నారు."(వినీసియస్) ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు, అతనికి శిక్షణ ఇవ్వడం నా అదృష్టం, అతను పెద్ద హృదయం కలిగిన గొప్ప పిల్లవాడు."గార్సియా ఒక సెకనుకు దగ్గరగా వచ్చాడు, కానీ తన జట్టు ఘోర పరాజయం పాలైనప్పటికీ వ్యక్తిగతంగా బాగా ఆడిన రియల్ సోసిడాడ్ డిఫెండర్ జాన్ మార్టిన్ తన ప్రయత్నాన్ని లైన్ నుండి తొలగించాడు. లైన్స్మ్యాన్ జెండా ద్వారా వినీసియస్ హ్యాట్రిక్ను తిరస్కరించాడు, అతను తన భుజాన్ని ఉపయోగించి అర్దా గులెర్ క్రాస్ చేసిన ఫ్రీ-కిక్ను ఆఫ్సైడ్కు మార్చాడు, కానీ అతను దానిని ఆఫ్సైడ్లో వదిలేశాడు."మొదటి అర్ధభాగం కఠినంగా ఉంది, మేము సౌకర్యవంతంగా లేము... మరియు సాధారణంగా మేము చెడుగా చేసాము," అని ఒయార్జాబల్ మోవిస్టార్తో తన జట్టు అజేయ పరుగు ముగిసిన తర్వాత చెప్పాడు.

సూర్య www.suryaa.com

# సినిమా

# హే బలవంత్ తో ఫుల్ ఎంటర్‌టైనర్



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే బలవంత్ (హే భగవాన్ చిత్రం టైటిల్ మార్పు) అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హీరో శివానీ నగరం పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.

**హే బలవంత్ ఎలాంటి సినిమా?**

నాది సుహాస్‌తో రెండో సినిమా.. నా కెరీర్‌లో మూడోసినిమా.. సుహాస్‌తో ఇంతకు ముందు చేసిన సినిమాలో చాలా ఇంటెన్స్ క్యారెక్టర్. ఇంటెన్స్ స్టోరీ.. ఈ సినిమాలో చాలా లైటర్ వెయిన్.. ఎంటర్‌టైన్‌మెంట్ పాత్ర. చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన పాత్ర నాది. సినిమా మొత్తం ఆడియన్స్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అవుతారు. చివర్లో ఫాదర్ అండ్ సన్ ఎమోషన్ కూడా అందర్నీ అలరిస్తుంది. సినిమాను అందరూ ఎంజాయ్ చేస్తారు. నాపాత్రలో ఇన్నోసెన్స్‌తో పాటు కామెడీ కూడా ఉంటుంది.

**ఈ సినిమాతో హ్యాట్రిక్ హిట్‌ను పూర్తిచేస్తారా?**

సినిమా చాలా బాగుంటుంది. తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. సుదర్శన్, సుహాస్, నాపాత్రలు మిమ్ములను బాగా నవ్విస్తుంది. ఇక నరేష్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్స్ హిలేరియస్‌గా ఉంటాయి. సినిమాలో ఇంటర్వెల్ బ్యాంగ్ మీకు సర్‌ప్రైజ్ ఉంటుంది. బాగా ఎంజాయ్ చేస్తారు.

**ఈ సినిమా ఒప్పుకుంటానికి రీజన్ ఏమిటి?**

నాకు వచ్చిన కథలో దిబెస్ట్ పిక్ చేసుకుంటున్నాను. ఫస్ట్ సినిమాలో కామెడీలో లేదు. సెకండ్ సినిమాలో ఫుల్ కామెడీ, ఈ సినిమాలో కూడా కామెడీ ఉంది. వినగానే కథతో పాటు నా పాత్ర కూడా బాగా నచ్చింది.

**ఈ సినిమాలో బిజినెస్ ఏమిటి? ఆ బిజినెస్‌తో మీకు ఏమైనా సంబంధం ఉంటుందా?**

లేదండి.,. అది సినిమాలో నరేష్ గారి ఫ్యామిలి బిజినెస్ అది నాకు సంబంధం లేదు. అది థియేటర్‌లో చూసి మీరు ఎంజాయ్ చేస్తారు. కడుపుబ్బా నవ్వుకుంటారు

**ఈ సినిమా ఎలా ఉండబోతుంది?**

ఈ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలో కలర్‌ఫుల్ విజువల్స్, మ్యూజిక్ బాగుంటుంది. వెన్నెల కిషోర్. నరేష్ కామెడీ అలరిస్తుంది. ప్రతి పాత్ర మిమ్ములను నవ్విస్తుంది.

**మీరు సింగర్ అని విన్నాం?**

కూచిపూడి, సంగీతం నేర్చుకున్నాఉ. సింగర్ టర్నింగ్ యాక్టర్‌ని. లిటిల్ హార్ట్స్‌లో చిన్న హమ్మింగ్ ఉంటుంది. ఆరంభం సినిమాలో ఓ పాట పాడాను. సింగింగ్ కూడా ఓపెన్‌గా ఉన్నాను. అవకాశాలు వస్తే పాడతాను.

**సుహాస్‌తో రెండో సినిమాలో చేయడం ఎలా అనిపించింది?**

నాకు చాలా ఫ్రెండ్లీ.. నాకు సపోర్ట్, చాలా మంచి నటుడు. ఈ సినిమాలో మా కాంబినేషన్ అలరిస్తుంది. మా ఇద్దరి మధ్య సన్నివేశాలను ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు.

**సినిమాల్లోకి వెళుతున్నా అన్నప్పుడు మీ ఇంట్లో ఒప్పుకున్నారా?**

మా ఇంట్లో వెరీ సపోర్టింగ్.. వాళ్లు ఇచ్చిన అవకాశాన్ని మంచి సినిమాలతో ప్రూవ్ చేసుకున్నాను. వాళ్లు కూడా ఎంతో హ్యాపీగా ఉన్నారు.

## పాన్ ఇండియా టాప్ ట్రెండింగ్‌లో
# నాగబంధం



దర్శకుడు అభిషేక్ నామా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న చిత్రం "నాగబంధం" పాన్-ఇండియా స్థాయిలో భారీ సంచలనం సృష్టిస్తోంది. మహాశివరాత్రి సందర్భంగా విడుదలైన ఈ మిస్టికల్ ఎపిక్ టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించింది. కేవలం 24 గంటల్లోనే 20 మిలియన్‌కు పైగా వ్యూస్ సాధించి, దేశవ్యాప్తంగా ట్రెండింగ్ చార్ట్స్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకోవడం ద్వారా పాన్-ఇండియన్ లో అదరగొట్టింది. ఈ అచీవ్మెంట్ ని మరింత ప్రత్యేకంగా నిలబెట్టేది డైరెక్టర్ అభిషేక్ నామా విజన్. అంతర్జాతీయ స్థాయి విజువల్ స్పెక్టకిల్‌ను అందించారు. ఆయనతో పాటు హీరో విరాట్ కర్ణా, డెబ్యూటెంట్ నిర్మాతలు కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి కలిసి వరల్డ్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మించారు. టీజర్‌లో ప్రత్యేక హైలెట్ గా నిలిచింది విరాట్ కర్ణా ట్రాన్స్‌ఫర్మేషన్. తన గత ఇమేజ్‌కు పూర్తి భిన్నంగా, శివుని అవతారంలా కనిపించడం, హై ఎనర్జీతో ఆయన చేసిన నటన ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. టెక్నికల్‌గా "నాగబంధం" కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తోంది. హైఎండ్ వీఎఫ్ఎక్స్‌లు సహజంగా అనిపించేలా ఉండటం, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్ , అద్భుతమైన సినిమాటోగ్రఫీ టీజర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కథలో ఉన్న భారీ స్కేల్‌ను నిజ జీవిత అనుభూతిగా మార్చేందుకు నిర్మాతలు ఎలాంటి ఖర్చుకూ వెనుకాడలేదని స్పష్టంగా తెలుస్తోంది.

## కాటాలన్ ఫస్ట్ సింగిల్
# మజాకో మల్లికా



క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించిన గ్రాండ్ యాక్షన్ థ్రిల్లర్ కాటాలన్ నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. పుష్ప, జైలర్ వంటి చిత్రాల ద్వారా ఇప్పటికే మలయాళీ ప్రేక్షకులకు సుపరిచితుడైన తెలుగు స్టార్ సునీల్ ఈ ట్రాక్ లో అదరగొట్టారు. ఐటెం నంబర్‌గా వచ్చిన ఈ పాటలో సునీల్ హై-ఎనర్జీ డ్యాన్స్ మూమెంట్స్ హైలైట్ గా నిలిచాయి. బి. అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన "మజాకో మల్లికా అనే ట్రాక్‌ను వినాయక్ శశికుమార్ రాశారు. ఆనంద్ శ్రీరాజ్, భద్ర పాడారు. ఇది మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషలలో విడుదలైంది. కాటాలన్ మే 14న భారీ పాన్-ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది. బ్లాక్‌బస్టర్ మార్కో మేకర్స్ నుంచి వస్తున్న ఈ చిత్రానికి కొత్త దర్శకుడు పాల్ జార్జ్ దర్శకత్వం వహించారు. ఆంటోనీ వర్గీస్ ప్రధాన పాత్రను పోషిస్తున్నారు, దుషార విజయన్, కబీర్ దుహాన్ సింగ్, పుష్ప ఫేమ్ రాజ్ తరందాసు, బాలీవుడ్ నటుడు పార్థ్ తివారీ, మలయాళ నటులు జగదీష్, సిద్ధిక్, వ్లాగర్-గాయకుడు హనన్ షా, రాపర్ బేబీ జీన్, హిప్జర్ వంటి భారీ తారాగణం ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఓంగ్-బాక్ సిరీస్‌కు ప్రసిద్ధి చెందిన అంతర్జాతీయంగా ప్రఖ్యాత యాక్షన్ డైరెక్టర్ కేచా ఖంఫక్డీ తన బృందంతో కలిసి థాయిలాండ్‌లో యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేశారు.

## ఇంట్రెస్టింగ్ టైటిల్
# నాట్ ఎ డాక్టర్



స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి బలమైన, కంటెంట్-బేస్డ్ చిత్రాలకు నిర్మించిన రాహుల్ యాదవ్ నక్కా మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. నవీన్ చంద్ర హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ శ్రీకాంత్ నాగోతి దర్శకత్వం వహిస్తున్నారు. భానుమతి ? రామకృష్ణ, మంత్ ఆఫ్ మధు చిత్రాలలో విమర్శకుల ప్రశంసలు పొందిన ఈ కాంబినేషన్ మరోసారి జతకట్టడం ఆసక్తిని పెంచింది. 'నాట్ ఎ డాక్టర్' అనే టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం, టైటిల్ పోస్టర్‌తోనే ఆసక్తిని రేకెత్తిస్తోంది. అడవి నేలలో నుంచి బయటికి వస్తున్న భారీ, మట్టి తడిసిన చేయి పోస్టర్‌లో కనిపిస్తూ, ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని సూచిస్తోంది. చుట్టూ పెరిగిన మాస్ రూట్స్, ఆకులు, ఎత్తైన చెట్ల నేపథ్యం కలిపి మిస్టరీతో నిండిన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. అనే ట్యాగ్‌లైన్ కథలో అద్భుతమైన భావోద్వేగాలు ఉంటాయని సూచిస్తోంది.

# పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ సెయాన్



వర్సటైల్ స్టార్ శివకార్తికేయన్, దర్శకుడు శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో, కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్న కొత్త చిత్రం కోసం చేతులు కలిపారు. బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన అమరన్ తర్వాత శివకార్తికేయన్ మరోసారి రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌తో కొలాబరేట్ కావడం విశేషం. విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్ విజయాన్ని అందుకున్న ఆ చిత్రంతో ఏర్పడిన క్రియేటివ్ జర్నీ ఇప్పుడు మరింత బలపడింది. గ్రాండ్ రూరల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి "సెయాన్" అనే శక్తివంతమైన టైటిల్‌ను ఖరారు చేశారు. 2026లో బిగ్గెస్ట్ ఫ్యామిలీ స్పెక్టకిల్‌గా నిలిచేలా ఎమోషన్స్, మాస్ ఎలిమెంట్స్, వినోదాన్ని మేళవిస్తూ ఈ సినిమా రూపొందుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శివకార్తికేయన్ డివైన్ ల్లూక్ కనిపిస్తున్నారు. ధోతి, విభూతి, రుద్రాక్షలతో సంప్రదాయానికి దగ్గరగా కనిపిస్తూ, చేతిలో వంపు ఉన్న కత్తి ఆయన ప్రశాంతత వెనుక దాగిన శక్తిని సూచిస్తోంది. వెనుకన కనిపించే నెమలి రెక్కలు, చుట్టూ ఉన్న నెమళ్లు మురుగన్ స్వామి ప్రతీకను గుర్తు చేస్తూ పాత్రకు మిథికల్ ఆరా అందిస్తున్నాయి. ఈ చిత్రంలో శివకార్తికేయన్ పవర్‌ఫుల్, డైనమిక్ పాత్రలో కనిపించనున్నారు. రాజ్‌కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, శివకార్తికేయన్, ప్రముఖ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ కలిసి పనిచేస్తున్న తొలి సినిమా కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేకగా నిలిచింది.

# ఎంతో నిజాయితీతో 'సీతా పయనం'




యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా తన స్వీయ నిర్మాణం, దర్శకత్వంలో తీసిన చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీతో అర్జున్ కూతురు ఐశ్వర్య అర్జున్, ఉపేంద్ర అన్న కొడుకు నిరంజన్‌ని తెరకు పరిచయం చేశారు. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ మీద తెరకెక్కించిన ఈ సినిమాని ఫిబ్రవరి 14న రిలీజ్ చేశారు. ఈ సినిమాకి ఆడియెన్స్, మీడియా నుంచి అద్భుతమైన ప్రశంసలు దక్కాయి. ఈ క్రమంలో ఆదివారం నాడు చిత్ర యూనిట్ థాంక్యూ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో...యాక్షన్ కింగ్ అర్జున్ మాట్లాడుతూ .. "సీతా పయనం' కథ గ్రాటిట్యూడ్, థ్యాంకింగ్‌కి సంబంధించింది. మా సినిమాకి ప్రేమను, ప్రశంసల్ని కురిపించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మాకు ఈ ప్రయాణంలో తోడుగా నిలిచిన మీడియాకి థాంక్స్. పదమూడేళ్ల క్రితం నేను చూసిన యాక్సిడెంట్‌తో ఈ మూవీ లైన్ తట్టింది. ఒక పది సెకన్ల వెనకా ముందు అయినా కూడా ఆ యాక్సిడెంట్ జరిగేది కాదు. అలా అక్కడి నుంచి ఈ ఐడియా పుట్టింది. చూసిన ప్రతీ ఒక్కరూ తమ జీవితాన్ని చూసినట్టుగా ఉందని అంటున్నారు. చెడులోనూ మంచి ఉంటుందని ఇందులోని పాత్రలు రియలైజ్ అవుతుంటాయి. ప్రతీ ఒక్కరి జీవితం ఒక జర్నీలాంటిదే.

నాకు నటన అంటే ఏంటో తెలియకుండానే సినిమాల్లోకి వచ్చాను. ఆ తరువాత యాక్టింగ్ నేర్చుకున్నాను. ఆ తరువాత దర్శకత్వం చేయాల్సి వచ్చింది. 'జెంటిల్‌మెన్'తో స్టేట్ బెస్ట్ యాక్టర్ అవార్డు వచ్చింది. ఆ తరువాత మళ్లీ బాధ్యత పెరిగినట్టు అయింది. 'సీతా పయనం' అవుట్ పుట్, రిజల్ట్ పట్ల సంతోషంగా ఉన్నాను. నా కూతురు అద్భుతంగా నటించింది అని ప్రశంసిస్తున్నారు. నేను అక్కడే పాస్ అయ్యాను. నేను గొప్ప సినిమా తీశాను అని కూడా చెప్పడం లేదు. కానీ మేం ఏం అనుకున్నామో అది జనాలకు కనెక్ట్ అయింది. నిరంజన్ ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు.

## 'శివ్ కైలాషోం కే వాసి'
# పాటను పాడి ఆశ్చర్యపరిచిన రాశీ ఖన్నా



మహా శివరాత్రి పర్వదినాన దేశవ్యాప్తంగా శివ కీర్తనలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఇక మహా దేవుడిపై తాజాగా రాశీ ఖన్నా పాడిన పాట ఇప్పుడు అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది. శివుడిపై తనకున్న భక్తిని చాటుకునేలా రాశీ ఖన్నా ఈ పాటను ఆలపించారు. భారత దేశ వ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించుకున్న రాశీ ఖన్నా ప్రస్తుతం శివ భక్తితో ఆడియెన్స్‌కి మరింత దగ్గరయ్యారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఆకట్టుకున్న రాశీ ఖన్నా ప్రస్తుతం శివుడిపై తన భక్తిని చాటుకునేలా పాటను పాడి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. తాను పాడిన పాటకు వస్తున్న ప్రశంసలపై రాశీ ఖన్నా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. "శివ్ కైలాషోం కే వాసి' అనేది అహంకారాన్ని నాశనం చేయడం, అంతరంగాన్ని మేల్కొల్పడం, అతీంద్రియత శక్తి అయిన అయిన మహా దేవుడి మీద భక్తిని చాటే ప్రార్థనగా నిలుస్తుంది. 'మహా శివరాత్రి' అత్యంత పవిత్రమైన పర్వదినం కావడం, ఇలాంటి ఓ విశిష్టమైన రోజున పాట పాడటం ఎంతో ఆనందంగా ఉంది' అని రాశీ తెలిపారు. ఈ పాటలో రాశీ కనిపించిన తీరు, ఆమె వినయం, పలికించిన భావోద్వేగాలు అందరినీ ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఆమె స్వరం సైతం ఎంతో వినసొంపుగా, వినడానికి మనసుకు ఎంతో హాయిగా అనిపించేలా ఉంది. ఆమె పాడుతున్న విధానంలో ఒక నిశ్శబ్ద ప్రకాశం, ప్రశాంతత ఉంది. ఇదొక భక్తిపూర్వకమైన నిజాయితీ ప్రదర్శనలా కాకుండా ప్రార్థనలా అనిపిస్తుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044